# ఈనాడు

కరీంనగర్ 17-8-2019 శనివారం సిటీ సంపుటి 46 సంచిక 8

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi


# If You are an IIT-JEE Aspirant

(& wishing to excel in Boards and simultaneously aspiring to become KVPY Fellow, NTSE Scholar or International Olympiad Medalist)

**then it is indispensable for you to keep this copy of newspaper for a long time !**

"Zero Stress ! Top Success ! What else could I ask for? Thank You FIITJEE"

"The seven years with FIITJEE have set me on a **path to Life Long Excellence !**"




All India Rank **2** & IIT Delhi Zone Topper in JEE Advanced 2019

All India Rank **3** in JEE Advanced 2019

**Himanshu Gaurav Singh**
Student of Three Year Classroom Program (X-XII)
Qualified RMO, NSEP, INMO, INChO & INPhO | NTSE Scholar | 495/500 in XII Board | Bronze Medal in APMO | KVPY Fellow : AIR 4 (SA Stream), AIR 8 (SX Stream)

Scan the QR Code to watch Video Testimonial

**Archit Bubna**
Student of Four Year Classroom Program (IX-XII) + UDAYA - Two Year Classroom Program (VII-VIII) + LITTLE Genie Foundation (VI)
Qualified RMO, NSEP, NSEA, NSEC, INAO (Jr), INAO, INOI, INChO & INPhO | Gold Medal in IJSO | Gold Medal in IPhO | Silver Medal in APhO | 485/500 in XII Board | KVPY Fellow : AIR 8 (SA Stream), AIR 2 (SX Stream)

Scan the QR Code to watch Video Testimonial

FIITJEE's Legacy of producing unparalleled Results continued in JEE Advanced 2019. It is the 23rd consecutive year, when we have produced the Highest Number of Selections in IIT-JEE / JEE Advanced. **5 FIITJEE Students from Long Term Classroom Programs secured All India Rank in Top 15**. Obviously, every JEE aspirant admires these Top Rankers and wants to emulate their success trail. So, we thought, why not let the budding JEE Aspirants learn & imbibe from their Journey & Experience. **We organised few interactive sessions where these Top Rankers answered the queries of future JEE Aspirants studying at FIITJEE and enlightened them on having the right approach in their JEE preparation.** The feedback of JEE aspirants on these interactive sessions was so overwhelming that we thought we must share the insights of these Top Rankers with each & every JEE aspirant of the Country.

## Learn from these Prodigious Talents !

**■ When did you start your preparation for JEE ? Tell us something about your preparation strategy.**

**HIMANSHU (AIR 2) :** *I started my preparation in class X when I enrolled in FIITJEE's Three Year Classroom Program. My preparation strategy was to analyse my weak areas and work upon it till the time I gained enough confidence. Practicing of questions in time bound conditions was another important aspect of my preparation which helped me to give my best on the actual JEE day. In the end I must add that I never missed my classes at FIITJEE as every class added some value.*

**■ How should we manage our Class XII Board Exams along with the preparation of JEE ?**

**HIMANSHU (AIR 2) :** *This is more of a psychological concern of many Students. You must understand that if your fundamentals are strong and you have a firm grip on all the topics, then you can sail through any exam pattern. Another important point is to be regular at your School and make sure that you appear in all the School Exams.*

**■ There is a perception that JEE preparation gets you disconnected socially. Is it so ?**

**HIMANSHU (AIR 2) :** *It is not true. If you are regular in your studies, then you will find time for yourself. When you study, study with 100% dedication without wasting a single minute. You will see that you will get time to spend on your social engagements.*

**■ Was preparing for JEE stressful ?**

**HIMANSHU (AIR 2) :** *Many Students & Parents believe that preparing for JEE is stressful. I can firmly say that at FIITJEE, it is not. Strengthening the fundamentals and enhancing the analytical ability are the key. If you follow the FIITJEE system with absolute focus & dedication then you will be devoid of any stress & anxiety.*

**■ Archit, you started your preparation in class VI itself ? What made you take this step.**

**ARCHIT (AIR 3) :** *See, preparation for JEE does not start from class VI but yes, it will help you at a later stage to step into the world of JEE preparation with lot more confidence & zeal. In my early years at FIITJEE, I got success in various milestone exams like Junior Science Olympiad & RMO. I can confidently say that my early years at FIITJEE developed my logical thinking and enhanced my IQ & analytical ability. All this has made a substantial contribution in my eventual success in JEE Advanced 2019.*

**■ How did you manage to be consistent & motivated in your long journey of JEE preparation ?**

**ARCHIT (AIR 3) :** *I always dreamt of studying at an IIT and my passion to give my best has kept me motivated all through these years. However, there were days when I didn't feel like studying and it was hard to maintain the momentum. On those days, I used to take some break and rejuvenated myself by indulging in a sport, or any extracurricular activity.*

**■ Should one study equally for all the three subjects Physics, Chemistry & Mathematics or focusing on only two subjects will be sufficient ?**

**ARCHIT (AIR 3) :** *Studying two subjects and leaving out the third one can drastically bring your rank down by a huge margin and can take you away from your dream Institute and branch. The key to my success is that I divided my study schedule accordingly wherein I devoted almost equal amount of time to all the three subjects.*

**■ Now that JEE Main is being conducted twice, what do you suggest, whether we should appear in the first attempt, or the second or both.**

**ARCHIT (AIR 3) :** *I recommend you to give both the attempts. Through the first attempt, you will get to know your weakness & loopholes in your preparation. Overcome all the shortcomings and then appear for the second attempt with more confidence & assurance of getting a big score.*

...please turn over

**FIITJEE - THE PREMIER INSTITUTE FOR IIT-JEE and More...**

# Learn from these Prodigious Talents !



**All India Rank 10** in JEE Advanced 2019
**All India Topper (among Girls)**
**Shabnam Sahay**, Student of Intensive Contact Program (XII)
Scan the QR Code to watch Video Testimonial

**All India Rank 14** in JEE Advanced 2019
Manan Aggarwal, Student of Two Year Classroom Program (XI & XII)
Scan the QR Code to watch Video Testimonial

**All India Rank 15** in JEE Advanced 2019
E. Shreepranav Varma, Student of PINNACLE - Two Year Integrated Program (XI & XII) + Two Year Classroom Program (IX & X)
Scan the QR Code to watch Video Testimonial

**■ Shabnam, how should we improve our speed & accuracy ? Please share few tips.**

**Shabnam (AIR 10) :** *Increase your self-study time, work on your fundamentals and then attempt lot of mock test papers in simulated real exam like conditions.*

**■ In my class, there is immense competition. Sometimes I also feel peer pressure. Please suggest.**

**Shabnam (AIR 10) :** *During this journey, you will meet many Students who are better than you and this should only motivate you to work harder & perform better. Don't get disappointed at any point of time. I was really fortunate, that at FIITJEE I had a very competitive peer group and it helped me a lot to uplift my level of competency manifold.*

**■ How should I develop interest in a subject which is not to my liking ?**

**Shabnam (AIR 10) :** *Speak to your subject teacher and discuss your reason for dislike. Take his / her help and try to overcome it. They will give you a right approach & few tricks on how to make the subject interesting. You should also enhance the self-study time for that particular subject.*

**■ Manan, how helpful was FIITJEE's All India Test Series in preparing you for the JEE Main & Advanced. Is it a must appear in ?**

**Manan (AIR 14) :** *From time to time, through FIITJEE's All India Test Series, I got to know the gaps in my preparation and about the points which required my attention. Moreover, I also got to know my standing at National Level which certainly egged me to perform better and beat the competition. The best part is, it gave me a simulated test environment like JEE Main & JEE Advanced Exam thus enabling me to be much more confident on the day of the actual CBT exam of JEE Main & JEE Advanced.*

**■ Few students find FIITJEE's All India Test Series tough ? What do you have to say on this ?**

**Manan (AIR 14) :** *Attempting FIITJEE's AITS is like attempting JEE Advanced. I realized this when I appeared in JEE Advanced. The questions asked in AITS are designed closely on the lines of JEE. So, when I appeared in JEE Advanced, it was just like appearing in one of the All India Test Series Tests. It is like preparing for Olympics. If you are preparing for Olympics and dream to succeed in it, then the level of your preparation, practice & planning has to be at the desired level. You have to keep raising the bar of your performance and you can only achieve that by regular practice. Similarly, by regularly appearing in the AITS you keep on striving to set new benchmarks of performance and aim to keep surpassing those. The ultimate objective of these Tests is to help JEE aspirants retrospect their performance through continuous Tests and make up for the shortcomings.*

**■ Is it important to appear in exams like NTSE, KVPY & Olympiads ?**

**Manan (AIR 14) :** *Indeed, it is extremely important to appear in these National / International Level Exams and do well. By appearing in these milestone exams you can benchmark your performance among the Top Students of the Country and get to know your standing. These are stepping stones in your journey to become an IITian.*

**■ Does increasing the number of study hours in a day enhance my chances of qualifying JEE ?**

**Manan (AIR 14) :** *It is the quality and not the quantity of study time that matters. Solving good quality questions tests your fundamentals and makes your preparation much stronger than solving large number of easier questions. Whenever you study, study sincerely, dedicatedly & with zero distraction.*

**■ Manan, what are the common mistakes Students make while preparing for JEE ?**

**Manan (AIR 14) :** *Well, what I have observed is that many Students approach their Teacher for doubt removal without putting sufficient self effort in solving a problem. Only after you have exhausted with your attempts in solving the problem, you should approach your Teacher. This way your doubts get removed totally and you understand the concepts very well. In future you would be able to apply the concept effortlessly in solving any problem. Another example, which can be stated as a mistake is the frequent use of calculators. IIT-JEE does not allow the use of calculators. I advise you that you should shun this habit and should aim to do the calculation by yourself only as it will help you to develop speed required in JEE Exam and would boost your confidence.*

**■ What is that one quality that every JEE aspirant must possess or at least strive to develop over a period of time ?**

**Shreepranav (AIR 15) :** *Not one, rather I suggest two. One, that you take preparation of JEE as a joyful journey, and two, you should inculcate a Never Give Up Attitude.*

**■ We have heard that revision is very important especially that of Class XI syllabus. When should we ideally complete the syllabus and start the revision ? What should be the revision strategy / important things to be kept in mind ?**

**Shreepranav (AIR 15) :** *Revision stage is an important stage of your JEE preparation where you overcome your shortcomings. Your study notes will be of a great help. During revision, do not try to touch new concepts, rather attempt the mock JEE papers as many as possible.*

**■ Is FIITJEE's study material sufficient to prepare for both JEE Main & JEE Advanced ?**

**Shreepranav (AIR 15) :** *Following single learning system has been the key to my success. FIITJEE study material is much more than self-sufficient. I will not advise you to consider different study materials for your JEE preparation as the bundle of study materials only leads to confusion and loss of time.*

**■ What should be done to utilize the time available after the JEE Main exam is over ?**

**Shreepranav (AIR 15) :** *Let me tell you what I did. I was preparing simultaneously for both JEE Main & JEE Advanced as both are concept based exams. After JEE Main, I practiced with more mock papers of JEE Advanced in that period and quickly brushed through my notes which helped me to achieve the success in JEE Advanced.*

**■ Is there anything else that you would like to share / suggest ?**

**Shreepranav (AIR 15) :** *I would like to give a message to the Parents of budding JEE aspirants. There might be instances where your child might not meet your expectations or may perform poorly in few tests. In those situations, you should not reprimand your child as this will further demotivate & dishearten him / her and will put unnecessary pressure. A parent should always motivate & guide their wards to be strong in all the situations of life.*

## FIITJEE RESULTS

### JEE Advanced 2019

| In Top 100 AIR | In Top 200 AIR | In Top 500 AIR | In Top 1000 AIR |
|---|---|---|---|
| 38 Students | 70 Students | 144 Students | 304 Students |

| | |
|---|---|
| **3880** from Long Term Classroom & Integrated Program | **4590** from all Programs |
| This is the Highest number for any Institute in the Country for **23rd Consecutive Year.** | This is the Highest number for any Institute in the Country for **22nd Consecutive Year.** |

*All our Results are from General Category only*

### JEE Main 2019

All India Rank **1**



**Shubhan Srivastava**
Two Year Classroom Program

From Long Term Classroom Programs **10578** Students and from all programs, **12111** Students had qualified for JEE Advanced 2019

### XII Boards 2019

**All India Topper** of CBSE Class XII Board **2019** (Science Stream)
99.4% Marks: 497 / 500



**Arpit Maheshwari**
Four Year Classroom Program

**All India Topper** of CBSE Class XII Board **2019** (Science Stream)
99.4% Marks: 497 / 500



**Karthik Balaji G**
Two Year Classroom Program

**1000** Students scored 95% & **3119** Students scored 90% & above Aggregate Marks

### KVPY Fellowships 2019

**All India Topper**
In Class XI (SA Category)



**B Guruvayurappan**
SUPREME - Four Year Integrated Program

**661** FIITJEE Students {Class XI (SA Category) + Class XII (SX Category)} were awarded KVPY Fellowships 2019

### International Olympiads 2019

**Gold Medal** in IPhO



**Archit Bubna**
Four Year + UDAYA - Two Year + LITTLE GENIE - One Year Foundation Program

**Silver Medal** in IPhO



**Harshvardhan Agarwal**
Three Year Classroom Program

**Silver Medal** in IMO



**Anubhab Ghosal**
Four Year Classroom Program

**Silver Medal** in IMO



**Ritam Nag**
Four Year Classroom Program

**Silver Medal** in IOAA



**Hemansh Alkesh Shah**
Three Year Combined Program (Classroom + Integrated)

**Silver Medal** in IOAA



**Prashant Abhijit Gokhale**
PINNACLE - Two Year Integrated Program

**Bronze Medal** in IChO



**Madhav Mittal**
Four Year Classroom Program

**Honourable Mention** in IMO



**Soumil Aggrawal**
Four Year Classroom Program

**NTSE (Stage-I) 2019**
**1104** FIITJEE Students qualified for NTSE (Stage - II) 2019.

*We believe that these learnings shared by the Top Performers of JEE Advanced 2019 would be of great help for every Student aspiring to be an IITian !*

## FIITJEE - THE PREMIER INSTITUTE FOR IIT-JEE and More...


TMC's
గ్రాండ్
ఎలక్ట్రానిక్స్
సేల్
'సాటిలేని ఆఫర్స్'తో
పొడిగించబడింది
TMC
Touching Homes & Hearts
₹1* DOWN PAYMENT
BAJAJ FINSERV
Easy Finance
IDFC FIRST Bank
HDFC BANK
SHOP WITH EASY EMIs
GET ₹10,000* CASH VOUCHERS
HDFC BANK
We understand your world
10% INSTANT DISCOUNT*
Biggest Offer Ever
Get 10% Instant Discount with HDFC Bank Debit & Credit Cards
Min. transaction: ₹17,000; Max. of ₹2,000 per card account. Offer period: 10th - 19th August 2019.
Offer also applicable on EMI Trxn. in the form of Cashback credited within 90 Days.
TMC PRICE ₹48,999
55
Xiaomi
4X Pro 138.8cm (55) 4K HDR LED TV
ELA4297IN
TMC PRICE ₹12,999
32
Xiaomi
4A Pro 80cm (32) LED TV
ELA4293IN
OLED
UP TO 40% OFF*
Frost Free
UP TO 35% OFF
+ 10% Instant Cashback*
Side by Side
Starting from ₹55,990
UP TO 45% OFF
+ 10% Instant Cashback*
Fully Auto. Top Load
UP TO 30% OFF
+ 10% Instant Cashback*
Front Load
UP TO 30% OFF
+ 10% Instant Cashback*
Special Price
Orient Geyser
15 Ltrs
₹4,990
AO Smith Water Purifier Z8 (U/E)
₹23,990
Panasonic Mixer AC 400
₹4,999
SAMSUNG
MOBILE A50
4GB 64GB
₹18,490
vivo
VIVO V15
6GB 64GB, ₹19,990
VIVO V15 Pro
6GB 128GB, ₹23,990
+ 10% Instant Cashback*
mi
REDMI MOBILE NOTE 7S
3GB 32GB
₹10,499
+ 10% Instant Cashback*
OnePlus 7
6GB 128GB, ₹32,990
8GB 128GB, ₹37,990
OnePlus 7 Pro
6GB 128GB, ₹48,990
8GB 256GB, ₹52,990
+ 10% Instant Cashback*
hp
Pavilion Gaming
15DK0047TX
₹80,990
+ 10% Instant Cashback*
hp
15CS1000TX
₹59,990
+ 10% Instant Cashback*
acer
Intel Corei5/20GB/
2GB Nvidia Graphics
₹55,590
+ 10% Instant Cashback*
Lenovo
8th Gen Intel Corei3
81MV008TIN (S145)
₹33,990
+ 10% Instant Cashback*
Up to 10% Additional Cashback
ICICI Bank | HDFC BANK | AXIS BANK | SBI | Standard Chartered
వినూత్నంగా అలరింపజేసే మా షోరూమ్స్‌కు విచ్చేయండి.
HYDERABAD | WARANGAL | VIJAYAWADA | VISAKHAPATNAM | RAJAHMUNDRY | TIRUPATI | GUNTUR | KAKINADA
FREE** DELIVERY
ASSURED* CASHBACK
VISIT OUR SHOWROOM
BEGUMPET Beside Rahul Automobiles.
A.S. RAO NAGAR Sri Raghavendra Chambers, LIG, Main Road.
ABIDS Lenaine Estate, Abids Main Road.
BHEL Beside SBI, Kanukunta, Ramachandrapuram.
SUCHITRA X ROADS Green Park Avenue, Beside Reliance Mart.
L.B. NAGAR Prajay Princeton Towers, Opp. R.R. District Court.
KUKATPALLY Near Mallikarjuna & Brahmaramba Theatres.
MALAKPET Municipal Colony, Main Road.
TOLICHOWKI Brindavan Colony, Tolichowki Main Road.
VANASTHALIPURAM Near Rainbow Children's Hospital.
WARANGAL Opp. SBI, Nakkalagutta, Hanamkonda.
VIJAYAWADA Surya Towers, M.G. Road, Vijayawada.
VISAKHAPATNAM Beside Manoj Textiles, Dondaparthy.
GAJUWAKA Beside Green Apple Hotel, Old Gajuwaka Junction.
Min. transaction: ₹17,000; Max. of ₹2,000 per card account. Offer period: 10th - 19th August 2019. Offer also applicable on EMI Trxn. in the form of Cashback credited within 90 Days.
*Conditions apply. *Cashback will be credited in 90 days on EMI transaction. For details, log on to www.hdfcbank.com. Offer valid only on one card per transactions. Offer applicable on select Brands and Models only. *10% Instant Discount not applicable on Samsung Mobile Phone.
*Conditions apply. Images shown are for illustration purpose only. Finance offer applicable at the sole discretion of financier. | **In city limits. | *Cashback on select models only.





# ఈనాడు







కరీంనగర్ 17-8-2019 శనివారం సిటీ సంపుటి 46 సంచిక 8

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi


## కోచ్.. మళ్లీ రవిశాస్త్రి



భారత క్రికెట్ జట్టు కోచ్‌గా రవిశాస్త్రి తిరిగి నియమితులయ్యారు. శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించిన కపిల్‌దేవ్ నేతృత్వంలోని క్రికెట్ సలహా సంఘం శాస్త్రిని కొనసాగించాలని నిర్ణయించింది. మరో రెండేళ్లు అతడు కోచ్‌గా ఉంటారు. రాబిన్ సింగ్, లాల్‌చంద్ రాజ్‌పుత్, టామ్ మూడీ, మైక్ హెసన్‌లు కోచ్ పదవి కోసం పోటీపడ్డారు. అంతా ఊహించినట్లే కెప్టెన్ విరాట్ కోహ్లి మద్దతున్న రవిశాస్త్రి వైపే కమిటీ మొగ్గు చూపింది.

ఛాంపియన్ లో

## పర్వతాన్నెక్కిన ఐపీఎస్



7లో

కార్స్‌టెన్జ్ మంచు పర్వతాన్ని అధిరోహించిన ఐపీఎస్ తరుణ్ జోషి



నీటి వృథాపై కాలనీల్లో పరిశీలిస్తున్న వాలంటీర్లు

# జల సంకల్ప సిద్ధి

## రాష్ట్ర రాజధానిలో నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి చర్యలు

- 'జల సంరక్షణ - జల నాయకత్వం' ప్రయోగం విజయవంతం
- దశలవారీగా నగరమంతా అమలు..
- జలశక్తి అభియాన్ నుంచి ప్రశంసలు
- 19న దిల్లీలో ప్రదర్శన ఇవ్వనున్న జలమండలి ఎండీ



వృథా స్థాయిని ఇంటి గోడపై సూచించే రంగులు

2లో

రాజధాని హైదరాబాద్‌లో జలమండలి సరఫరా చేస్తున్న నీటిలో 20 శాతం వృథాగా డ్రైనేజీల్లోకి వెళ్తోంది. ఈ వృథాను అరికడితే పుష్కలంగా నీరు సరఫరా చేయొచ్చని భావించిన జలమండలి చేపడుతున్న చర్యలు మంచి ఫలితాల్ని ఇస్తున్నాయి. ప్రయోగాత్మకంగా రెండు ప్రాంతాల్లో జల సంరక్షణ - జల నాయకత్వం(వాక్) పేరిట చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతమైంది. దశలవారీగా ఈ కార్యక్రమాన్ని నగరమంతా విస్తరించి.. నీటి వృథాను అరికట్టేందుకు అడుగులు పడుతున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జల సంరక్షణ కోసం చేపట్టిన 'జలశక్తి అభియాన్ మన్ననలు సైతం ఈ కార్యక్రమానికి దక్కాయి. దీనిపై జలమండలి ఎండీ దానకిశోర్ సోమవారం దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు.




# ఒక్క రోజులోనే మ్యుటేషన్!




- కొత్త చట్టంలో కీలక మార్పులకు అవకాశం
- అసైన్డ్, పట్టా భూములకు వేర్వేరు విధానాలు
- రెవెన్యూ శాఖకు ముసాయిదా రూపకల్పన బాధ్యత

**పాత చట్టం**

రామయ్య అనే రైతు భీమయ్య నుంచి రెండెకరాల వ్యవసాయ భూమి కొన్నారు. ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. భూ యాజమాన్య హక్కుల బదిలీకి (మ్యుటేషన్) తహసీల్దారుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడున్న చట్టం ప్రకారం 45 రోజుల్లో భీమయ్య పేరుపై నుంచి రామయ్య పేరుపైకి రెవెన్యూ మాతృ దస్త్రాల్లో భూమిని బదిలీ చేసేందుకు ప్రక్రియను చేపడుతున్నారు. తహసీల్దారు నోటీసు జారీ చేయడం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్‌ఓ) క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసీల్దారుకు నివేదిక ఇవ్వాలి. నోటీసు వ్యవధిని 45 నుంచి 15 రోజులకు ప్రభుత్వం కుదించింది.

**కొత్త చట్టం**

రామయ్య అనే రైతు భీమయ్య నుంచి పొలం కొనగానే రిజిస్ట్రేషన్ల అధికారిని సంప్రదిస్తారు. వీరిద్దరి అంగీకారంతో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక అదేరోజు ఆన్‌లైన్‌లో భూ యాజమాన్య హక్కుల బదిలీ (మ్యుటేషన్) జరుగుతుంది. రిజిస్ట్రారు నుంచి వచ్చే మ్యుటేషన్ తహసీల్దారు కంప్యూటర్ తెరపై ప్రత్యక్షమవుతుంది. తహసీల్దారు వేలిముద్ర (బయోమెట్రిక్)తో మ్యుటేషన్‌కు ఆన్‌లైన్‌లో అంగీకారం తెలుపుతారు. ఆ తర్వాత భూదస్త్రాలకు సంబంధించి ఏ సవరణలైనా ఆన్‌లైన్ విధానంలో చేపట్టాలంటే తహసీల్దారు, ఆర్డీవో, సంయుక్త కలెక్టర్ల బయోమెట్రిక్ అనుమతులు అవసరం కానున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయ భూముల సమాచారమంతా ఆన్‌లైన్ పోర్టల్‌లోకి నమోదు చేసినందున అక్రమాలకు తావులేకుండా చేస్తున్నారు.

ఈనాడు - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించనున్న రెవెన్యూ చట్టంతో కీలక మార్పులు తీసుకురాబోతోంది. భూదస్త్రాల నిర్వహణలో కీలకమైన భూ యాజమాన్య హక్కు బదిలీ (మ్యుటేషన్)ని మరింత సరళతరంగా, పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోనుంది. ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టానికి అవసరమైన ముసాయిదా(డ్రాఫ్ట్) తయారీని రెండు మూడు భాగాలుగా చేసి కీలకమైన అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు ముసాయిదాలో చేర్చాల్సిన అంశాలు, అవసరమైన మార్పులపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. భూ సంబంధిత వ్యవహారాల్లో జాప్యం చోటుచేసుకోవడమే అవినీతికి కారణమని భావిస్తున్నారు. రాష్ట్రంలో నెలకు సగటున రెండు లక్షలకు పైగా భూక్రయవిక్రయాలు చోటుచేసుకుంటున్నాయి. ఒక్కసారి రిజిస్ట్రేషన్‌లో కొనుగోలు జరిగితే భూయజమాని పేరు రెవెన్యూ మాతృ దస్త్రాల్లో,

...మిగతా 2లో



ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షునిగా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల ప్రతిని ప్రగతిభవన్‌లో శుక్రవారం మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు అందజేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

# ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునిగా వినోద్

- నియమించిన సీఎం కేసీఆర్
- బడ్జెట్ రూపకల్పన బాధ్యతల అప్పగింత

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ నియమితులయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షునిగా ముఖ్యమంత్రి ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రణాళికా సంఘం అత్యంత కీలకమైనది కావడంతో అనుభవజ్ఞుడైన వినోద్‌కుమార్‌ను ఉపాధ్యక్షునిగా నియమించేందుకు సీఎం నిర్ణయించారు. దీనికి సంబంధించి దస్త్రంపై సంతకం చేశారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో వినోద్ మూడేళ్లు కొనసాగుతారు. ఉత్తర్వుల ప్రతిని సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌లో

...మిగతా 2లో

## నిన్న ఉత్తమ పోలీసు.. నేడు ఏసీబీ కేసు

- ఇసుక తరలింపులో లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన కానిస్టేబుల్
- అవార్డు తీసుకున్న మర్నాడే లంచావతారం



గురువారం స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి



2లో

శుక్రవారం ఏసీబీ అధికారులకు పట్టుబడిన అదే కానిస్టేబుల్



మధ్యమానేరు జలాశయం రివర్ స్లూయిస్ ద్వారా దిగువ మానేరుకు వెళ్తున్న నీరు

## లచ్చిరెడ్డీ.. వరదతో ఫాయిదా ఉందంటవా?

- మధ్యమానేరుకు ఇన్‌ఫ్లోపై జడ్పీటీసీ మాజీ సభ్యుడికి సీఎం ఫోన్
- వరప్రదాయినిగా మారిందన్న స్థానిక నేత

2లో

# 24 గంటల్లోనే అన్నీ చేశారా?

- వేటిని సరి చేశారు.. వేటిని తిరస్కరించారు?
- చేసినవాటికి ఆధారాలు చూపిస్తారా?
- ఐఏఎస్‌లకు కౌంటర్ దాఖలు కూడా తెలియదా?
- ఆ కౌంటరే అస్పష్టతలతో భయంకరంగా ఉంది
- మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై హైకోర్టు వ్యాఖ్యలు



వార్డుల విభజనకు సంబంధించి 1,373 అభ్యంతరాలు వస్తే.. వాటన్నింటినీ కేవలం 24 గంటల్లో పరిష్కరించారంటే నమ్మశక్యం కావడం లేదు. ఇది మానవమాత్రులకు సాధ్యమేనా? పరిష్కరించామంటేనే కాదు. . దానికి ఆధారాలు చూపాలి కదా! అభ్యంతరాల పరిష్కారానికి చట్టప్రకారం అయిదు దశలున్నాయి. ఈ ప్రకారమే పరిష్కరించారా?

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు 109 రోజులు కావాలంటూ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. వార్డుల విభజనకే 30 రోజుల గడువు కోరి.. ఇప్పుడు కేవలం 8 రోజుల్లో పూర్తి చేశామంటున్నారు. ప్రభుత్వం కంటి తుడుపుగా విభజన ప్రక్రియ చేపట్టిందన్నది పిటిషనర్ల ఆరోపణ. ఇది కంటితుడుపు చర్య కాదంటే ఆధారాలు చూపిస్తారా!

-ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం గుప్పించిన హైకోర్టు

2లో

## రీ టెండర్లు విరమించుకోండి

- పోలవరం ప్రాజెక్టు పనులు ఆగితే విపరిణామాలు
- ఆ నిర్ణయం ప్రాజెక్టుని అనిశ్చితిలోకి నెడుతుంది
- ఏపీ ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు అథారిటీ లేఖ

ఈనాడు, అమరావతి: పోలవరం ప్రాజెక్టు టెండర్‌ని రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలవాలన్న (రీ టెండరింగ్) నిర్ణయం ఊహించని పరిణామాలకు దారితీస్తుందని, ప్రాజెక్టుని అనిశ్చితిలోకి నెట్టివేస్తుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ఆందోళన వ్యక్తంచేసింది. రీ టెండరింగ్ ఆలోచన విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సూచించింది. ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు రీటెండరింగ్ ప్రకటనకు సిద్ధమవుతూ.. శుక్రవారం అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసిన నేపథ్యంలో.. ప్రాజెక్టు అథారిటీ ఈ సూచనలు చేయటం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. పీపీఏ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) ఆర్.కె.జైన్ శుక్రవారం జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్‌కి లేఖ రాశారు. పోలవరం రీటెండరింగ్ అంశంపై ఈ నెల 13న హైదరాబాద్‌లో అత్యవసరంగా నిర్వహించిన పీపీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్నే పునరుద్ఘాటించారు. "ప్రాజెక్టు విస్తృత ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని ప్రిక్లోజర్, రీ టెండరింగ్ ఆలోచనల్ని విరమించుకోవాలని మీకు వినయపూర్వకంగా సలహా ఇస్తున్నాను. కనీసం ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం ఒక వైఖరి తీసుకునే వరకైనా.. . మీ నిర్ణయాన్ని వాయిదా వేసుకోండి" అని సూచించారు.

### రీ టెండరింగ్ అవసరమే లేదు

"ఈ నెల 13న నిర్వహించిన పీపీఏ అత్యవసర సమావేశంలో మనం చర్చించిన అంశాలను దయచేసి

...మిగతా 7లో

## ఇదీ సంగతి!




# కర్రతో కొట్టి.. కాళ్లతో తన్ని..

- బాలికపై పెద్దమనుషుల రాక్షసత్వం
- అనంతపురం జిల్లాలో అమానవీయ ఘటన

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే : తెలిసీతెలియని వయసు.. ఇద్దరు మైనర్లు ప్రేమించుకుంటారు. పెద్దలు తమ ప్రేమను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని గ్రహిస్తారు. ఇద్దరూ కూడబలుక్కొని ఊరొదిలి పరారవుతారు. ఇది తెలిసి అయినవారు ఆగ్రహోదగ్రులవుతారు.. వారిని వెంటాడి, వేటాడి ఊళ్లోకి పట్టుకొస్తారు.. ప్రేమించిన పాపానికి వారిరువురిని ఈడ్చుకొచ్చి, గ్రామం నడిబొడ్డున పంచాయితీ పెడతారు.. అంతా చూస్తుండగానే చిత్రవధ చేస్తారు.. ఇలాంటి దృశ్యాలు మనం చూస్తుంటాం.. కానీ, అవి సినిమాల్లో.. అచ్చంగా ఈ తరహా అమానవీయ ఘటనే అనంతపురం జిల్లాలో గురువారం చోటుచేసుకుంది. కాస్త ఆలస్యంగా శుక్రవారం వెలుగుచూసింది. గుమ్మఘట్ట మండలం కేపీదొడ్డి గ్రామానికి చెందిన ఇద్దరు ప్రేమికులు పది రోజుల క్రితం గ్రామం వదిలి వెళ్లిపోయారు. ఇరువురి తల్లిదండ్రులు వారిని స్వగ్రామానికి రప్పించి పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. అక్కడ పెద్దల మాట విననందుకు మైనర్ బాలికపై గ్రామ పెద్ద, మాజీ ఎంపీటీసీ లింగప్ప విరుచుకుపడ్డాడు. ఇష్టారాజ్యంగా చెంపదెబ్బలు కొట్టాడు.. పదేపదే కాలితో కర్కశంగా తన్నాడు.. పక్కనే ఉన్న కర్రతో పశువును బాదినట్లు చావబాదాడు. అక్కడ సుమారు వంద మందికి పైగా ఉన్నా..

...మిగతా 2లో





'పంచాయతీ' పైశాచికం

అనంతపురం జిల్లా కేపీదొడ్డి గ్రామంలో బాలికపై పంచాయతీ పెద్దల దాడి

# జలసంకల్ప సిద్ధి

ఈనాడు - సిటీ బ్యూరో
ప్రధాన ప్రతినిధి



నీటి వృథా అరికట్టడంపై కాలనీ వాసులతో చర్చిస్తున్న జలమండలి ఎండీ దానకిశోర్

రాజధాని హైదరాబాద్ మహానగరంలో రోజూ 425 మిలియన్ గ్యాలన్ల (ఎంజీడీ) నీటిని జలమండలి సరఫరా చేస్తోంది. ఇందులో 30 శాతం నుంచి 40 శాతం వరకు అంటే 120 ఎంజీడీలకు లెక్కలు ఉండటం లేదు. 60 ఎంజీడీల నీటిని కొంతమంది అక్రమంగా డ్రా చేస్తుంటే మరో 60 ఎంజీడీలు (20 శాతం) వివిధ కారణాలతో వృథాగా రోడ్ల మీదకు అక్కడి నుంచి డ్రైనేజీలోకి వెళ్తున్నాయి. నీటి వృథాను అరికడితే చాలా ప్రాంతాలకు రోజూ సరఫరా చేయొచ్చని భావించిన జలమండలి.. ఈ మేరకు చర్యలకు శ్రీకారం చుట్టింది. జలమండలి లెక్కల ప్రకారం సరఫరా అవుతున్న నీటికి ప్రతి నెలా రూ.130 కోట్ల వరకు ఆదాయం రావాల్సి ఉంది. కానీ, రూ.110 కోట్లకు మించి రావడం లేదు. దీంతో ఏటా ఈ సంస్థ రూ.240 కోట్ల మేర నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. ప్రజాచైతన్యం ద్వారా ఈ పరిస్థితి నుంచి కూడా బయటకు రావాలని జలమండలి నిర్ణయించింది. ఈ మేరకు కార్యాచరణ చేపట్టింది.

### వాక్ కింద ఏం చేస్తారు!

'వాక్' అమలు కోసం గ్రేటర్‌లో వంద మంది మేనేజర్లు, 600 మంది లైన్‌మెన్లు కార్యాచరణకు ఉపక్రమించారు. వీరితోపాటు ఆరువేల మంది వాలంటీర్లను జలమండలి రంగంలోకి దింపింది. 36 స్వచ్ఛంద సంస్థలకూ ఈ బాధ్యతను అప్పగించింది. వీళ్ల ప్రతి డివిజన్‌లోని అప్పగించిన ప్రాంతాల్లో ఇళ్లకు వెళ్లి అక్కడ నీటి వృథా ఎలా అవుతోందో రెండు రోజులపాటు పరిశీలిస్తున్నారు. నల్లా ద్వారా లీక్ అవుతున్నాయా లేక ట్యాంకులు నిండి నీళ్లు పోతున్నాయా అన్న దాన్ని గుర్తిస్తున్నారు. అనంతరం ఆయా ఇళ్లకు వెళ్లి సంబంధిత యజమానులు/అద్దెదారులతో మాట్లాడుతున్నారు. నీటి వృథా నష్టాలను వారికి వివరించి చర్యలు తీసుకునేలా చేస్తున్నారు.

### ఎరుపు.. ఆకుపచ్చ..

నీరు అధికంగా వృథా అవుతుందని గుర్తిస్తే ఈ ఇంటికి ఏదో ఒక భాగంలో ఎర్ర రంగు గుర్తు వేస్తున్నారు. తీసుకున్న చర్యల వల్ల కాస్త వృథా తగ్గితే అంతకముందు వేసిన ఎర్రరంగు పక్కనే ఆరెంజ్ రంగు వేస్తున్నారు. నీటి వృథా పూర్తిగా తగ్గితే సంబంధిత ఇంటిపై ఆకుపచ్చ రంగు గుర్తు వేస్తున్నారు. 20 రోజుల వ్యవధిలో పలుమార్లు ఆ ప్రాంతానికి వెళ్లడం ద్వారా ప్రతి ఇంటి నుంచి దాదాపుగా నీటి వృథాను అరికడుతున్నారు.

### ఫలితం వచ్చిందా?

'వాక్' కింద ఖైరతాబాద్ ప్రాంతంలోని మాతానగర్, సనత్‌నగర్‌లోని కైలాస్‌నగర్‌లో చేపట్టిన ప్రయోగం విజయవంతమైంది. ముందుగా ఒక్కో కాలనీకి ఎంత నీరు ఇస్తున్నామన్న లెక్కల కోసం అతి పెద్ద నీటిని కొల్చే మీటర్‌ను ఏర్పాటు చేశారు. వాలంటీర్లు, అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. కైలాస్‌నగర్‌లో 16 ఇళ్లలో నల్లాలకు మూతలులేక విచ్చలవిడిగా నీటి వృథా జరుగుతోందని.. మిగతా ఇళ్లలోనూ వృథా ఉందని గుర్తించారు. మాతానగర్‌లో కూడా కాస్త అటుఇటుగా అలానే ఉంది. దీంతో యజమానులతో మాట్లాడి వృథాను అరికట్టారు. ఆయా కాలనీల్లో నీటి వృథాను 9, 5 శాతాల నుంచి ఒక్కశాతానికి తగ్గించగలిగారు.

రెండుచోట్లా విజయవంతమవడంతో గాయత్రి నగర్‌తోపాటు మరికొన్ని ప్రాంతాల్లో దీన్ని అమల్లోకి తెచ్చారు. మరో రెండు నెలల వ్యవధిలో విడతలవారీగా నగరమంతటా ఇదే విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించారు.

### జలశక్తి ప్రశంసలు

కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వానికి చెందిన జలశక్తి అభియాన్ ప్రతినిధులు ఈ రెండు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ నీటి సరఫరా అవుతున్నా.. వృథా లేకపోవడంతో ఎండీ దానకిశోర్‌ను అభినందించారు. ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తే బాగుంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ప్రధానమంత్రి కార్యాలయ అధికారుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని దీనిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని దానకిశోర్‌ను వారు కోరారు. 'వాక్' గురించి తెలుసుకున్న ప్రముఖ సినీ హీరో విజయ్ దేవరకొండ కూడా స్వచ్ఛందంగా ప్రచార చిత్రాల్లో పాల్గొనడానికి ముందుకొచ్చారు.

**మద్దతు లభిస్తోంది**

-దాన కిశోర్, ఎండీ జలమండలి

మహానగరంలో నీటి వృథాను అరికట్టే కార్యక్రమానికి జనం నుంచి బ్రహ్మాండమైన మద్దతు లభిస్తోంది. అవసరమైన మేరకు నల్లాల మూతలు వేయించుకుంటున్నారు. కొంత మంది అప్పటికప్పుడు నీటి మీటర్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఆరువేల మంది వాలంటీర్ల సంఖ్యను పెంచుతాం. వాలంటీర్లగా చేయడానికి ముందుకొచ్చే వారు పేర్లు నమోదు చేసుకోవడానికి వాక్ పేరుతో యాప్‌ను కూడా ఏర్పాటు చేశాం.

# లచ్చిరెడ్డీ.. వరదతో ఫాయిదా ఉందంటవా..?

- మధ్యమానేరుకు ఇన్‌ఫ్లోపై జడ్పీటీసీ మాజీ సభ్యుడికి సీఎం ఫోన్
- వరప్రదాయినిగా మారిందన్న స్థానిక నేత



వరదకాలువ సమీపం నుంచి సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతున్న లచ్చిరెడ్డి

బోయినపల్లి, న్యూస్‌టుడే: 'లచ్చిరెడ్డి బాగున్నావా.. వెంటనే వరదకాలువ వద్దకు వెళ్లి నాతో ఫోన్లో మాట్లాడు.. మధ్యమానేరుకు వస్తున్న వరదనీటితో ఆ ప్రాంత రైతులకు ఉపయోగం ఉందా, వారు సంతోషంగా ఉన్నారా..?' అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఫోన్‌చేసి అడగడంతో మండలస్థాయి నాయకుడు ఆనందాశ్చర్యానికి లోనయ్యారు. మధ్యమానేరు జలాశయానికి కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని గాయత్రి పంపుహౌస్ నుంచి వరదకాలువ ద్వారా గోదావరి జలాలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం స్వయంగా మండల నాయకులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సిరిసిల్ల జిల్లా బోయినపల్లి జడ్పీటీసీ మాజీ సభ్యుడు కొనుకటి లచ్చిరెడ్డికి శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. ముఖ్యమంత్రి మాట్లాడతారని తెలపడంతో ఆయన ఆశ్చర్యానికి గురయ్యారు. 'లచ్చిరెడ్డి బాగున్నావా' అని పలకరించిన సీఎం ఎక్కడున్నావు అనడంతో పొలం వద్ద ఉన్నానని.. వర్షాలు ఆలస్యమైనందున వరి నాట్లు వేస్తున్నామని ఆయన సమాధానం చెప్పారు. వరద కాలువ వద్దకు వెళ్లి తనతో మాట్లాడాలని సీఎం సూచించడంతో లచ్చిరెడ్డి మూలవాగు వద్దకు వెళ్లి ఫోన్‌లో మాట్లాడారు. వరద కాలువ ద్వారా వస్తున్న నీటితో ఆ ప్రాంత రైతులకు ఉపయోగం ఉందా? అని సీఎం అడగ్గా.. నీటి విడుదలతో రైతులు సంతోషంగా ఉన్నారని, వరదకాలువ వరప్రదాయినిగా మారిందని లచ్చిరెడ్డి వివరించారు. కాలువలోకి వస్తున్న నీటితోనే వరి నాట్లు వేస్తున్నామని తెలిపారు. నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబంధించి చిన్న, చిన్న సమస్యలున్నాయని.. వాటిని పరిష్కరించాలని లచ్చిరెడ్డి కోరడంతో.. జిల్లా కలెక్టర్‌ను కలవాలని సీఎం సూచించారు.

అనంతరం పక్కనే ఉన్న ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్‌తో సీఎం మాట్లాడారు. వరదకాలువకు ఎంత ఇన్‌ఫ్లో వస్తుందని ఎంపీపీని అడిగారు. గురువారం 1,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని తెలపడంతో శుక్రవారం 7 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని, రైతులకు కాళేశ్వరం జలాల ఉపయోగం గురించి వివరించాలని సీఎం ఎంపీపీకి సూచించారు. వరదకాలువలో ప్రవాహాన్ని వీడియో కాల్ ద్వారా చూపించాలని సీఎం కోరినప్పటికీ వీడియో కాల్ కలవకపోవడంతో అది సాధ్యపడలేదు.

### కలెక్టర్‌తో సమావేశమైన నాయకులు

ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనతో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జడ్పీటీసీ సభ్యురాలు కత్తెరపాక ఉమ, లచ్చిరెడ్డి వెంటనే సిరిసిల్లలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృష్ణభాస్కర్‌తో సమావేశమయ్యారు. కొదురుపాక, నీలోజిపల్లి, వరదవెల్లి ముంపు నిర్వాసితుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ సమస్యలను వివరించారు. రెండు రోజుల్లో విచారణ చేయించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ నాయకులకు తెలిపారు.

## మధ్యమానేరు నుంచి ఎల్ఎండీకి నీటి విడుదల

బోయినపల్లి, న్యూస్‌టుడే: మధ్యమానేరు జలాశయానికి వస్తున్న గోదావరి జలాలను శుక్రవారం ప్రాజెక్టు అధికారులు దిగువ మానేరు జలాశయానికి (ఎల్ఎండీ) విడుదల చేశారు. రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రి పంపుహౌస్ నుంచి వరద కాలువ ద్వారా గోదావరి జలాలు మధ్యమానేరుకు 4 వేల క్యూసెక్కులు వస్తున్నాయి. జలాశయం పూర్తి సామర్థ్యం 25.873 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 4.12 టీఎంసీలు ఉన్నాయి. గాయత్రి పంపుహౌస్ నుంచి 2 పంపుల ద్వారా మధ్యమానేరు ప్రాజెక్టులోకి 6,200 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా శుక్రవారం సాయంత్రం వరకు 4 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వస్తోంది. క్రమేపీ 6 వేల క్యూసెక్కులకు ఇన్‌ఫ్లో పెరుగుతుందని అధికారులు తెలిపారు.

## జైట్లీ ఆరోగ్యం విషమం!

- 'ఎయిమ్స్'కు వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్రపతి

దిల్లీ: 'ఎయిమ్స్'లో చికిత్స పొందుతున్న కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ (66) ఆరోగ్య పరిస్థితి శుక్రవారం కూడా విషమంగానే ఉంది. వైద్య నిపుణుల బృందం జైట్లీ ఆరోగ్య పరిస్థితిని నిరంతరాయంగా పరిశీలిస్తూనే ఉందని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. జైట్లీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శుక్రవారం ఆసుపత్రిని సందర్శించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్, సహాయ మంత్రి అశ్విని చౌబేలు రాష్ట్రపతి సందర్శన సమయంలో అక్కడే ఉన్నారు. ఈ నెల 9వ తేదీన 'ఎయిమ్స్'లోని అత్యవసర చికిత్సా విభాగంలో అరుణ్ జైట్లీ చేరిన సంగతి తెలిసిందే.

## నిన్న ఉత్తమ పోలీసు.. నేడు ఏసీబీ కేసు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఉత్తమ అవార్డుల ఎంపికలో చిత్తశుద్ధినే శంకించే మరో ఉదంతమిది.. ఆమధ్య.. రంగారెడ్డి జిల్లా కేశంపేటకు చెందిన లావణ్య అనే తహసీల్దారు ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న కొన్నాళ్లకే రూ.93 లక్షల నగదుతో ఏసీబీకి పట్టుబడడం రాష్ట్రంలో కలకలం సృష్టించింది. తాజాగా అలాంటిదే మరో సంఘటన జరిగింది. గురువారం పంద్రాగస్టు వేడుకల్లో ఉత్తమ కానిస్టేబుల్‌గా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న వ్యక్తి మర్నాడే మామూళ్లు వసూలు చేస్తూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్ కథనం మేరకు.. మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీసుస్టేషనులో పనిచేస్తున్న కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి ఇసుక వ్యాపారుల వద్ద తరచూ డబ్బులు వసూలు చేసేవాడు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముడావత్ రమేశ్ నిబంధనలకు అనుగుణంగానే ఇసుక తరలిస్తున్నప్పటికీ శుక్రవారం తిరుపతిరెడ్డి అతడిని అడ్డుకున్నాడు. రూ. 17,000 ఇస్తేనే ట్రాక్టరును విడిచిపెడతానని చెప్పాడు. కాదు.. కూడదంటే తప్పుడు కేసులను బనాయిస్తానని బెదిరించాడు. తిరుపతిరెడ్డి వైఖరితో విసిగిపోయిన రమేశ్ ఏసీబీ అధికారులను సంప్రదించడంతో వారు వలపన్నారు.

శుక్రవారం సాయంత్రం సాక్షాత్తు పోలీసుస్టేషను ఆవరణలోనే రమేశ్ వద్ద తిరుపతిరెడ్డి డబ్బు వసూలు చేశాడు. ఆ సొమ్ము తీసుకుని స్టేషనులోకి కానిస్టేబుల్ అడుగు పెట్టగానే ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నిందితుని వద్ద నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మిగతా అధికారులకు ఏమైనా సంబంధం ఉందా? అని అడిగితే.. ఎవరికీ సంబంధం లేదని, తానే తీసుకున్నానని అంగీకరించాడు. ఇసుక వ్యాపారుల నుంచి తిరుపతిరెడ్డి చాన్నాళ్లుగా మామూళ్ల దందా సాగిస్తున్నాడని ఏసీబీకి ఫిర్యాదు చేసిన ఇసుక వ్యాపారి రమేశ్ తెలిపారు. రెండేళ్లుగా విధిలేక తానే ఎన్నోసార్లు అతడికి డబ్బులు ఇచ్చానని చెప్పారు. నిబంధనలకు అనుగుణంగానే ఇసుక సరఫరా చేస్తున్నప్పటికీ లంచాల పేరుతో వేధించడంతో విసిగి ఏసీబీ అధికారులను ఆశ్రయించానని తెలిపారు. మరి ఇలాంటి కానిస్టేబుల్‌ని 'ఉత్తమ' అవార్డుకు ఎలా ఎంపిక చేశారా? అని జనం అవాక్కవుతున్నారు.

## నేడు యాదాద్రికి సీఎం కేసీఆర్

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం యాదాద్రి పుణ్యక్షేత్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు ఆయన యాదాద్రి చేరుకుంటారు. బాలాలయంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయాల పునర్ నిర్మాణం, క్షేత్రాభివృద్ధి పనులను సీఎం పరిశీలించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. సీఎం రాక సందర్భంగా శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణాలతోసహా నిజాభిషేకం, అర్చన కైంకర్యాల వేళలను మార్చినట్లు ఆలయ ఈవో గీతారెడ్డి పేర్కొన్నారు.

# 24 గంటల్లో అన్నీ చేశారా?

ఈనాడు - హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డుల విభజనలో అనుసరించిన పద్ధతిపై హైకోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ప్రజల అభ్యంతరాలను స్వీకరించడం నుంచి పరిష్కారం వరకు చేపట్టిన ప్రక్రియకు ఆధారాలను తమ ముందుంచాలని కోరింది. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోని పక్షంలో తగిన కారణాలు చెప్పాల్సి ఉందని, సూర్యాపేట, సుల్తానాబాద్‌లలో ఎక్కువగా తిరస్కరించారని, ఏ కారణాలతో తిరస్కరించారో చెప్పాలని ప్రశ్నించింది. వీటన్నింటిపై సమగ్రంగా అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ముందస్తు ప్రక్రియను హడావుడిగా చేపట్టడాన్ని సవాలు చేస్తూ ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కె. అంజుకుమార్‌రెడ్డి, రాజకీయ పార్టీలను సంప్రదించకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు చేపట్టడం చట్టవిరుద్ధమంటూ మేడ్చల్ జిల్లాకు చెందిన డాక్టర్ ఎస్.మల్లారెడ్డిలు వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతి పేరాలోనూ అధికారుల ఉదాసీనతను పేర్కొంటూ.. ప్రతీ అంశాన్నీ ఎత్తిచూపుతూ సుదీర్ఘ ఉత్తర్వులు జారీ చేసింది.

### ఇన్ని అస్పష్టతలా?

ఐఏఎస్ అధికారులకు కౌంటరు ఎలా దాఖలు చేయాలో కూడా తెలియడంలేదంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికలకు ముందస్తు ప్రక్రియను పూర్తి చేశామన్నారు తప్ప ఎలా చేశారన్న దానిపై ఎలాంటి వివరణ లేదంది. అస్పష్టతలతో భయంకరంగా ఉందని వ్యాఖ్యానించింది. "123 మున్సిపాలిటీల్లో వార్డుల సంఖ్యను ఖరారు చేయడానికి ఆర్డినెన్స్ 4ను తీసుకువచ్చినట్లు పేరా 15లో పేర్కొన్నారు. అయితే ఎక్కడా దాని ప్రస్తావనే తీసుకురాలేదు. జనాభా ప్రాతిపదికన వార్డులను బలోపేతం చేయడానికి ఆర్డినెన్స్ తీసుకువచ్చినట్లు చెప్పినప్పటికీ అందుకు ఏం చర్యలు తీసుకున్నారో పేర్కొనలేదు. పేరా 14లో మున్సిపాలిటీలో వార్డుల విభజనపై శిక్షణ ఇప్పించామన్నారు. ఎలాంటి శిక్షణ అన్నదానిపై స్పష్టత లేదు. వార్డుల విభజనకు చట్టప్రకారం కమిషనర్ డ్రాఫ్ట్ ప్రతిపాదనలు తయారు చేయాలి, అనంతరం నోటీస్ బోర్డులో పెట్టి రెండు స్థానిక పత్రికల్లో ప్రకటించి అభిప్రాయాలను స్వీకరించాలి. స్థానిక రాజకీయ పార్టీలు, ఎమ్మెల్యేలు, ఎంపీల సూచనలను తీసుకోవాలి. వీటన్నింటినీ కౌన్సిల్‌లో పెట్టి తీర్మానించి తరువాత పురపాలక శాఖకు పంపాలి, ఇవేవీ చేసినట్లుగా లేవు" అని హైకోర్టు పేర్కొంది.

**పాత చట్టం ప్రకారమే ప్రక్రియ: ఏఏజీ**

అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) జె.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ పాత చట్టం ప్రకారం ఎన్నికలకు ముందస్తు ప్రక్రియను చేపట్టామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేశామని, ఈ చట్టాన్ని ఇదే హైకోర్టు అనుమతించిందని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం.. చట్టాన్ని కోర్టు అనుమతించి ఉండవచ్చని, అయితే అమలు సక్రమంగా జరుగుతోందా లేదా అన్నది చూడాలని వ్యాఖ్యానించింది. కొత్త మున్సిపాలిటీలకు ఏ అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నారని ప్రశ్నించింది. ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా, వివరాలు వెల్లడించకుండా మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించింది.

### ఏమిటివి? ఎందుకివి?

"పేరా 18లో ఆసక్తికరంగా జులై 2న 1,373 అభ్యంతరాలు వచ్చాయని, 665ను పరిష్కరించామని, 708ను తిరస్కరించామని పేర్కొన్నారు. కాని ఎలా అన్నదానిపై వివరణ లేదు. జులై 3న 313, 4న 372, 5న 521 చొప్పున 1,373 అభ్యంతరాలను స్వీకరించినట్లు టేబుల్ ఇచ్చారు. పేరా 20లో మున్సిపల్ కమిషనర్ ప్రణాళిక ప్రకారం వాటిని పరిశీలించి అదేరోజు పరిష్కరించామని పేర్కొన్నారు. కాని ఇది నమ్మశక్యంగా లేదు. అభ్యంతరాల పరిష్కారంలో చట్టప్రకారం చేపట్టాల్సిన నోటీసు బోర్డులు, పత్రికల్లో ప్రకటనలు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం వంటివన్నీ 24 గంటల్లో పూర్తిచేశారంటే ఆశ్చర్యంగా ఉంది. పేరా 21లో విభజనలో ప్రజాభిప్రాయసేకరణకు అత్యంత ప్రాధాన్యమిస్తామని, ప్రజాప్రతినిధులను ఇందులో భాగస్వామ్యులను చేస్తామని పేర్కొన్నారు. మరి వారినెప్పుడు సంప్రదించారు? అభ్యంతరాలు ఎప్పుడు స్వీకరించారు?" అని కోర్టు ప్రశ్నించింది. ఉడికిందో లేదో తెలుసుకోడానికి 'అన్నమంతా పట్టి చూడనక్కరలేనట్లే అన్ని అంశాలనూ తాము చూడలేమని. . సరిగ్గా చేసిన అంశాలేమున్నాయో కొన్నయినా తమకు చూపించాలని' కోరిన కోర్టు కనీసం ఓ 5 మున్సిపాలిటీల్లో చట్టప్రకారం చేశామనే ఆధారాలు చూపాలని పేర్కొంది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలంటూ విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

## కర్రతో కొట్టి.. కాళ్లతో తన్ని..

(మొదటి పేజీ తరువాయి)

ఆ దృశ్యాన్ని కళ్లప్పగించి చూస్తున్నారే తప్ప ఏ ఒక్కరూ ఆపటానికి ప్రయత్నించలేదు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బాలికను అంత రాక్షసంగా కొట్టిన దృశ్యం చూసిన వారంతా అయ్యో పాపం! అంటున్నారు. ఈ విషయంపై డీఎస్పీ వెంకటరమణను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదన్నారు. వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ వీడియోను ఈనాడు.నెట్‌లో చూడవచ్చు.

ఈనాడు 1869 - 2019 మహాత్ముడి 150వ జయంతి వేడుకలు

**న్యూటన్ కంటే మేధావులు!**

ప్రపంచం హింసోన్మాదంలో చిక్కుకుపోతున్న తరుణంలో శాంతి, అహింసా సూత్రాలను ఆవిష్కరించిన రుషులు.. నిస్సంశయంగా న్యూటన్ మహాశయుడి కంటే కూడా మేధాశక్తి సంపన్నులు!

- మహాత్మా గాంధీ

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునిగా వినోద్

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు అందజేసి, అభినందనలు తెలిపారు. 2019-20 ఆర్థిక సంవత్సరానికి త్వరలోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో అన్ని శాఖలకు సంబంధించిన వ్యవహారాలను సమీక్షించి, ప్రతిపాదనలు తయారుచేసే కీలక పనిని అప్పగించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునిగా వినోద్‌కు కేబినెట్ హోదా ఉంటుంది. మంత్రిమండలి సమావేశాలకు సమావేశాలకు శాశ్వత ఆహ్వానితుడిగా ఉంటారు. రెండుసార్లు ఎంపీగా పనిచేయడంతో పాటు రాజకీయాల్లో, పాలనాంశాల్లో ఉన్న అనుభవంతో పాటు తెలంగాణ రాష్ట్ర భౌగోళిక, సామాజిక, ఆర్థిక అంశాల పట్ల అవగాహన కలిగిన వినోద్ సేవలు వినియోగించుకోవాలనే ఈ నియామకం చేపట్టినట్లు సీఎం చెప్పారు.

### కీలకమైన ఎంపిక.. మంత్రివర్గ విస్తరణకు మార్గం సుగమం

సీఎం కేసీఆర్‌కు వినోద్ అత్యంత సన్నిహితులు. పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌తో ఉన్నారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిచిన ఆయన లోక్‌సభాపక్ష ఉపనేతగా వ్యవహరించారు. దిల్లీలో తెరాసకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కీలకాంశాల సాధనలో ముఖ్యపాత్ర పోషించారు. సీఎం కేసీఆర్ శాసనసభ ముందస్తు ఎన్నికల వ్యూహాన్ని వినోద్ విజయవంతంగా అమలు చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో ఎంపీ డి.శ్రీనివాస్‌ను అనర్హత వేటు వేయించి, ఆ స్థానంలో వినోద్‌ను రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేసి, దిల్లీలో బాధ్యతలు అప్పగించాలని భావించారు. డీఎస్‌పై అనర్హత వేటుకు అవకాశాలు లభించలేదు. దీంతో ఒదశలో ఆయనను ఎమ్మెల్సీని చేసి.. మంత్రిమండలిలోకి తీసుకోవాలనే ప్రతిపాదన వచ్చింది. దీనికి సమీకరణాలు అనుమతించవనే ఉద్దేశంతో సీఎం చివరికి వినోద్‌ను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవిలోకి తీసుకున్నారు. వినోద్ నియామకంతో మంత్రిమండలి విస్తరణపై స్పష్టత వచ్చింది. దసరాకు విస్తరణ ఖాయంగా కనిపిస్తోంది.

### ప్రజలకు నేరుగా సేవ చేసుకునే అవకాశం: వినోద్‌కుమార్

తనను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునిగా నియమించడంపై వినోద్‌కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు నేరుగా సేవ చేసుకునే అదృష్టాన్ని తనకు కేసీఆర్ కల్పించారని, దానిని సద్వినియోగం చేసుకుంటానని చెప్పారు. సీఎం అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తానన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునిగా నియమితులైన వినోద్‌కుమార్‌కు తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

**నేపథ్యం**

వయస్సు: 60 సంవత్సరాలు
విద్యార్హత: బీఎస్సీ, ఎల్ఎల్‌బీ
స్వస్థలం: కరీంనగర్

సీపీఐ అనుబంధ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ కార్యకర్తగా వరంగల్‌లో విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించారు. తెరాస వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన ఆయన మూడుసార్లు ఎంపీగా గెలిచారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.

## ఒక్క రోజులోనే మ్యుటేషన్!

(మొదటి పేజీ తరువాయి)

పాసుపుస్తకంలో మారాలి. భూదస్త్రాల్లో మార్పునకు భూయజమాని తహసీల్దారుకు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఆయన భూమి వివరాలపై విచారణ చేయాలంటూ దిగువ రెవెన్యూ సిబ్బందిని ఆదేశిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ తతంగాన్ని పూర్తి చేసేందుకు కొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. మ్యుటేషన్ పూర్తి చేసేందుకు తహసీల్దారు క్షేత్రస్థాయి సిబ్బందిపై ఆధారపడుతున్న విధానాన్ని కొత్తచట్టంతో తొలగించాలనిభావిస్తున్నారు.

### ఇవీ ప్రస్తుత ప్రతిపాదనలు

- కొత్త చట్టంతో గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్ఓ) ప్రమేయం పూర్తిగా తగ్గనుంది.
- పట్టా భూములకు, అసైన్డ్, ఇతరత్రా ప్రభుత్వం నుంచి పొందిన భూములకు వేర్వేరుగా విధివిధానాలు ఉంటాయి.
- ఆన్‌లైన్(ధరణి)లో ఉన్న బయోమెట్రిక్ విధానంలో భూ దస్త్రాల నిర్వహణ కొనసాగుతోంది. ఈ వ్యవస్థతోనే పకడ్బందీగా మ్యుటేషన్లు పూర్తి చేయడానికి ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నారు.

**గ్రహం అనుగ్రహం**

17-8-2019 శనివారం

శ్రీ వికారి నామ సం॥రం॥ దక్షిణాయనం
వర్ష రుతువు; శ్రావణ మాసం; బహుళ పక్షం
విదియ: రా.8-00 నుంచి 9-00 తదుపరి తదియ
శతభిష నక్షత్రం: మ.12-45 తదుపరి పూర్వాభాద్ర
అమృత ఘడియలు: ఉ.శే. 6.33 వరకు
వర్జ్యం: రా. 7-50 నుంచి 9-37 వరకు
దుర్ముహూర్తం: ఉ.5-46 నుంచి 7-26 వరకు
రాహుకాలం: ఉ.9-00 నుంచి 10-30 వరకు
సూర్యోదయం: ఉ.5-46; సూర్యాస్తమయం: సా.6.22

**వాతావరణం**

| ప్రాంతం | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| ఖమ్మం | 39.0 | 25.0 |
| హన్మకొండ | 34.8 | 27.5 |
| రామగుండం | 33.4 | 26.4 |
| హైదరాబాద్ | 33.4 | 24.3 |
| మహబూబ్‌నగర్ | 32.5 | 24.0 |
| ఆదిలాబాద్ | 32.3 | 25.4 |
| సూర్యాపేట | 32.0 | 30.0 |

S.I. కానిస్టేబుల్
A.P.STATE 1st 255 Marks SK HUSSAIN PEERA HT.1050782 YSR KADAPA
T.S.STATE 1st 292 Marks R.NARSI REDDY HT.2801578 Khammam
2019 S.I. ఫలితాలలో A.P & T.S లలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో పాటు 350కు పైగా జాబ్స్. NEW BATCH 19-08-2019
HIP హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్
దిల్‌సుఖ్‌నగర్, Hyd. 9848262600

గురుకుల్ టీచర్స్ TET PAPER-I, II TS/AP EM/TM
TGT/PGT/PET..etc TET+DSC-SGT
TET క్వాలిఫై & గురుకుల ఉద్యోగం సాధించడం ఎలా?
FREE DEMO : 18-8-2019@10AM
Gurukul Paper-II & III స్పెషల్ బ్యాచ్‌లు @MONDAY
GROUPS-II, III, IV & VRO
బాసర ఇన్‌స్టిట్యూట్ 8686344155 7674883883

గురుకుల టీచర్స్ DSC TET TS AP Paper- I&II TM EM
TGT/PGT/PET/LIBRARIANS
S.I/కానిస్టేబుల్స్, RRB TM EM
GROUPS - I, II, III & IV
FREE DEMO: 18-08-2019 at 10.08 am
RAMAIAH COMPETITIVE COACHING CENTRE Opp: Konark Theatre Dilsukhnagar, Hyd Cell :8885555202 9246208422

SI & కానిస్టేబుల్స్
వర్రె సుధాకర్ సార్ ఆధ్వర్యంలో
T/M NEW BATCH : 19-08-2019@2PM
E/M NEW BATCH : 19-08-2019@8AM
Separate Batches for TM / EM
యూనిక్ స్టడీ సర్కిల్ DILSUKHNAGAR, HYD 9492459622 9059949607

TET P-I P-II + గురుకుల టీచర్స్ PGT TGT
TET P-I P-II + DSC (AP) TM/EM
SI & కానిస్టేబుల్ TM/EM
FREE DEMO 18/08/19 @10 A.M
SUNRISE INSTITUTE OF COMPETITIVE EXAMS Ground Floor, Beside DSNR Bus Depot, Dilsukhnagar, Hyd. 9912940483

ఈనాడు

## త్రివిక్రమావతారం!

కీలక రక్షణ రంగానికి సంబంధించి దేశ చరిత్రలోనే అతి పెద్ద సంస్కరణగా నిలిచిపోయే ముఖ్య నిర్ణయం ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ నోట వెలువడింది. సైన్యం, వైమానిక, నౌకా దళాల మధ్య మెరుగైన సమన్వయ సాధనను లక్షించి మూడు బలగాలకు ఉమ్మడిగా మహాదళపతి (చీఫ్ ఆఫ్ ద డిఫెన్స్- సీడీఎస్) పదవిని కొలువుతీర్చనుండటం ఎన్నో విధాల విశేష ప్రభావాన్వితం కానుంది. వాస్తవానికిది, రెండు దశాబ్దాలుగా మోక్షం దక్కక నిరీక్షిస్తున్న ప్రతిపాదన! పాకిస్థాన్ కుహకాన్ని మొగ్గ దశలోనే పసిగట్టి ఉంటే కార్గిల్ దుస్సాహసాన్ని సమర్థంగా, ఆట్టే నష్టం లేకుండా తిప్పికొట్టగలిగేవారమన్న విమర్శల నేపథ్యంలో నాటి వాజ్‌పేయీ సర్కారు- నిఘా లోటుపాట్లపై సమగ్ర అధ్యయనం నిర్వహింపజేసింది. అలా ఏర్పాటైన సుబ్రహ్మణ్యం కమిటీ ఐబీ (ఇంటెలిజెన్స్ బ్యూరో), 'రా' (రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్)ల నడుమ సమన్వయరాహిత్యమే ముప్పు తెచ్చిపెట్టిందంటూ చేసిన పలు దిద్దుబాటు సూచనల్లో సీడీఎస్ ఏర్పాటూ ఒకటి. ఆపై ఎల్‌కే అడ్వాణీ నేతృత్వంలోని మంత్రుల బృందం, దరిమిలా షెకాత్కర్ కమిటీ వంటివి అందుకు గట్టిగా ఓటేసినా విధానపరమైన చొరవ ఎండమావినే తలపించింది. జాతీయ భద్రతపై 2012లో నెలకొల్పిన నరేశ్ చంద్ర కార్యదళం సైనిక దళ కమిటీ (సీఓఎస్‌సీ)కి శాశ్వత ఛైర్మన్ నియామకాన్ని సిఫార్సు చేసింది. ప్రస్తుతం త్రివిధ దళపతుల్లో అందరికన్నా సీనియర్ని ఆ బృంద సారథిగా పరిగణిస్తున్నా, రక్షణ మంత్రిగా మనోహర్ పారికర్ లోగడ ఈసడించినట్లు- 'అది వట్టి అలంకారప్రాయ పదవి'. ఏళ్ల తరబడి దస్త్రాలకే పరిమితమైన సీడీఎస్ నియామకంలో అనుసరించదగ్గ విధివిధానాల్ని ఉన్నతస్థాయి సంఘం మూడు నెలల గడువులో క్రోడీకరించాక, తొలి మహాదళపతి పేరు ఖరారు కావాల్సిఉంది!

కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న భారత సైనికులకు ఘన నీరాజనాలు అర్పించిన సుబ్రహ్మణ్యం కమిటీ- ఐబీ, 'రా'ల అనర్థదాయక పంతాల్ని, సకాలంలో సరైన చర్య తీసుకోవడంలో 121(1) ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్ కమాండర్ వైఫల్యాన్ని సూటిగా తప్పుపట్టింది. వేరే మాటల్లో, వివిధ విభాగాల మధ్య విస్తృత సమాచార వారధి కొరవడ్డ పర్యవసానంగా జాతి మూల్యం చెల్లించాల్సి వచ్చింది. 1971 నాటి భారత్-పాక్ యుద్ధసమయానికి సైన్యాధిపతి శామ్ మానెక్‌షాతో నౌకాదళ, వాయుసేన అధిపతుల సన్నిహిత బంధం దేశానికి ఘనవిజయం సాధించిపెట్టింది. ఆ తరహా సమన్వయం లేకుండాపోయిన కార్గిల్ పోరులో తొలుత కంగుతిన్న భారత్- సైన్యం, వైమానిక దళం పటిష్ఠ జట్టుగా ఎదురుదాడి ఆరంభించాకనే పుంజుకొని పాక్ చొరబాటుదారుల్ని చావుదెబ్బ తీసింది. వారానికి రెండుసార్లు నిఘా విభాగాలు భద్రతాంశాలపై ప్రధానికి తాజా సమాచారం అందించాల్సి ఉన్నప్పటికీ 'పనుల ఒత్తిడి' కారణంగా ఆ కార్యక్రమం తరచూ రద్దవుతున్న యథార్థం అప్పట్లో బట్టబయలై నిశ్చేష్టపరచింది. ఇటువంటి కంతలన్నింటినీ పూడుస్తూ సమాచార లోపాలపై వేటువేస్తూ సీడీఎస్ పదవిని సృష్టించడంతోపాటు అమలుపరచాల్సిందిగా వాజ్‌పేయీ సర్కారుకు అరుణ్ సింగ్ కమిటీ చేసిన సిఫార్సులేవీ ఆచరణకు నోచుకోలేదు. దక్షిణ కొరియా, తైవాన్ల వంటి దేశాలతో పోల్చినా భారత బలగాల ఆయుధ సంపత్తి, యుద్ధ సన్నద్ధత ఆందోళనకరమని అంతర్జాతీయ అధ్యయనాలు తప్పుపట్టిన తరవాతా ఏళ్ల తరబడి అలసత్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. త్రివిధ దళాల పునరుత్తేజీకరణకై 99 సిఫార్సులందించిన షెకాత్కర్ కమిటీ వాటిమధ్య అర్థవంతమైన సంధానానికి ప్రత్యేకంగా 34 సూచనలు చేసింది. త్రివిధ దళాలకు పైయెత్తున కొత్తగా సమన్వయ బాధ్యతలు చేపట్టనున్న సీడీఎస్‌కు వాటి స్ఫూర్తి దారిదీపం కావాలి!

భూ, సముద్ర, గగన తలాల్లో శత్రుభీకర శక్తిగా దూసుకుపోవడానికి నిష్ఠగా పావులు కదుపుతున్న చైనా సమీకృత సంయుక్త కార్యకలాపాలు చేపట్టడానికి వీలుగా తన కమాండ్ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు చేపట్టింది. విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ సతీశ్ దువా మాటల్లో- 'దళాల శక్తిని గరిష్ఠ ప్రాతిపదికన సద్వినియోగపరచుకునేందుకు 66 దేశాలు సంయుక్త అధిపతిని నియమించుకున్నాయి'! సైనికదళ మాజీ అధిపతి జనరల్ బిక్రమ్ సింగ్, నౌకాదళ మాజీ సారథి అడ్మిరల్ అరుణ్ ప్రకాశ్ ప్రభృతులెందరో త్రివిధ దళాల్ని ఏక తాటిపై నడిపించాల్సిన ఆవశ్యకతపై బలమైన వాదనలు వినిపిస్తున్నారు. శత్రుపక్షాన్ని కకావికలం చేసేలా పరిస్థితులకు తగ్గట్లు బలగాల మోహరింపు, రేపటి అవసరాలకు దీటుగా ఆధునికీకరణ, శిక్షణ, ఉమ్మడి నిఘా, సంయుక్త దాడులు... వీటన్నింటికీ కేంద్రబిందువు కావాల్సిన సీడీఎస్- వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేంద్రానికి తలలో నాలుక కావాలని ప్రధానమంత్రి అభిలషిస్తున్నారు. 'భారతరత్న' వాజ్‌పేయీ వర్ధంతి సందర్భంగా నిన్న పోఖ్రాన్‌లో మాజీ ప్రధానికి నివాళులు అర్పిస్తూ కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాలుగా భారత్ తొలుత తాను అణ్వస్త్రం ప్రయోగించబోనన్న బాణీకి కట్టుబాటు చాటుతోంది. ఆ విధానాన్ని ఎప్పుడైనా మార్చుకునే స్వేచ్ఛ ఇండియాకు ఉందన్న రాజ్‌నాథ్ మాటల్లో దేశం ఏ క్షణాన ఎంతటి విపత్తుకైనా సిద్ధం కావాలన్న జాగ్రత్త ధ్వనిస్తోంది. అటువంటి పరిస్థితే ఉత్పన్నమైతే రక్షణపై మీనమేషాలు లెక్కించే వ్యవధి ఉండదు. ఆర్మీ, వైమానిక దళాల్లో ఏడేసి, నౌకాదళాన మూడు మొత్తం పదిహేడు సర్వీస్ కమాండ్లు కలిగిన భారత్‌ను శత్రువుపై ఏకోన్ముఖంగా కదం తొక్కించడానికి మెరుపువేగంతో స్పందించే నిర్ణయ కేంద్రం అవతరించాలి. ఆ పాత్ర పోషణలో సీడీఎస్ నెగ్గుకొచ్చేలా విధినిషేధాలు కూర్చి, అకుంఠిత దీక్షాదక్షుడికే ప్రాధాన్య పదవి అప్పగించినప్పుడే- దేశ రక్షణ వ్యవస్థ రాటుతేలుతుంది!




# విపత్తులను కాచుకొనే విత్తనాలేవీ?

పంటకు ప్రాణాధారం నీరు. సకాలంలో తగిన మోతాదులో నీరందించకపోతే అది దిగుబడుల్ని ప్రభావితం చేస్తుంది. బెట్ట పరిస్థితులు ఏర్పడినా, మొక్కల మొదళ్లలో నీరు ఉరకెత్తే స్థితి వచ్చినా, వరి వంటి పంటలు ఎక్కువ కాలం నీట మునిగిఉన్నా దిగుబడులు పడిపోతాయి. దేశంలోని ప్రధానమైన 15 వ్యవసాయ వాతావరణ మండలాల్లో పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. వైవిధ్యంగా ఉన్న వాతావరణ మండలాల ఆధారంగా అక్కడ పండించే పంటలను గుర్తించడంతోపాటు ఆయా ప్రాంతాల్లోని నేలల భౌతిక పరిస్థితులకు తగ్గ విత్తనాలను రూపొందించాల్సి ఉంటుంది. ఒక పంట ఎక్కడైనా పండించవచ్చు. కానీ వాటి అనుకూలతలకు భిన్నమైన పరిస్థితుల్లో పండిస్తే మాత్రం అత్యల్ప దిగుబడుల్ని ఇస్తుంది. ఉదాహరణకు ఆపిల్ పంట ఎక్కడైనా పండించవచ్చు. అత్యంత శీతల ప్రాంతాల్లోనే అది మంచి దిగుబడులు ఇస్తుంది. అందువల్లే వ్యవసాయ పరిశోధనలు స్థానిక పరిస్థితులకు (లొకేషన్ స్పెసిఫిక్) అనుగుణంగా జరగాల్సిన అవసరముంది. వాతావరణ పరిస్థితులకు తగ్గరీతిలో విత్తనాలు, సాగు పద్ధతులను రూపొందించాల్సి ఉంటుంది.

## ఆదుకునే కొత్త రకాలు

వరి పంట ఎక్కువ కాలం నీటి ముంపు తట్టుకోలేదు. పైరు చివరి కొనలతో సహా పూర్తిగా నీట మునిగితే ఆయా రకాలను బట్టి సుమారు మూడు నుంచి 12 రోజుల్లో అది చీకిపోతుంది. అప్పుడు దాన్ని తొలగించి మరో పంట విత్తుకోవడం మినహా మరో మార్గం ఉండకపోవచ్చు. అందువల్లే పంటలు నీట మునిగినా పాడవకుండా తట్టుకోగలిగే విత్తన రకాలు రైతులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరముంది. ఈ దిశగా 2006లో 'స్వర్ణ' వరి రకాన్ని ఉపయోగించి 'స్వర్ణ సబ్ 1' అనే కొత్త రకాన్ని ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. వరదల్లో వరిచేలు పూర్తిగా మునిగినా పైరు చీకి, కుళ్లిపోని ఈ రకం విత్తనాలను పెద్దయెత్తున ఉత్పత్తి చేసి కోస్తాంధ్ర రైతులకు అందిస్తామని అప్పట్లో వ్యవసాయశాఖ ప్రకటించింది. అయితే ఇది ఆశించిన ఫలితాలు అందించలేక విఫలమైంది. స్వర్ణసబ్ 1 రకం పైరు నాటిన 25 రోజుల్లోపే తట్టుకోగలుగుతుందని తరవాత క్షేత్రస్థాయి పరిశీలనల్లో నిరూపితమైంది. పిలక చేశాక పంట మునిగితే మాత్రం అది తట్టుకోలేకపోవడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ గోదావరి, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లోని కొంత భాగంలోని సుమారు మూడు లక్షల ఎకరాల్లో వరి పంటకు ముంపు సమస్య ఉంది. వరదల వల్ల పంట పూర్తిగా నీటమునిగితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న రకాల్లో కొన్ని మూడు రోజుల పాటు తట్టుకోగలవు. అయితే ఎం.టి.యు.-1064, 1140 వరి రకాలు మాత్రం పంట ఏ దశలో మునిగినా 12 రోజుల వరకు తట్టుకోగలవు. ప్రస్తుతం ముంపు అవకాశం ఉండే ప్రాంతాల్లో 1064 రకాన్ని అధికంగా రైతులు సాగు చేస్తున్నారు.

గోధుమ పంట శీతల ప్రాంతాల్లో బాగా పండుతుంది. అధిక వేడిని, కరవును తట్టుకోలేదు. బెట్ట పరిస్థితులు ఏర్పడిన సందర్భాల్లో పంటను కాపాడుకునేందుకు పరిశోధనలు సాగాలి. వాటిని తట్టుకునే వంగడాలను రైతులకు అందించాలి. భారీ వర్షాలు కురిసినప్పుడు ఆముదం, సోయా, పొద్దుతిరుగుడు, పత్తి వంటి పంటలకు మొక్కల మొదళ్ల దగ్గర నీరు నిలిస్తే వేరుకుళ్లతో ఆయా పంటలు దెబ్బతినే ప్రమాదముంది. ఆరబెట్టుకున్న మిరప అకాల వర్షాలకు తడిసి బూజు పడుతుంది. ఈ బూజు ద్వారా అఫ్లోటాక్సిన్ వృద్ధి చెంది నాణ్యతను దెబ్బతీస్తుంది. పంటల్లో తరచుగా తలెత్తే చీడపీడలను నివారించేందుకు రైతులు పెద్దయెత్తున ఖర్చు పెట్టాల్సి వస్తోంది. వీటిని నియంత్రించే పరిశోధనలు మందగించాయి. మేధాసంపత్తి కలిగిన శాస్త్రవేత్తలు ఉన్నా తగిన నిధులు కేటాయించడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోంది. పరిశోధనల లోపం కారణంగా కొన్ని పంటల ఉనికి ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మినుములో పల్లాకు తెగులు (ఎల్లో మొజాయిక్) కారణంగా కోస్తాంధ్రలో దీని సాగు విస్తీర్ణం 90 శాతం క్షీణించింది. కొబ్బరిలో ఇరియోఫిడ్‌నల్లి చేసే నష్టం అంతా ఇంతా కాదు. మొక్కజొన్నలో కత్తెర పురుగు, పత్తిలో గులాబి రంగు పురుగు విధ్వంసం సృష్టిస్తున్నాయి. గడచిన రెండు దశాబ్దాల్లో మంచి పంట పండిందని రైతులు సంతోషపడిన కాలం ఆరేళ్లయినా లేదంటే అన్నదాతల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

పలు రకాల ఉష్ణోగ్రతల్ని తట్టుకుని మంచి దిగుబడులు అందించే వంగడాల రూపకల్పన దిశగా అనేక దేశాలు ఇప్పటికే ముందడుగు వేశాయి. ముంపు, కరవును అధిగమించి దిగుబడులు అందించే వరి రకాలను చైనా, జపాన్ సాగు చేస్తున్నాయి. ఇవన్నీ నియంత్రిత ఉష్ణోగ్రతల వద్ద విజయ



పరిశోధనల్లో జాప్యంతో రైతాంగానికి నష్టం

వంతం అయ్యాయి. క్షేత్రస్థాయిలో ఆశించినంతగా ఫలితాలు అందించలేదనేది మన శాస్త్రవేత్తల వాదన. ఈ విషయంలో ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకేశారు. కరవును తట్టుకోగలిగే సోయాలోని జన్యువును తీసి, మొక్కజొన్న, వడ్ల గింజల్లో ప్రవేశపెట్టారు. కరవు ప్రాంత రైతులకు మేలు చేసేలా ఈ జన్యువును టీకాల రూపంలో ఇవ్వడం ద్వారా ఒక తరం వరకు విత్తనాలు పనిచేసే సాంకేతికతను వారు సాధించారు. మన దేశంలోనూ ఇలాంటి కృషి జరుగుతోందని కేంద్రం ఇటీవల ప్రకటించింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐకార్) ఆధ్వర్యంలో వ్యవసాయంలో వాతావరణ పరిస్థితుల్ని తట్టుకునేలా సృజనాత్మక ఆవిష్కరణలు చేసే జాతీయ ప్రాజెక్టు 'నిక్రా' కింద పలు పంటలపై ముమ్మరంగా పరిశోధనలు సాగుతున్నాయి. దీనిలో భాగంగా వరి, గోధుమ, మొక్కజొన్న, వేరుసెనగ, సెనగ, బంగాళదుంప, టమాటో వంటి పంటల్లో పలు వాతావరణ పరిస్థితులు తట్టుకునేలా సరికొత్త వంగడాలను రూపొందిస్తున్నారు. అధిక వేడి, కరవు పరిస్థితుల్ని తట్టుకునేలా గోధుమపైనా, ఎక్కువ కాలం వరద నీటిలో మునిగి ఉన్నా పాడవని వరి వంగడాలను, కరవు పరిస్థితుల్ని తట్టుకునే పప్పుధాన్యాల రకాలను, అధిక వేడి, నీరు నిలిచినా వేరుకుళ్లు రాకుండా తట్టుకునే టమాటో వంగడాలను తరచుగా విపత్తులకు గురయ్యే 151 జిల్లాల్లో అమలు చేయనున్నట్లు ఇటీవల కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ రాజ్యసభలో ప్రకటించారు.

'నిక్రా' ప్రాజెక్టులో భాగంగా స్వర్ణ వరి రకంపై మారుటేరులోనూ మూడేళ్లుగా పరిశోధనలు సాగుతున్నాయి. ముంపు, చౌడును తట్టుకోగలగడం, గాలులకు పడిపోకుండా వరి పంట నిలవగలదా అనే అంశాలపై ఈ పరిశోధనలు సాగుతున్నాయి. వీటి ఫలితాలు వెలుగు చూడాలంటే రెండేళ్లకు పైగా పట్టవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని పాలెంలో 'నిక్రా' కింద గ్రీన్‌హౌస్ వాయువులను తగ్గించడంపై, ఆముదం, మొక్కజొన్న, కంది పంటల్లో కరవును తట్టుకునే రకాలపైనా పరిశోధనలు జరుగుతున్నాయి. 'నిక్రా' ప్రాజెక్టు కింద కటక్, రాయపూర్, ఐఆర్ఏ న్యూదిల్లీ, కోయంబత్తూరు, బెంగళూరుల్లో, కేంద్రీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ (హైదరాబాద్)లో పరిశోధనలు సాగుతున్నాయి. ఐకార్ పరిధిలో గతంలోనూ ఇటువంటి ప్రయత్నాలు జరిగినా వరిలో 1064 వంటి కొన్ని రకాలను మాత్రమే రైతులకు అందించగలిగారు.

## అవగాహనతోనే ముందడుగు

ప్రకృతి విపత్తుల కారణంగా ఏటా భారీ నష్టం వాటిల్లుతున్నా వీటిని కనీస స్థాయికి పరిమితం చేసే దిశగా చర్యలు లోపిస్తున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా దాన్ని రైతులు ఉపయోగించుకునే స్థాయిలో లేకపోవడమే అసలు సమస్య. రైతులు సైతం అవగాహన లోపంతో వ్యవహరిస్తున్నతీరు వారికి నష్టాలు తెచ్చిపెడుతోంది. అదనులో వర్షాలు కురవనప్పుడు స్వల్పకాలంలో చేతికందే ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి. ఇందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖలు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక (కంటింజెన్సీ) గురించి జిల్లాలు, మండలాలవారీగా రైతులకు అవగాహన కల్పించాలి. ఈ విషయంలో వ్యవసాయ యంత్రాంగం వ్యవహరించే తీరు లోపభూయిష్ఠంగా ఉంది. రైతులు సైతం ఖరీఫ్ అదను దాటి నెలయినా వరిసాగుకే మొగ్గుచూపుతారు తప్ప- పంట విరామం తీసుకోరు. స్వల్పకాలిక రకాలనూ ఎంచుకోరు. అదనుతప్పి వేసే పంటల విషయంలో చీడపీడలు పెచ్చరిల్లే అవకాశాల వల్ల దిగుబడులు పడిపోతాయి. పైగా రబీ సీజన్ ఆలస్యమై రైతులు నష్టపోవాల్సి ఉంటుంది. ఈ విధంగా ఖరీఫ్‌సాగు ఆలస్యమైనప్పుడు ముందస్తు రబీ పంటల సాగుకు పూనుకోవాలి.

పంటకాలం గతి తప్పినప్పుడు పంటవేసి నష్టపోయేకన్నా అసలు వేయకపోవడమే మేలన్న సత్యాన్ని గ్రహించాలి. దేశంలో ఆయా వాతావరణ మండలాలవారీగా స్థానిక పరిస్థితులకు తగ్గ విత్తన రకాలపై విస్తృతంగా పరిశోధనలు సాగాల్సిన అవసరముంది. ఒక్కో కొత్త వంగడంపై పరిశోధన ఫలించి క్షేత్రస్థాయికి చేరాలంటే హీనపక్షం అయిదారేళ్లు పడుతుంది. వీటిని త్వరితంగా అందించాలంటే ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో వెలుగుచూస్తున్న నాణ్యమైన వంగడాలను వేగంగా క్షేత్రస్థాయిలో రైతులకు అందించే కృషి ముమ్మరం కావాలి. అన్ని రకాల పంటల్లోనూ కరవు, ముంపు తట్టుకునే మేలురకం విత్తనాలను రైతులకు అందివ్వాలి. దీనివల్ల కోట్ల టన్నుల వ్యవసాయోత్పత్తులు ఆదా కావడంతో పాటు పెరిగే జనాభాకు ఆహార భద్రత అందించగలం. అంతకుమించి నష్టశాతం తగ్గి ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగి రైతుల ఆదాయాలూ ఇనుమడించే అవకాశం ఉంది!

- అమిర్నేని హరికృష్ణ

# 'నయా భారత్' నిర్మాణం దిశగా...

స్వాతంత్ర్య ఉత్సవ శుభవేళ చరిత్రాత్మక ఎర్రకోట వేదిక నుంచి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం జాతికి సరికొత్త అజెండా నిర్దేశించింది. బంగారు భవిష్యత్తు దిశగా దేశానికి సముజ్జ్వల మార్గనిర్దేశం చేసింది. దేశాన్ని పట్టిపీడిస్తున్న మూల సమస్యలను ప్రజలకు వివరించి, వాటికి పరిష్కారాలు ఎరుకపరచి, నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించడంలో ప్రధాని నరేంద్ర మోదీ సమర్థత సాటిలేనిది. 2014లో ప్రధానిగా మొట్టమొదటి ప్రసంగంలోనే 'స్వచ్ఛభారత్' ఆవశ్యకతను ఆయన జాతి జనులకు విదితం చేశారు. ఆ నినాదాన్ని వినిపించిన అనంతరం అయిదేళ్ల కాలావధిలోనే ఆరోగ్యకర జీవనం, పరిశుభ్రత పట్ల దేశ ప్రజల్లో ఏ స్థాయిలో అవగాహన విస్తరించిందో అందరికీ తెలుసు. నిర్ణయాలు తీసుకోవడంతోపాటు, వాటిని అమలుపరచడంలో తమ ప్రభుత్వ సమర్థతను 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎర్రకోట ప్రసంగంలో ఆయన ప్రస్తావించారు. మలి దశలో అధికారం చేపట్టిన పది వారాల స్వల్ప వ్యవధిలోనే ముమ్మారు తలాక్‌ను రద్దు చేస్తూ చట్టం తేవడం; రైతులు, వ్యాపారుల సంక్షేమానికి అక్కరకొచ్చే రాయితీలను పెద్దయెత్తున ప్రకటించడం... వంటివాటి గురించి ఆయన ఘనంగా చెప్పుకొన్నారు. ఏడు దశాబ్దాలుగా అధికరణ-370 రూపంలో కశ్మీర్ చుట్టూ ఉన్న అడ్డుతెరను తొలగిస్తూ పార్లమెంటు వేదికగా చట్టం తేవడం, దానితోపాటే 35-ఏ అధికరణ మురిగిపోవడం వంటివి చరిత్రాత్మక నిర్ణయాలు!

ఈ అధికరణలు తొలగించి మోదీ తప్పు చేశారని విమర్శిస్తున్నవారు ఒక ప్రశ్నకు జవాబు చెప్పాల్సి ఉంది. ఆ అధికరణలను ఎవరూ కదిలించరాదని, వాటిని అలా శాశ్వతంగానే కొనసాగించాలని విమర్శకులు వాదిస్తున్నారు. నిజంగానే ఆ అధికరణలు శాశ్వతంగా ఉంచదగినవైతే- వాటిని తాత్కాలిక ప్రాతిపదికన ఎందుకు ఏర్పాటు చేశారు? ఆ అధికరణలను ఎప్పుడైనా తీసివేయడానికి అనుగుణమైన వెసులుబాట్లను వాటి రూపకర్తలే ఎందుకు ఉంచారు? ఏడు దశాబ్దాల కాలం నిజానికి చిన్నదేమీ కాదు. తాత్కాలిక ప్రాతిపదికన అమలులోకి వచ్చిన కొన్ని అధికరణలను ఏడు పదుల కాలం కొనసాగించడమే ఒక విశేషం. 'ఒక దేశం-ఒక రాజ్యాంగం' పేరిట కేంద్ర ప్రభుత్వం 'జమ్మూకశ్మీర్'లో తీసుకువచ్చిన మార్పులు పూర్తిగా తమ మంచికే అన్న విషయాన్ని అక్కడి ప్రజలు అర్థం చేసుకోవాల్సి ఉంది. దాన్ని కశ్మీరీలకు అర్థవంతంగా చెప్పి ఒప్పించడం ప్రస్తుతం ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సవాలు. 'ఏక్ భారత్- శ్రేష్ఠ్ భారత్' అంటూ సర్దార్ పటేల్ మహోన్నత నినాదం వినిపించి దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. నాటి నినాదం ఇప్పటికీ పూర్తి స్థాయిలో ఆచరణలోకి రాలేదన్నది చేదు నిజం. మోదీ ప్రభుత్వం ఆ దిశగా సరైన అడుగులే వేస్తోందని చెప్పక తప్పదు!

త్రివిధ దళాలను సమన్వయపరచి, సంఘటితం చేసేందుకు అనువుగా రక్షణ బలగాల అధిపతి (సీడీఎస్)ని నియమించాలన్న డిమాండు ఈనాటిది కాదు. దశాబ్దాలుగా అనేక నిపుణుల కమిటీలు సిఫార్సులు చేశాయి. అధికారస్వామ్యంలోని లుకలుకలు, ఇతర స్వార్థపూరిత



జాతికి ప్రధాని దిశానిర్దేశం

అవసరాలమేరకు ఆ డిమాండును ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు పక్కనపెడుతూ వచ్చాయి. మోదీ ప్రభుత్వ దృఢ సంకల్పం కారణంగా దశాబ్దాల కల నెరవేరింది. రక్షణ బలగాల అధిపతి పదవి సాకారమైంది. అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో సీడీఎస్ పదవి ఉంది. రక్షణ బలగాలకు సంబంధించిన వివిధ విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ, వాటిని మరింత బలోపేతంగా తీర్చిదిద్దుతూ 'సీడీఎస్' వ్యవస్థ అక్కడ బ్రహ్మాండంగా పనిచేస్తోంది. ఉమ్మడిగా ప్రణాళికలు రచించడం, వ్యూహాలు రూపొందించడం, శిక్షణ, సాయుధ సామగ్రిని సమకూర్చడం వంటివి ఆధునిక యుద్ధతంత్రంలో అవిభాజ్యాలు. ఎవరికి వారే యమునాతీరే అన్నట్లుగా ఏ విభాగానికి ఆ విభాగం ఒకదానితో మరొకటి సంబంధం లేదన్నట్లుగా పనిచేసుకుపోవడం పూర్తిగా పాతచింతకాయ పచ్చడి పద్ధతి. త్రివిధ దళాలను ఏకంచేసి- భూమి, ఆకాశం, జలాల్లో కళ్లు చెదిరే యుద్ధ పాటవంతో ప్రత్యర్థిని కకావికలం చేయడం నేటి సమరతంత్రం! ఈ క్రమంలో 'సీడీఎస్' ఏర్పాటు అత్యద్భుతమైన ముందడుగు అని చెప్పక తప్పదు.

జాతి అభివృద్ధి పథంలో కార్పొరేట్ వర్గానిది కీలక పాత్ర అన్న విషయాన్ని మోదీ నొక్కి చెప్పారు. వ్యాపార వర్గాలను అనుమానంగా చూడటం మన దేశంలో చాలా మందికి ఒక దురలవాటుగా ఉంది. సంపదను సృష్టించి, ఉపాధిని కల్పిస్తున్న వర్గంపట్ల ఆ తరహా వైఖరి క్షంతవ్యం కాదు. 'ఎవరైతే సంపదను సృష్టిస్తున్నారో... వారంతా భారతదేశపు ఆస్తి' అని సగర్వంగా ప్రకటించడం ద్వారా సంప్రదాయ మూఢ భావాలను తుత్తునీయలు చేసేందుకు మోదీ ప్రయత్నించారు. దేశంలోని వ్యాపార వర్గానికి భరోసా పలికిన మాటలవి. ఈ నేపథ్యంలో 'వ్యాపార వర్గాలకు స్నేహితుడి'గా ఆయనపై ముద్ర వేసేందుకు విపక్షాలు ప్రయత్నం చేసినా చేయవచ్చు. జాతి నిర్మాణంలో కీలక ధాతువులుగా ఉన్న వర్గాలకు సముచిత గౌరవం ఇవ్వడం ద్వారా ప్రధాని మోదీ నిజంగా గర్వించదగిన పనే చేశారనడంలో అనుమానం లేదు. మనదేశంలో సామ్యవాదం ముసుగులో రాజకీయ నాయకులు, వ్యాపార వర్గాల మధ్య చాలాకాలంపాటు రహస్య పొత్తు కొనసాగింది. ఆ రోజులకు కాలం చెల్లింది. సృజనాత్మక ఆలోచనలే పెట్టుబడిగా, పట్టుదలతో కృషి చేసి వ్యాపారవేత్తలుగా తమను తాము నిరూపించుకునేందుకు తగిన అవకాశాలున్న స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం మనం ప్రస్థానిస్తున్నాం. ఇండియాలోనూ బిల్ గేట్లు, మార్క్ జుకెర్‌బర్గ్‌లు ఉద్భవించడానికి తగిన నేపథ్యం నెలకొంటోంది. జాతి నిర్మాణంలో కార్పొరేట్ల పాత్రను గుర్తించి గౌరవించడమన్నది శ్లాఘనీయమైన పని. ప్రధాని తమ మీద ఉంచిన నమ్మకాన్ని, గౌరవాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ఈ దేశ కార్పొరేట్లపై ఉంది. స్వాతంత్ర్యోత్సవ ప్రసంగంలో నరేంద్ర మోదీ- ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌పైనా యుద్ధం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇంటింటికీ మంచినీటిని అందించడాన్ని ఒక ఉద్యమంగా తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ లక్ష్యాలు సాకారమైతే నిజంగా దేశానికి అంతకుమించి కావలసిందేముంది!

- వీరు.కె

## ఈనాడు లేఖలు

### పెద్దాసుపత్రుల పరిస్థితి మారదా?

పేదవారికి సుస్తీ చేస్తే పెద్దాసుపత్రులే దిక్కు. అసలే వర్షకాలం. తెలుగు రాష్ట్రాల్లో అనారోగ్య సమస్యలు ముసురుతున్నాయి. మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలతో పలువురు పేదలు ప్రభుత్వాస్పత్రుల వద్ద వరస కడుతున్నారు. చాలా ప్రాంతాల్లో ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రం వైద్యం అందించే స్థితిలో లేవు. వైద్యులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. మరోవైపు మందుల సరఫరా సక్రమంగా లేదు. కొన్నిచోట్ల వైద్యులు లేకపోవడంతో ఓపీలోనే గంటలకొద్దీ వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. పుండుమీద కారం రాసినట్లు వైద్యుల సమ్మె కూడా తోడై రోగులు సతమతమవుతున్నారు. కొన్ని ఆస్పత్రుల్లో రోగులను పరీక్షల కోసం ప్రైవేటు రోగ నిర్ధారణ కేంద్రాలకు పంపుతున్నారు. చిన్న రైతులు, కూలీలు అనారోగ్యం పాలైతే కనీసం రెండు, మూడు రోజులు ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలు పేదవారికి వైద్యసేవలందించడం తక్షణావసరంగా గుర్తించాలి.

- ఎద్దుల సుదర్శన్‌రెడ్డి, రాజేంద్రనగర్, హైదరాబాద్

### కశ్మీర్‌కు కొత్త వైభవం!

ఆసియా ఖండపు స్విట్జర్లాండ్‌గా పేరుగాంచిన కశ్మీర్‌కు మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని ఆశించవచ్చు. జమ్మూకశ్మీర్‌ను రెండు భాగాలుగా విభజించి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించడం, అధికరణ 370 నుంచి విముక్తి కల్పించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొంటాయని భారతీయుల్లో అత్యధికులు విశ్వసిస్తున్నారు. భారత ప్రధాని మోదీ త్వరలోనే కశ్మీర్‌లో తొలి పెట్టుబడుల సదస్సునూ నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు విషయాల్లో జాగ్రత్త వహించాలి. కశ్మీరీల అభిమానం చూరగొనడం, నిర్ణయాలపై వారి ఆమోదం పొందడం ముఖ్యం. మరోవైపు కశ్మీర్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి పేరుతో పర్యావరణానికి, కశ్మీర్ అందాలకు హాని కలిగించే కార్యక్రమాలను అడ్డుకోవాలి.

- కె.లహరి, జ్యోతినగర్, కరీంనగర్

## దృష్టికోణం

అందాన్ని కేవలం కళ్లకు కనిపించే ఒక భౌతికాంశంగానే భావిస్తారు. అది ఆత్మానుభూతికి చెందిన అలౌకిక విషయమంటారు తత్వజ్ఞులు. కంటికి అగుపడే అందం- ఒక ప్రతిబింబం మాత్రమే! అది మనసుకు సంతోషాన్నిస్తుంది. అనుభవానికి అందేది ఆత్మసౌందర్యం. అది బ్రహ్మానందంలో ఓలలాడిస్తుంది.

ఇంద్రియ గోచరమయ్యేవి (తెలిసేవి) కేవలం ప్రతులు! ప్రతులు అంటే, అసలైన దాని నకళ్లు అని. అవి అనేక రూపాల్లో ఉంటాయి. వాటికి మూలమైన మాతృక రూపం ఒకటే ఉంటుంది. ఒక 'నిజపత్రాన్ని' ఉపయోగించి- చిన్నది, పెద్దది, మధ్య రకమైనది... ఇలా రకరకాలైన నకళ్లను యంత్రం (జిరాక్స్) ద్వారా పొందవచ్చు. ఈ ప్రతిరూపాలన్నింటికీ మూలరూపమైన 'నిజం' మాత్రం ఒక్కటే!

అందమైన ప్రకృతి, గలగల పారే నదీమతల్లులు, అన్నం పెట్టే ఆకుపచ్చని పొలాలు, మనసును మైమరపించే పూదోటలు, ఆకాశాన విరిసే హరివిల్లులు, మిలమిల మెరిసే తారలు, పాలపుంతలు... ఇలా ఒకటేమిటి- జగత్తులో ప్రతీది పరమమైన దాని ప్రతిరూపాలే! ప్రతిబింబాలకే ఇంతటి అందం ఉంటే, వీటన్నింటికీ పునాదిగా ఉన్న సర్వాంతర్యామి ఇంకెంతటి అందంగా ఉండాలి?

సాగరం దాని ఉపరితల భాగమైన తరంగం- రెండూ వేరు వేరా? కానేకాదు. అవి రెండూ కలిసి ఒకే ఆవరణ. ప్రకృతిలో ఉన్నంతసేపు ఒకటిగానే ఉన్నది, మనిషి దగ్గరికి వచ్చేసరికి అది రెండుగా విడిపోయింది. ఇలా మాటల వల్ల, భాషచేత, ఆలోచన చేసే పనితో చీలిక అనివార్యమవుతుంది. ఇలా జరిగే తతంగమంతా మనసులో గూడుకట్టుకుని పోతుంది. బతుకు పయనంలో మాటల ఖజానాలు మనసు గదిలో నిండి పోతుంటాయి. ఆ తరవాత సాగే జీవనయానంలో... 'చీకటి' అనగానే 'వెలుగు' గుర్తుకొస్తుంది. 'దుఃఖం' అనగానే 'సుఖం' మదిలో మెదులుతుంది. అనారోగ్యానికి గురికాగానే ఆరోగ్యం ఎరుకలోకి వస్తుంది. 'అందం' అనే మాటే దానికి వ్యతిరేకమైన 'అందవికారాన్ని' స్ఫురణలోకి తెస్తుంది. అప్పుడు మనసు చేసే పనేమిటి? పోల్చడం మొదలు పెడుతుంది. ఒకదాన్ని బాగుందని, మరోదాన్ని బాగాలేదని అంటుంది. అందాన్నే ఆరాధించమని, దానికి భిన్నమైనదాన్ని అసహ్యించుకొమ్మని చెబుతుంది.



అంతర్యామి

ఆద్యంతాలు లేని విశ్వానికి సృష్టి (నామవాచకం) అని ఇంకో పేరు ఉంది. దాని నిండా ఉన్నది సర్వాంతర్యామి. అది పక్షపాత వైఖరి లేనిది. భేద భావాలు చూపనిది. సృష్టి (క్రియావాచకం) చేయడం దాని చేతిలో పని! అలాంటప్పుడు అందరిని, అన్నింటిని ఒకే తీరుగా పుట్టించవచ్చు కదా అని మనిషి ప్రశ్న. లోపమెవరిది? మనిషిదా, దేవుడిదా?

ఒక పాఠశాల ఆవరణలో ఎప్పుడో సున్నం వేసి ఉన్న ఒక పొడవాటి గోడపైన ఎరుపు, పసుపు రంగుల్ని అప్పుడే వేసి, అక్కడే ఉన్న విద్యార్థుల్ని అడిగారు ఒక మాస్టారు. 'ఈ గోడపైన ఎన్ని రంగులు ఉన్నాయి?' అని. విద్యార్థులంతా పోటీపడి చెప్పారు. 'అక్కడ ఉన్నవి రెండే రంగులు' అని. ప్రతి రోజూ చూస్తూనే ఉన్న గోడపైన తెలుపు సున్నం కూడా ఒక రంగేననే విషయాన్ని ఎరుక తప్పుతారు. గులాబీ, మల్లెలతో పోల్చి గడ్డిపువ్వు, గునగ పువ్వులకు అందమే లేదంటారు. దేని అందం దానిదే!

నేలపై ఉన్నప్పుడు ఎంతో పెద్దగా కనబడే విమానం, ఆకాశంలోకి వెళ్లాక చాలా చిన్నగా, ఒక పిట్టలా కనిపిస్తుంది. కారణం- మనిషి చూసే చూపులో మార్పు రావడం. అంతేగాని, విమానం ఎత్తుకు ఎగిరాక దానికదే చిన్నగా మారిందా? లేదే... దృష్టికోణంలో తేడా!

'తత్‌సత్' అంటే, ఉన్నది సత్యం. ఉండాలనుకున్నది కాదు. మనసులోంచి కామవికారాలు తొలగిపోయినప్పుడే ఉన్నదాన్ని చూడగలరు. అప్పుడు ఉన్న అందమే ఆవిష్కృతమవుతుంది. అదే అసలైన సౌందర్యం.

- మునిమడుగుల రాజారావు

## ఏడుగురు తెలుగు అభ్యర్థులకు ఐఏఎస్

- సర్వీసులు కేటాయించిన యూపీఎస్సీ
- ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి 31 మంది వరకు ఎంపిక

**ఈనాడు, హైదరాబాద్:** సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏడుగురు అభ్యర్థులకు యూపీఎస్సీ అధికారులు ఐఏఎస్ కేటాయించారు. మరో తొమ్మిది మందికి ఐపీఎస్, ఇద్దరికి ఐఎఫ్ఎస్ దక్కింది. మొత్తం మీద ఏపీ, తెలంగాణ నుంచి 31 మంది వరకు ఉన్నారు. దేశవ్యాప్తంగా 644 మందికి సర్వీసులు కేటాయించారు. వీరందరికీ ఈ నెల 26వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం, ముస్సోరిలో ప్రాథమిక శిక్షణ ప్రారంభమవుతుంది. ఇది డిసెంబరు 6వ తేదీ వరకు కొనసాగుతుంది. గతంలో నాలుగు చోట్ల శిక్షణ ఇచ్చేవారు. ఈ సారి రెండు ప్రదేశాలకు కుదించారు. అన్ని రకాల శిక్షణకు హైదరాబాద్ నగరం భారత్‌కు కేంద్రంగా మారుతోందని బ్రెయిన్ ట్రీ శిక్షణ సంస్థ సంచాలకుడు గోపాలకృష్ణ వ్యాఖ్యానించారు.

### ఐఏఎస్‌కు ఎంపికైన తెలుగు వారు

కర్నాటి వరుణ్‌రెడ్డి, అబ్దుల్ షాహిద్, సూర్యసాయి ప్రవీణ్‌చంద్, మల్లవరపు నవీన్, విష్ణుచరణ్, అశ్విజ, వైష్ణవి

## పౌరసత్వ వివాదంపై చెన్నమనేని అప్పీలు

**ఈనాడు, హైదరాబాద్:** భారత పౌరసత్వం వ్యవహారంలో అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం వెలువరించాలంటూ కేంద్రాన్ని ఆదేశిస్తూ గత నెల సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ శుక్రవారం హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. పౌరసత్వానికి సంబంధించి తాను తప్పుడు సమాచారం ఇచ్చానని సింగిల్ జడ్జి తప్పుగా పేర్కొన్నారన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వద్ద తనతోపాటు.. ఫిర్యాదు చేసిన ఆది శ్రీనివాస్ కూడా అభ్యంతరాలు చెప్పాలంటూ ఆదేశాలివ్వడం సరికాదన్నారు. ఆదిశ్రీనివాస్‌కు కేంద్ర ప్రభుత్వం వద్ద అభ్యంతరాలు చెప్పే అర్హత లేదన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం విచారించిందని, మళ్లీ వెనక్కి పంపడం వల్ల ఉపయోగంలేదన్నారు. ఈ అప్పీలుపై విచారణ ముగిసేదాకా సింగిల్ జడ్జి ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## హెచ్‌సీయూలో బహిరంగ సదస్సుకు అనుమతి నిరాకరణపై ఆందోళన.. విరమణ

**ఈనాడు, హైదరాబాద్:** 'భారత ప్రజాస్వామ్యం-వర్తమానం, భవిష్యత్తు' అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ)లో శుక్రవారం జరగాల్సిన ఆచార్య హరగోపాల్ ప్రసంగాన్ని అధికారులు అడ్డుకున్నారు. బహిరంగ సదస్సు నిర్వహణకు అనుమతి లేదని వారు తేల్చిచెప్పడంతో, విద్యార్థులు నిరసించారు. దీంతో వివాదం చెలరేగినా, అనంతర పరిణామాలతో పరిస్థితి సద్దుమణిగింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నార్త్ షాపింగ్ కాంప్లెక్సు వద్ద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ మాజీ ఆచార్యుడు హరగోపాల్‌ను ఆహ్వానించారు. అధికారులు అడ్డుపడటంతో విద్యార్థి నాయకులు పరిపాలన భవనం ఎదుట గుమికూడి ఆందోళన జరిపారు. సదస్సుకు ఆటంకం కలిగించడం సరికాదని, గతంలో 'ఆర్టికల్ 370'పై ఏర్పాటైన సభనూ అడ్డుకున్నారని నినాదాలు చేశారు. హరగోపాల్ ప్రసంగించాల్సిన సదస్సును శనివారం సాయంత్రం 4 గంటలకు అంబేడ్కర్ ఆడిటోరియంలో నిర్వహించేందుకు అధికారులు ఎట్టకేలకు అనుమతించడంతో, ఆందోళన విరమించారు. ఇందులో భారత విద్యార్థి సమాఖ్య వర్సిటీ విభాగం అధ్యక్షురాలు అనుపమ, ప్రధాన కార్యదర్శి అభిషేక్ నందన్, కేంద్ర కమిటీ సభ్యుడు జాన్ బషీర్, కులదీప్, ఆరిఫ్, సాయికుమార్ పాల్గొన్నారు.

## 18,776 మందికి ఐసెట్ సీట్ల కేటాయింపు

**ఈనాడు, హైదరాబాద్:** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్ మొదటి విడత కౌన్సెలింగ్ సీట్లను శుక్రవారం సాయంత్రం కేటాయించారు. కన్వీనర్ కోటా కింద మొత్తం 23,940 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటి కోసం 19,972 మంది వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోగా 18,776 మందికి సీట్లు దక్కాయి. ఇంకా 5,164 సీట్లు మిగిలిపోయాయి. సీట్లు పొందిన వారు ఈ నెల 21లోపు వెబ్‌సైట్ ద్వారా రుసుం చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ప్రవేశాల కన్వీనర్ నవీన్ మిత్తల్ తెలిపారు.

# పర్వతాన పోలీస్ కీర్తి!

ఈనాడు – హైదరాబాద్

**డా**క్టర్ తరుణ్‌జోషి.. హైదరాబాద్ పోలీసు విభాగంలోనివారికి సుపరిచితమైన పేరు.. ఎంబీబీఎస్, హౌస్‌సర్జన్ కూడా చేసి వైద్యుడైన ఆయన ఆ తర్వాత ఐపీఎస్ చేసి పోలీసు కొలువులో చేరారు. గతంలో రాచకొండ సంయుక్త కమిషనర్, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో మధ్యమండలం, దక్షిణమండలం డీసీపీగా, ఆదిలాబాద్ ఎస్పీగా, ఎల్బీనగర్ డీసీపీగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేక విభాగం సంయుక్త కమిషనర్‌గా పనిచేస్తున్నారు. పర్వతారోహణ ఆయనకున్న మరో అభిరుచి. ఈ అనుభవం కారణంగానే ఆరేళ్ల క్రితం ఉత్తరాఖండ్‌లో సంభవించిన వరదల్లో తెలుగువారిని రక్షించేందుకు బృందానికి నాయకుడిగా ప్రభుత్వం ఆయనను పంపింది. బద్రీనాథ్‌లో వరదల్లో చిక్కుకున్న ఎంతోమంది తెలుగువారిని ఆయన రక్షించారు.

ఇటీవలే ప్రపంచంలోనే ఎత్తైన మంచు పర్వతాల్లో ఒకటైన కార్‌స్టెన్జ్‌ను అధిరోహించారు. 4,884 మీటర్ల ఎత్తున్న ఈ పర్వత శిఖరాగ్రాన్ని మనదేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజు (భారత కాలమాన ప్రకారం) తెల్లవారుజామున 1.15 గంటలకు ఆయన చేరుకున్నారు. ఇండోనేసియాలోని పపువా ద్వీపంలో ఉంది ఈ పర్వతం. మంచు, రాళ్లతో కూడిన ఈ పర్వతాన్ని ఎక్కిన రెండో భారతీయుడిగా తరుణ్‌జోషి ఘనతను సాధించారు. బేస్‌క్యాంప్ వరకూ సులభంగా వెళ్లగలిగినా.. శిఖరాగ్రానికి చేరాలంటే ఇనుప తీగల ఆధారంగానే పైకి వెళ్లాలి. ఎవరెస్ట్, కాంచనగంగ, కిలిమంజారో వంటి ఎత్తైన మంచు పర్వతాలను అధిరోహించే పర్వతారోహకులు కూడా కార్‌స్టెన్జ్ శిఖరాగ్రం చేరుకునేందుకు చాలా శ్రమిస్తారు. ఎందుకంటే 300 మీటర్ల దూరంలో పర్వతం రెండు భాగాలుగా ఉంటుంది. పైకి చేరుకోవాలంటే రోప్‌వే ద్వారానే వెళ్లాలి. తీగపై నడుచుకుంటూ వెళ్లడం, లేదా చేతుల పట్టీలు తీగలకు అతికించుకుని వేలాడుతూ వెళ్లాలి.

### హృదయం ఉప్పొంగింది: డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్



"మంచు పర్వతాలు అధిరోహించడం పర్వతారోహకులకు ఎప్పటికీ సవాలే. శిఖరాగ్రాన్ని చేరుకుంటున్నప్పుడు ఒక్కో అడుగూ చాలా కష్టం అనిపిస్తుంది. ఎలాగైనా సరే అక్కడికి వెళ్లాలన్న పట్టుదలే ముందుకు సాగేలా చేస్తుంది. 9 రోజుల పాటు వర్షం కారణంగా అనేక ఆటంకాలు ఎదురైనా కార్‌స్టెన్జ్ పర్వతాన్ని అధిరోహిస్తున్నప్పుడు ఇదే భావన కలిగింది. ఈనెల 14 సాయంత్రం పర్వతాన్ని అధిరోహించడం ప్రారంభించాం. అర్ధరాత్రి సమయానికి శిఖరాగ్ర సమీపానికి వెళ్లాం. సరిగ్గా అదేరోజున మన దేశ స్వాతంత్ర్య దినోత్సవమన్న అనిర్వచనీయమైన భావన మనసంతా నిండింది. వెంటనే సంచిలోని జాతీయపతాకాన్ని చేతిలోకి తీసుకున్నా. ఆ పతాకంతోనే శిఖరాగ్రాన్ని చేరుకున్నా. అక్కడికి చేరుకున్న గర్వంతో హృదయం ఉప్పొంగింది. ఈ పర్వతాధిరోహణలో నాకు సహకరించిన కొత్వాల్ అంజనీకుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ దానకిశోర్‌కు కృతజ్ఞతలు."

### మంచు.. వర్షంతో ఇబ్బందులు..

ఈ పర్వతాన్ని ఎక్కేందుకు తొమ్మిదిమందితో కూడిన బృందం వేర్వేరు దేశాల నుంచి ఈనెల 3న ఇండోనేసియాకు చేరుకుంది. ఈ బృందంలో డాక్టర్ తరుణ్ జోషి ఒక్కరే భారతీయుడు. 4వ తేదీ సాయంత్రం పర్వతాన్ని అధిరోహించవచ్చని చెప్పారు. అంతలోనే భారీ వర్షం మొదలైంది. భారీగా కురిసిన మంచు మార్గాన్ని కప్పేసింది. దీంతో 9 రోజుల పాటు వీరి బృందం బేస్ క్యాంప్‌లోనే ఉండిపోయింది. నిపుణుల సూచనలతో 14వ తేదీ సాయంత్రం పర్వతారోహణ మొదలెట్టారు. ఏకబిగిన 14 గంటలపాటు పర్వతాన్ని ఎక్కిన తరుణ్ జోషి బృందం శిఖరాగ్రాన్ని చేరుకుంది. కొద్దిగంటలు శిఖరాగ్రంపై ఉన్న బృందం సభ్యులు విజయోత్సాహాన్ని సహచరులతో పంచుకున్నారు. అనంతరం అక్కడి నుంచి 8 గంటల్లో బేస్ క్యాంప్‌ను చేరుకున్నారు.



కార్‌స్టెన్జ్ పర్వతంపై తెలంగాణ పోలీస్ చిహ్నంతో జోషి

## నీటి విడుదలకు కృష్ణా బోర్డుకు తెలంగాణ వినతి

**ఈనాడు, హైదరాబాద్:** కృష్ణా బేసిన్‌లో సెప్టెంబరు ఆఖరు వరకు సాగు, తాగునీటి అవసరాలకు 50.5 టీఎంసీల నీటిని విడుదల చేస్తూ ఆదేశాలు జారీచేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ.. కృష్ణా నదీ యాజమాన్య బోర్డును కోరింది. ఇప్పటి వరకు 8.57 టీఎంసీల వినియోగం జరిగిందని, ఇవి కాకుండా 50.5 టీఎంసీలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. ఇందులో నాగార్జునసాగర్ ఎడమకాలువకు 25 టీఎంసీలు, ఎ.ఎం.ఆర్.పి.కి 10 టీఎంసీలు, కల్వకుర్తికి 11.5 టీఎంసీలతోపాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, మిషన్ భగీరథకు కూడా కేటాయించాలని కోరింది.

## పులికాట్‌లో పడవ బోల్తా

**ఇరకం(తడ), న్యూస్‌టుడే:** పులికాట్ సరస్సులో ఘోర ప్రమాదం తప్పింది. సరస్సు మధ్యలో ఉన్న ఇరకం దీవి నుంచి మహిళా కార్మికులతో బీవీపాళెం రేవుకు వస్తున్న పడవ శుక్రవారం నీటిలో బోల్తా పడింది. నెల్లూరు జిల్లా తడ మండల పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో పడవ సామర్థ్యానికి మించి ఇద్దరు చిన్నారులు సహా దాదాపు 40 మంది వరకు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. కొందరు పడవ కింద చిక్కుకుపోగా మరికొందరు పక్కన పడిపోయారు. మరో పడవలో వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# నీటిని తక్కువ చేసి చూపిస్తున్నారు

- 'పోతిరెడ్డిపాడు' ద్వారా తీసుకునే నీటి తనిఖీకి అనుమతించడం లేదు
- కృష్ణానదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ఫిర్యాదు

**ఈనాడు హైదరాబాద్:** శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా మళ్లించే నీటిని తక్కువ చేసి చూపిస్తున్నారని, తనిఖీకి అనుమతించడం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ కృష్ణానదీ యాజమాన్య బోర్డుకు ఫిర్యాదు చేసింది. మూడు రోజులు పరిశీలిస్తే వ్యత్యాసం చాలా ఉందని, నాలుగో రోజు పరిశీలించడానికి అనుమతించలేదని పేర్కొంది. మరోవైపు పోతిరెడ్డిపాడు నుంచి పూర్తి సామర్థ్యం మేరకు 44 వేల క్యూసెక్కుల నీటిని తీసుకున్నట్లు శుక్రవారం సంబంధిత ఇంజినీర్లు అధికారికంగా నివేదించారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ గేట్ల సంఖ్యను పెంచుతూ కొత్త రెగ్యులేటర్ నిర్మించడం, శ్రీశైలం కుడిగట్టుకాలువను పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి బనకచెర్ల రెగ్యులేటర్ వరకు 44వేల క్యూసెక్కుల ప్రవాహానికి తగ్గట్లుగా సామర్థ్యం పెంచిన విషయం తెలిసిందే. ఆగస్టు ఆరంభంలో శ్రీశైలానికి వరద మొదలైన తర్వాత పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి క్రమంగా నీటి విడుదలను పెంచారు. అయితే విడుదల చేసిన నీటికి, చెబుతున్న లెక్కకు మధ్య తేడా ఉందని తెలంగాణ.. కృష్ణానదీ యాజమాన్యబోర్డుకు ఫిర్యాదు చేసింది. ఉమ్మడి పర్యవేక్షణకు వెళ్తే తనిఖీ చేయకుండా అడ్డుకుంటున్నారని ఈ నెల తొమ్మిదిన జరిగిన బోర్డు సమావేశంలో ఫిర్యాదు చేసింది. ఈ సమావేశం తర్వాత 10, 11, 12వ తేదీల్లో బోర్డు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్లు సంయుక్తంగా పరిశీలించినట్లు తాజాగా బోర్డుకు రాసిన లేఖలో పేర్కొంది. మూడు రోజుల్లో రోజుకు 28వేల క్యూసెక్కుల చొప్పున 84వేల క్యూసెక్కులు విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్లు నివేదించారని, అయితే దిగువన మూడో కిలోమీటర్ వద్ద 1,05,825 క్యూసెక్కులు, 12.265 కి.మీ వద్ద 1,02,734 క్యూసెక్కులు, టెలిమెట్రీ ద్వారా 1,07,005 క్యూసెక్కులు రికార్డయ్యిందని, 13వ తేదీ మళ్లీ తమను పరిశీలించడానికి అనుమతించలేదని బోర్డు దృష్టికి తెచ్చింది. ఈ మేరకు తెలంగాణ ఇ.ఎన్.సి. మురళీధర్ బుధవారం బోర్డుకు లేఖరాశారు. శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో 44వేల క్యూసెక్కుల నీటిని తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్లు నివేదించారు. ఒకవైపు లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వెళ్తుండగా, ఇంకోవైపు పోతిరెడ్డిపాడు నీటిపై వివాదం నెలకొనడం చర్చనీయాంశంగా మారింది.

## 'కాళేశ్వరం'తో జీవన ప్రమాణాలు మెరుగు: రాజీవ్‌శర్మ

**ధర్మారం, న్యూస్‌టుడే:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజీవ్‌శర్మ అన్నారు. పెద్దపల్లి జిల్లా నంది మేడారంలోని కాళేశ్వరం ఆరో ప్యాకేజీ పంప్‌హౌస్‌ను శుక్రవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. కోట్లాది ప్రజల అవసరాలు తీర్చే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రుణం సమకూర్చినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్ పట్టుదలతోపాటు ఇంజినీరింగ్ అధికారుల చిత్తశుద్ధి, పనులు చేపట్టిన ఏజెన్సీల నిబద్ధతతో తక్కువ కాలంలో పూర్తి చేయగలిగారని కొనియాడారు. ప్రాజెక్టు వివరాలను ఈఎన్‌సీలు నల్ల వెంకటేశ్వర్లు, హరిరామ్, ఈఈ నూనె శ్రీధర్, ఏఈ ఉపేందర్ వివరించారు. డెలివరీ సిస్టర్న్ వద్ద రెండు పంపుల ద్వారా భారీగా వెలికి వస్తున్న జలాలను చూశారు. అంతకుముందు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు.

### నేడు తుంగభద్ర బోర్డు సమావేశం

**ఈనాడు, హైదరాబాద్:** తుంగభద్ర నదీ యాజమాన్య బోర్డు శనివారం బెంగళూరులో సమావేశం కానుంది. బోర్డులో కర్ణాటక, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు భాగస్వాములుగా ఉన్నాయి. తుంగభద్ర ప్రాజెక్టులో పూడిక చేరికతో నీటి నిల్వ తగ్గిపోవడం, కొత్త జలాశయం నిర్మాణం గురించి కర్ణాటక రాష్ట్రం చేస్తున్న ప్రతిపాదన, ఇతర అంశాలు చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# రోజుకు అరవై టీఎంసీలు

- శ్రీశైలం, సాగర్, పులిచింతల నుంచి ప్రవాహం

**ఈనాడు, హైదరాబాద్:** రెండు రోజులుగా శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి సగటున రోజుకు అరవై టీఎంసీల నీరు దిగువకు వెళ్లింది. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు 12 గంటల వ్యవధిలో శ్రీశైలం నుంచి 32.80 టీఎంసీలు.. మొత్తంగా ఒక్కరోజులో 60 టీఎంసీలకు పైగా నీటిని దిగువకు విడుదల చేశారు. నాగార్జునసాగర్ నుంచి 32.04 టీఎంసీలు, పులిచింతల నుంచి 33.56 టీఎంసీలు 12 గంటల వ్యవధిలో కిందికి వదిలారు. తుంగభద్ర, కృష్ణా నదుల నుంచి శ్రీశైలానికి ఎనిమిది లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దిగువకు కూడా అంతే స్థాయిలో వదులుతున్నారు. సాగర్ నుంచి దిగువకు ఏడు లక్షలు, పులిచింతల నుంచి ఏడున్నర లక్షల క్యూసెక్కుల ప్రవాహం దిగువకు వెళ్తోంది. ధవళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం తగ్గిపోయింది.

### నీటమునిగిన పత్తి పంట

**ఈనాడు, నల్గొండ:** కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో వరద నిలకడగా కొనసాగుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకున్న 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని వదులుతున్నారు. పులిచింతల బ్యాక్ వాటర్ పెరగడంతో సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యపహాడ్ వద్ద మూసీ నదిపై ఉన్న వంతెన నీట మునిగింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ పెరగడంతో నల్గొండ జిల్లా చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని పెద్దమునిగల్, చిన్న మునిగల్, వైజాగ్ కాలనీ, కాచరాజుపల్లి గ్రామాల్లో వేలాది ఎకరాల్లో పత్తి పంట నీట మునిగింది. మరోవైపు పులిచింతల ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌వల్ల నీట మునిగిన పొలాలను సూర్యాపేట జిల్లా కలెక్టరు అమయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ప్రసిద్ధ మట్టపల్లి క్షేత్రంలోకి దాదాపు అయిదు అడుగుల మేర నీరు చేరింది. ఉత్సవమూర్తులను పక్కనే ఉన్న యజ్ఞశాలకు తరలించి అర్చకులు స్వామి వారికి కైంకర్యాలను నిర్వహిస్తున్నారు.



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యపహాడ్ గ్రామ శివారులోని మూసీనది వంతెనపైకి చేరిన కృష్ణానది వరద నీరు

**కృష్ణా గోదావరి బేసిన్లలోని ప్రాజెక్టుల్లో శుక్రవారం నాటి నీటి నిల్వలు, ప్రవాహాల వివరాలు..**

| ప్రాజెక్టు పేరు | పూర్తిస్థాయి నీటినిల్వ (టీఎంసీల్లో) | ప్రస్తుత నీటినిల్వ (టీఎంసీల్లో) | వస్తున్న ప్రవాహం (క్యూసెక్కుల్లో) | దిగువకు విడుదల (క్యూసెక్కుల్లో) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 103.87 | 4,50,000 | 4,50,000 |
| నారాయణపూర్ | 37.64 | 26.35 | 5,80,000 | 4,62,400 |
| జూరాల | 9.66 | 7.21 | 6,85,000 | 6,67,206 |
| తుంగభద్ర | 100.86 | 100.32 | 63,893 | 41,640 |
| శ్రీశైలం | 215.81 | 196.56 | 8,05,100 | 8,18,797 |
| నాగార్జునసాగర్ | 312.05 | 299.45 | 6,32,447 | 7,12,586 |
| పులిచింతల | 45.77 | 37.68 | 6,77,652 | 7,52,920 |
| ప్రకాశం బ్యారేజీ | 3.07 | 3.80 | 4,87,638 | 4,70,041 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| సింగూరు | 29.91 | 0.46 | 00 | 20 |
| నిజాంసాగర్ | 17.80 | 0.14 | -- | 10 |
| శ్రీరామసాగర్ | 90.31 | 17.18 | 00 | 389 |
| కడెం | 7.60 | 6.86 | 1127 | 818 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 19.59 | 00 | 00 |
| ధవళేశ్వరం బ్యారేజీ | 2.93 | 2.78 | 3,75,664 | 3,63,929 |

# నౌహీరా షేక్ ఆస్తుల జప్తు

రూ.277.29 కోట్ల స్థిర..

రూ.22.69 కోట్ల చరాస్తులు

**ఈనాడు, హైదరాబాద్:** అధిక వడ్డీ ఆశచూపి ప్రజలనెత్తిన టోపీ పెట్టిన హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపకురాలు నౌహీరా షేక్‌కు చెందిన రూ.299.99 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు జప్తు చేశారు. తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, దిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రూ.277.29 కోట్ల విలువైన 96 స్థిరాస్తులు, రూ.22.69 కోట్ల చరాస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ మేరకు ఈడీ శుక్రవారం ఓ ప్రకటన జారీ చేసింది. సంవత్సరానికి 36 శాతం వడ్డీ చెల్లిస్తానని చెబుతూ నౌహీరా షేక్. . హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ పేరుతో వ్యాపారం మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఆమె దేశవ్యాప్తంగా మొత్తం 1,72,00 మంది ఖాతాదారుల నుంచి రూ.5,600 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు నిర్ధారించారు. డిపాజిట్ల వసూలులో ఎలాంటి నిబంధనలు పాటించలేదు. ఇలా వసూలైన డబ్బును తనతోపాటు తన బంధువుల ఖాతాల్లోకి మళ్లించిన నౌహీరా.. పెద్దఎత్తున స్థిర, చరాస్తులు కూడబెట్టుకుంది. వీటిని మళ్లీ డొల్ల కంపెనీల్లోకి మళ్లించి డబ్బు కొల్లగొట్టింది. దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు హైదరాబాద్ సీసీఎస్‌తోపాటు అనేక చోట్ల నౌహీరా షేక్, ఆమె సంస్థలపై కేసులు నమోదయ్యాయి. సీసీఎస్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి నౌహీరా అస్తులను జప్తు చేసింది.



బాలింతను స్ట్రెచర్‌పై ఎదర్రేవు వాగు దాటిస్తున్న 108 సిబ్బంది, కుటుంబ సభ్యులు

## వైద్యం అందాలంటే వాగు దాటాల్సిందే!

**గుండాల, న్యూస్‌టుడే:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీలో ప్రసవం, ప్రసవానంతర చికిత్స కోసం గిరిజన మహిళలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. గుండాల మండలంలో ఓ బాలింతను ఆరోగ్య కేంద్రానికి చేర్చేందుకు కుటుంబసభ్యులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దేవళ్లగూడెం గ్రామానికి చెందిన పాయం ఉషారాణి శుక్రవారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు సంజీవని వాహనానికి సమాచారం అందించారు. దేవళ్లగూడెం వెళ్లాలంటే కన్నాయిగూడెం సమీపంలోని మల్లన్నవాగు, లింగగూడెం సమీపంలోని ఎదర్రేవు వాగును దాటాల్సి ఉంటుంది. రెండుచోట్లా వాగులు ప్రవహిస్తుండటంతో 108 వాహనం వెళ్లే పరిస్థితి లేదు. అదృష్టవశాత్తు ఉషారాణి ఇంటి వద్దనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవానంతరం తల్లి, బిడ్డలకు చికిత్స అందించడానికి వారిని ఆటోలో ఎదర్రేవు వాగు వద్దకు తరలించారు. 108 సిబ్బంది.. కుటుంబ సభ్యుల సాయంతో స్ట్రెచర్‌పై బాలింతను ఇవతలి ఒడ్డుకు చేర్చి వాహనంలో గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

## రైల్వే స్టేషన్లలో భద్రతను పెంచండి

### ద.మ.రైల్వే జీఎంకు సూచించిన రైల్వే ప్రయాణికుల సదుపాయాల కమిటీ

**ఈనాడు, హైదరాబాద్:** రైల్వే స్టేషన్లలో భద్రతను పెంచాలని రైల్వే బోర్డుకు చెందిన ప్రయాణికుల సదుపాయల కమిటీ(పాసింజర్ ఎమినిటీస్ కమిటీ -పీఏసీ) దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యకు సూచించింది. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వే స్టేషన్లలో పార్సిల్ సేవల్లో తనిఖీలు లేకుండా వచ్చిన వాటిని వచ్చినట్లే పంపించేస్తున్నారని కమిటీ ప్రతినిధులు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. పీఏసీ ఛైర్మన్ పీకే కృష్ణదాస్ నేతృత్వంలో సభ్యులు జి.ప్రేమేందర్‌రెడ్డి, సి.రవీంద్రన్, కె.విజయలక్ష్మి శుక్రవారం సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లను సందర్శించారు. ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించిన అనంతరం వారు జీఎంతో సమావేశమయ్యారు. పార్సిల్ సేవల దగ్గర స్కానర్లను ఏర్పాటుచేయాలని, చంటి పిల్లలకు తల్లులు పాలిచ్చేందుకు వీలుగా హైదరాబాద్ స్టేషన్లో ప్రత్యేక గదిని కేటాయించాలని సూచించారు. స్టేషన్లలో మహిళా పోలీసుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక దృష్టి పెట్టిన స్వచ్ఛభారత్‌కు ద.మ.రై. ఇస్తున్న ప్రాధాన్యతను కమిటీ సభ్యులు అభినందించారు. ఎల్ఈడీ విద్యుత్ దీపాలు వినియోగించడంతో ఏటా రూ.7 కోట్లను ఆదా చేస్తున్నామని ద.మ.రైల్వే జీఎం గజానన్ మాల్య.. కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ద.మ.రైల్వే పరిధిలో అమలవుతున్న అభివృద్ధి పనులను, ప్రయాణికులకు అందుతున్న సేవలను ఆయన వివరించారు.

# రివాల్వర్‌తో కాల్చుకుని ఐదుగురి ఆత్మహత్య

**చామరాజనగర, న్యూస్‌టుడే:** ఆధునిక కాలంలో ప్రతి చిన్న సమస్యనూ పెద్దదిగా ఊహించుకోవడం..తల్లడిల్లడం పరిపాటిగా మారుతోంది. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సైతం.. సమస్యల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడటం సాధారణ విషయంగా మారిపోతోంది. ఆర్థిక సమస్యల కారణంగా రివాల్వర్‌తో కాల్చుకుని ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాద ఘటన కర్ణాటకలోని చామరాజనగర జిల్లా గుండ్లుపేట పట్టణ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతులను మైసూరుకు చెందిన ఓంప్రకాశ్ (38), భార్య నిఖిత (28), కుమారుడు ఆర్యకృష్ణ (4), తల్లి హేమలత (60), తండ్రి నాగరాజు భట్టాచార్య (65)గా గుర్తించారు. ఆర్థికంగా కుంగిపోవడమే ఆత్మహత్యలకు కారణమని తెలిసింది. పోలీసులు, స్నేహితులు తెలిపిన ప్రకారం.. ఓంప్రకాశ్ మైసూరులో డాటాబేస్ సంస్థను, యానిమేషన్ కేంద్రాన్ని నిర్వహించేవారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మూడు రోజుల క్రితం మైసూరు నుంచి గుండ్లుపేటకు చేరుకున్నారు. స్నేహితుడి ఫాంహౌస్‌లో బసచేశారు. గురువారం రాత్రి వీరంతా గుండ్లుపేట పట్టణానికి చేరుకుని ఓ లాడ్జ్‌లో గదిని అద్దెకు తీసుకున్నారు. తమ వెంట వచ్చిన మరో ఇద్దరిని వెనక్కు పంపారు. అర్ధరాత్రి తరువాత స్నేహితులకు ఫోన్‌చేసి జీవితంపై విరక్తి చెందడం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఓంప్రకాశ్ చెప్పారు. ఆ సమాచారంతోనే పోలీసులు రంగంలోకి దిగారు. అప్పటికే.. పట్టణ శివార్లలోని ఓ పొలం వద్ద రివాల్వర్‌తో కాల్చుకున్నారని గుర్తించారు. ఈ ఐదుగురిలోనే ఒకరు నలుగురినీ కాల్చి..చివరిగా ఆ వ్యక్తీ ఆత్మహత్య చేసుకుని ఉంటారని దర్యాప్తు అధికారులు గుర్తించారు.



## నల్లమలలో మూషిక జింక

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో నల్లమల అడవుల్లో పచ్చటి చెట్లు, పచ్చికతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. దీంతో జంతువుల సందడి కూడా పెరిగింది. కర్నూలు జిల్లాలోని రుద్రవరం నల్లమల అటవీ రేంజ్ పరిధిలో అడవి కోడి, అడవి పిల్లితో పాటు అత్యంత అరుదైన మూషిక జింక (మౌస్ డీర్)లను అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో గుర్తించారు.

– న్యూస్‌టుడే, రుద్రవరం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు తెచ్చుకోండి. పోలవరం ప్రాజెక్టు టెండర్లు రద్దు చేసి, మళ్లీ టెండర్లు పిలవాల్సిన అవసరంగానీ, అలా చేయాలన్న ఆలోచనకు బలమైన ప్రాతిపదికగానీ లేదన్న అభిప్రాయం ఆ సమావేశంలో వ్యక్తమైంది. రీటెండరింగ్ వల్ల ప్రాజెక్టు జాప్యమవడంతో పాటు, ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టు సకాలంలో పూర్తవకపోతే ప్రయోజనాలు అందడమూ ఆలస్యమవుతుంది. అది సామాజిక-ఆర్థిక పరంగా ప్రతికూల ప్రభావం చూపుతుంది" అని పేర్కొన్నారు. ఆ సమావేశం మినిట్స్‌తో పాటు, ఆ అంశంపై నివేదిక రూపొందించే పని తుది దశలో ఉంది. దాన్ని త్వరలోనే మా మంత్రిత్వశాఖకు పంపిస్తాం. మీకు కూడా అందజేస్తాం" అని ఆయన తెలిపారు.

## రీ టెండర్లు ఆపండి

*మూడు రోజుల వ్యవధిలో లేఖ..!*

పోలవరం పనులపై రీటెండరింగ్‌కి వెళ్లాలన్న నిర్ణయంపై ఈ నెల 13న హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పీపీఏ ఆందోళన వ్యక్తంచేసింది. మళ్లీ టెండర్లు పిలిచి వేరే సంస్థకు పనులు అప్పగిస్తే ఖర్చు పెరగడం, ప్రాజెక్టులో జాప్యం జరగడంతో పాటు ఇతర సమస్యలూ తలెత్తుతాయని తెలిపింది. ఖర్చు పెరిగితే ఆ భారాన్ని కేంద్రం భరించబోదనీ స్పష్టం చేసింది. ఆ నిర్ణయం వల్ల తలెత్తే లాభనష్టాల్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇప్పుడు పనులు చేస్తున్న సంస్థను కాదని, మరో సంస్థకు పనులు అప్పగిస్తే సాంకేతిక నైపుణ్యం, డిజైన్ల పరంగా సమన్వయం ఎలా సాధ్యపడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, ఇంజినీర్లను ప్రశ్నించింది. ఇప్పుడు మళ్లీ లేఖ రాసింది.

*సెప్టెంబరు 15కల్లా టెండరు ప్రక్రియ పూర్తిచేస్తాం*

రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ శుక్రవారం మాట్లాడుతూ.. రివర్స్ టెండరింగ్ ప్రక్రియను శనివారం ప్రారంభించి సెప్టెంబరు 15కి పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నెల 13న పీపీఏ చేసిన వ్యాఖ్యల్ని ఆయన ప్రస్తావిస్తూ... "అది మా గురించి కాదు. జగన్ ప్రభుత్వ సామర్థ్యం తెలియక.... గత తెదేపా ప్రభుత్వ పనితీరుని దృష్టిలో ఉంచుకుని అథారిటీ ఆ వ్యాఖ్యలు చేసినట్లు అనిపిస్తోంది" అని వ్యాఖ్యానించారు.

# రహస్య సంప్రదింపులు

## కశ్మీర్‌పై భద్రతామండలిలో ఇష్టాగోష్ఠి

**ఐరాస/ఇస్లామాబాద్/దిల్లీ:** జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంపై శుక్రవారం ఐక్యరాజ్యసమితి (ఐరాస) భద్రతా మండలి అసాధారణ రీతిలో రహస్య సంప్రదింపులు జరిపింది. పాకిస్థాన్ సర్వకాల మిత్రదేశమైన చైనా ఇచ్చిన లేఖ ఆధారంగా ఈ భేటీ జరిగింది. ఇలాంటి రహస్య సమావేశంలో సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఇష్టాగోష్ఠి చర్చలుగా పరిగణిస్తారు. అందువల్ల దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడదు. భద్రతా మండలి అత్యవసర సమావేశం జరపాలని పాక్ కోరగా, చివరకు ఇష్టాగోష్ఠి భేటీకి పరిమితం కావడం ఆ దేశానికి ఎదురుదెబ్బేనని దౌత్య వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

భద్రతా మండలిలో 'భారత్- పాకిస్థాన్ సమస్య' అన్న పేరున కశ్మీర్‌పై 1965లో చివరిసారిగా చర్చ జరిగింది. అధికారికంగా జరిగిన ఆ చర్చలో మండలి సభ్యులంతా పాల్గొన్నారు. ప్రస్తుతం కేవలం సంప్రదింపులకే పరిమితం కాగా, అవీ రహస్యంగా జరగడం గమనార్హం. భద్రతా మండలి అధికారిక సమావేశాలు సాధారణంగా మండలి ఛాంబర్‌లోని గుర్రపు డెక్క ఆకారంలో ఉండే టేబుల్ వద్ద జరుగుతాయి. ప్రస్తుతం సంప్రదింపుల గదిలో నిర్వహించారు. 5 శాశ్వత, 10 తాత్కాలిక సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు హాజరైన అనంతరం గది తలుపులు మూసివేశారు. భారత కాలమానం ప్రకారం రాత్రి 7.30 గంటలకు సమావేశం ప్రారంభమయింది. భారత్, పాక్ ప్రతినిధులకు ఇందులో అవకాశం కల్పించలేదు. తమ ప్రతినిధి పాల్గొనడానికి అవకాశం ఇవ్వాలన్న పాక్ విజ్ఞప్తిని మండలి తిరస్కరించింది.

### ఏం జరుగుతోందో తెలుసుకోవడానికే: రష్యా ప్రతినిధి

సమావేశం గదిలోకి ప్రవేశించే ముందు ఐరాసలో రష్యా దేశపు ఉప శాశ్వత ప్రతినిధి దిమిత్రి పోలియానిస్కీ విలేకరులతో మాట్లాడుతూ ఏమి జరుగుతోందో తెలుసుకోవడానికే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. "రహస్య సంప్రదింపులు అంటే కేవలం వివరాలు తెలుసుకోవడానికి ఉద్దేశించినవని అర్థం. రహస్య సంప్రదింపుల్లో అభిప్రాయాలను పంచుకుంటాం. ఏమి జరగాలి, ఏమి జరగకూడదు అన్నదానిపై చర్చిస్తాం. ఇది చాలా సాధారణ ప్రక్రియ" అని అన్నారు. మరో ప్రశ్నకు స్పందిస్తూ "కొన్ని సమయాల్లో ఇలాంటి సమస్యను ముట్టుకోకపోవడమే మంచిది. ఇది ద్వైపాక్షిక సమస్య" అని చెప్పారు.

### ట్రంప్‌తో మాట్లాడిన ఇమ్రాన్

ఈ భేటీ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఫోన్‌లో మాట్లాడారని పాక్ అధికారిక మీడియా తెలిపింది. ట్రంప్‌ను ఇమ్రాన్ విశ్వాసంలోకి తీసుకున్నారని పాక్ విదేశాంగ మంత్రి షా మెహమూద్ ఖురేషి తెలిపారు. అయితే ఐరాసలో సానుకూల ఫలితం వస్తుందన్న ఆశ పాకిస్థాన్‌లో కనిపించలేదు. ''భద్రతా మండలిలోని సభ్యులను పరిశీలిస్తే.. వారెవరూ పాక్‌కు అనుకూలంగా ఉన్నట్టు కనిపించడం లేదు'' అని ఆ దేశానికి చెందిన ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'డాన్' కథనాన్ని ప్రచురించడం ఇందుకు నిదర్శనం.

# ఐరాస మధ్యవర్తిత్వం.. నాడు ఏం జరిగింది?






- కశ్మీర్‌పై పలు తీర్మానాలను ఆమోదించిన ఐక్యరాజ్యసమితి
- ప్రజాభిప్రాయ సేకరణ ప్రతిపాదనను నాడే తిరస్కరించిన భారత్, పాకిస్థాన్

కశ్మీర్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతామండలి జరిపిన సమావేశం ఈ అంశాన్ని మరోమారు చర్చకు లేవనెత్తింది. కశ్మీర్ సమస్య పరిష్కారంలో ఐరాస గతంలో చూపిన చొరవ, ఆమోదించిన తీర్మానాలు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశాలయ్యాయి. ఈ సమస్యపై గతంలో ఐరాస జరిపిన మధ్యవర్తిత్వాలు ఏమయ్యాయి? ఇప్పుడు మళ్లీ జోక్యంచేసుకోవడం అవసరమా? అనే ప్రశ్నలూ ఉదయిస్తున్నాయి.

### ప్లెబిసైట్ ఏమైంది?

కశ్మీర్ సమస్యను శాంతియుత మార్గాల్లో పరిష్కరించే లక్ష్యంతో 1948 ఏప్రిల్ 21వ తేదీన ఐక్యరాజ్యసమితి ఆమోదించిన తీర్మానం అత్యంత కీలకమైంది. ఈ తీర్మానానికి ముందు ఓ ఆసక్తికర సంఘటన జరిగింది. భారత్-పాకిస్థాన్ గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటన్ లాహోర్‌లో మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో జమ్మూకశ్మీర్‌పై ప్రజాభిప్రాయ సేకరణ జరిపిద్దామని ప్రతిపాదించారు. సంస్థానాల విలీనం స్థానిక ప్రజల అభిమతానికి అనుగుణంగా జరగాలని సూచించారు. దీన్ని పాక్ నేత జిన్నా తిరస్కరించారు. కశ్మీర్లో భారత సైన్యం ఉన్నన్ని రోజులూ కశ్మీర్ ప్రజలు పాకిస్థాన్‌కు అనుకూలంగా ఓటేయడానికి భయపడతారంటూ.. ఆయన ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఇది జరిగిన కొన్ని నెలలకు 1948 ఏప్రిల్ 21వ తేదీన ఐరాస 47వ నెంబరు తీర్మానాన్ని ఆమోదించింది. ప్లెబిసైట్ నిర్వహించడానికన్నా ముందు పాకిస్థాన్ జాతీయులు కశ్మీర్‌ను వీడాలని తీర్మానం పిలుపునిచ్చింది.

### తీర్మానం ఏం చెబుతోందంటే...

1. కశ్మీరేతర పాకిస్థాన్ జాతీయులు, గిరిజనులు జమ్మూకశ్మీర్ రాష్ట్రం నుంచి తక్షణం వైదొలగాలి. ఐక్యరాజ్యసమితిని సంతృప్తి పరచాలంటే వారు ఈ పనిచేయక తప్పదు. వారు అక్కడ ఉన్నన్ని రోజులూ ఘర్షణకు ఆస్కారం ఉంటుంది.
2. పాకిస్థానీల దాడుల నుంచి స్వీయరక్షణకు అవసరమైన సైన్యం తప్పితే.. మిగతా బలగాలన్నింటినీ భారతదేశం కూడా ఉపసంహరించాలి. ఎన్ని బలగాల్ని ఉంచాలో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన కమిషన్‌ను సంప్రదించొచ్చు.
3. పై రెండు చర్యలూ సంతృప్తికరంగా ఉన్నాయని ఐక్యరాజ్యసమితి భావించినపుడు ప్లెబిసైట్ నిర్వహిద్దాం. అయితే స్వతంత్ర కశ్మీర్ కోసం కాకుండా.. కశ్మీరీలు పాకిస్థాన్ లేదా భారత్‌తో కలిసిఉండడం కోసమే మాత్రమే ఓటేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో తమ భవిష్యత్తును నిర్ణయించుకునే పూర్తి స్వేచ్ఛ కశ్మీరీలకు ఉంటుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి వారు సహకరించాలి.
4. ఒక దేశం ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తేవడం కోసం బలగాల్ని ఉపయోగించడం కాకుండా... కశ్మీర్ సమస్యను శాంతియుత పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని ఐరాస ఛార్టర్ స్పష్టంగా నిర్దేశిస్తోంది.

### ప్లెబిసైట్ తిరస్కరణ

ఐరాస ప్రతిపాదించిన ప్లెబిసైట్‌ను అటు పాకిస్థాన్, ఇటు భారత్ రెండూ తిరస్కరించాయి. ఆ తర్వాత కశ్మీర్‌పై ఐరాస అనేక తీర్మానాలు చేసింది. రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వం జరపడానికి ముగ్గురు సభ్యులతో భారత్, పాకిస్థాన్‌లపై ఐక్యరాజ్యసమితి కమిషన్(యూఎన్‌సీఐపీ) ఏర్పాటయింది. ఐరాస మధ్యవర్తిత్వాన్ని(ఆర్బిట్రేషన్) నొక్కిచెబుతూ అమెరికా అధ్యక్షుడు హ్యారీట్రూమన్ 1949 ఆగస్టు 31వ తేదీన పండిట్ నెహ్రూకు ఒక లేఖ రాశారు. బ్రిటిష్ ప్రధాని క్లైమెంట్ అట్లీ కూడా దాదాపు ఇలాంటి లేఖనే పంపారు. దీనిపై ట్రూమన్‌కు నెహ్రూ ఘాటుగా బదులిచ్చారు. ఐరాస ప్రతిపాదించిన రాజీ నిబంధనలు తమకు ఆమోదయోగ్యం కావని తేల్చిచెప్పారు. కశ్మీర్ సమస్యకు సంతృప్తికర పరిష్కారం కోసం న్యాయబద్ధమైన, స్పష్టంగా నిర్వచించిన ప్రాతిపదికను చూపనంతవరకూ యూఎన్‌సీఐపీ ఆర్బిట్రేషన్ ఆలోచనను అంగీకరించబోమని స్పష్టంచేశారు.

ఐరాస జరిపే ఏ ప్లెబిసైట్ అయినా.. భారత్‌లో కశ్మీర్ విలీనాన్ని అంగీకరించేలా ఉండాలని భారత్ తెగేసిచెప్పింది. మరోవైపు కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసే అధికారం హరిసింగ్‌కు లేదని, దండయాత్ర చేసిన గిరిజనులకు సహకరించే అధికారం తమకు ఉందని పాకిస్థాన్ వాదించింది. దీంతో కశ్మీర్‌ను నిస్సైనికీకరణ చేయడంపై రెండుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఐరాస మధ్యవర్తులుగా సర్ ఓవెన్ డిక్సన్, అడ్మిరల్ ఛెస్టర్ నిమిట్జ్‌లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. స్వేచ్ఛాయుతంగా ప్లెబిసైట్ జరపడానికి ఉభయదేశాలూ సైన్యాలు ఉపసంహరించాలని డిక్సన్ చేసిన ప్రతిపాదనకు భారత్, పాకిస్థాన్‌లు అంగీకరించలేదు.

- 1951లో భారత్-పాకిస్థాన్ మధ్య కరాచీ ఒప్పందం కుదిరింది. 1951లో భద్రతామండలి ఆమోదించిన 91వ తీర్మానం కింద భారత్-పాకిస్థాన్‌లలో ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలకుల గ్రూపు(యూఎన్ ఎంఓజీఐపీ) ఏర్పాటయింది. సరిహద్దులో కాల్పుల ఉల్లంఘనల్ని పర్యవేక్షించడం దీని బాధ్యత.
- పీవోకే, గిల్గిత్, భారత భూభాగం వైపు ఎన్నెన్ని బలగాలు ఉండాలో నిర్దేశిస్తూ 1952లో సమితి 98వ తీర్మానాన్ని ఆమోదించింది.
- పరిస్థితి తీవ్రరూపం దాల్చకుండా నియంత్రణ పాటించాలని సూచిస్తూ 122, 123, 126 తీర్మానాల్ని సమితి ఆమోదించింది.
- ఐరాస సైనిక పరిశీలకుల గ్రూపును బలోపేతం చేయాలని సూచిస్తూ 1965లో 209, 210, 211, 214, 215 తీర్మానాల్ని సమితి తెరపైకి తెచ్చింది.
- 1971లో 303, 307 తీర్మానాల్ని సమితి ఆమోదించింది. 1971లో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధం తర్వాత-నియంత్రణ రేఖను నిర్వచిస్తూ రెండు దేశాలూ శిమ్లా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఐక్యరాజ్యసమితి ఛార్టర్‌కు అనుగుణంగా ఉభయదేశాలూ శాంతియుత మార్గాల్లో కశ్మీర్ సమస్యకు తుది పరిష్కారాన్ని కనుగొనాలని ఈ ఒప్పందం నొక్కిచెప్పింది.

- ఈనాడు ప్రత్యేక విభాగం



మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయీ మొదటి వర్ధంతి సందర్భంగా దిల్లీలో నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, వాజ్‌పేయీ కుటుంబ సభ్యులు

## డిసెంబరు 8న సీటీఈటీ

**ఈనాడు, దిల్లీ:** కేంద్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (సీటీఈటీ)ను డిసెంబరు 8న నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులను ఆగస్టు 19 నుంచి సెప్టెంబరు 18వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు www.ctet.nic.inలో ఆగస్టు 19వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

## వారసత్వ సంపదను కాపాడుకోవాలి

### ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి పిలుపు

**శాంతినికేతన్:** సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం, పౌరసమాజం కలసి కృషి చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లోని శాంతినికేతన్‌లో పురవస్తు శాఖ ఇటీవల పునరుద్ధరించిన 'శ్యామోలీ' మట్టి గృహాన్ని వెంకయ్యనాయుడు శుక్రవారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'శ్యామోలీ' మట్టి గృహాన్ని 1935లో నిర్మించారు. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూరు వేసవిలో ఈ గృహంలోనే నివసించేవారు. పురాతన భవనాలు దుర్వినియోగం కాకుండా, శిథిలావస్థకు చేరకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెంకయ్యనాయుడు తెలిపారు. వారసత్వ సంపదను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం తగదని అభిప్రాయపడ్డారు.

# అణుదాడి విధానం మారొచ్చు!

- మొదటే మనం దాడిచేయాలా అన్నది పరిస్థితులే నిర్ణయిస్తాయి
- రక్షణ మంత్రి నర్మగర్భ వ్యాఖ్యలు

**జైపుర్/ దిల్లీ:** అణ్వస్త్ర ప్రయోగానికి సంబంధించిన విధానాన్ని భారత్ మార్చే అవకాశం ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంకేతాలిచ్చారు. ఈ అస్త్రాన్ని మొదట ప్రయోగించరాదన్న విధానానికి భారత్ 'గట్టిగా కట్టుబడిందని', భవిష్యత్‌లో ఏం జరుగుతుందన్నది మాత్రం అప్పటి పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయీ మొదటి వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళులర్పించేందుకు రాజ్‌నాథ్ శుక్రవారం రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌ను సందర్శించారు. 1998లో వాజ్‌పేయీ సర్కారు నిర్వహించిన అణు పరీక్షలకు ఈ



పోఖ్రాన్‌లో వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

ప్రాంతమే వేదికగా నిలిచిన సంగతి తెలిసిందే. అనంతరం రాజ్‌నాథ్ ట్విటర్‌లో కొన్ని వ్యాఖ్యలు చేశారు. ''భారత్‌ను అణ్వస్త్ర దేశంగా మార్చాలని, మొదట అణ్వస్త్రాన్ని ప్రయోగించరాదన్న విధానానికి కట్టుబడాలన్న వాజ్‌పేయీ సంకల్పించారు. దీనికి పోఖ్రాన్ ప్రత్యక్ష సాక్షి'' అని పేర్కొన్నారు. అణ్వస్త్ర దేశంగా భారత్ అవతరించడం ప్రతి పౌరుడికీ గర్వకారణమన్నారు. వాజ్‌పేయీకి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని చెప్పారు. జమ్మూ-కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370 అధికరణాన్ని ఉపసంహరించిన నేపథ్యంలో అణ్వస్త్రాలపై రాజ్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. 2016లో నాటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు.

### స్పష్టత ఇవ్వండి: కాంగ్రెస్

దేశ అణ్వస్త్ర విధానంపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కోరింది. ''అణ్వస్త్ర విధానం ఎలా ఉన్నా దానిపై దేశం మొత్తం ప్రభుత్వానికి అండగా ఉంటుంది. ప్రభుత్వం మాత్రం అస్పష్టత తొలగించాలి'' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ వ్యాఖ్యానించారు. అణ్వస్త్రాలు వంటి కీలక విషయాల్లో 'పదాల విరుపు' సరికాదన్నారు.

# ఫోన్లు పనిచేస్తాయి.. బడులు తెరుచుకుంటాయ్

- జమ్మూ-కశ్మీర్ ప్రధాన కార్యదర్శి వెల్లడి

**శ్రీనగర్:** జమ్మూ-కశ్మీర్‌లో ఆంక్షల్ని దశలవారీగా, పద్ధతి ప్రకారం తొలగిస్తామని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బీవీఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. కశ్మీర్ ప్రాంతంలో చాలా వరకు ఫోన్‌లైన్లన్నీ వారాంతంలో ప్రారంభమవుతాయని, సోమవారం నుంచి ప్రాంతాలవారీగా బడులూ తెరుచుకుంటాయని, విద్యార్థుల చదువులకు ఇబ్బందులు రాబోవని తెలిపారు. శుక్రవారమిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టెలికం సేవలను దశలవారీగా శుక్రవారం రాత్రి నుంచి పునరుద్ధరిస్తామని చెప్పారు. ప్రజల కదలికలపై ఆంక్షల్ని ప్రాంతాలవారీగా తొలగిస్తున్నామని, సదరు ప్రాంతాల్లో ప్రజారవాణా కూడా మొదలవుతోందని చెప్పారు. ముందస్తు నిర్బంధాలకు సంబంధించి పరిస్థితిని సమీక్షించాక తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

- పరిస్థితులను చక్కదిద్దేందుకు కశ్మీర్ లోయలో 11 రోజులపాటు గడిపిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ శుక్రవారం దిల్లీ వెళ్లిపోయారు. ఆగస్టు 6న శ్రీనగర్ చేరుకున్న దోభాల్ భద్రత, అభివృద్ధి సంబంధ కార్యకలాపాల బాధ్యతను తీసుకున్నారు. ప్రాణనష్టం నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు.

### ఇదేం వ్యాజ్యం?: సుప్రీంకోర్టు

**దిల్లీ:** జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే 370 అధికరణం రద్దుపై దాఖలు చేసిన వ్యాజ్యాలు లోపభూయిష్టంగా ఉన్నాయని శుక్రవారం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 370 అధికరణం రద్దును సవాలు చేస్తూ మరుసటి రోజునే న్యాయవాది ఎం.ఎల్.శర్మ వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి, జస్టిస్ ఎస్.ఎ.బోబ్డే, జస్టిస్ ఎస్.ఎ.నజీర్‌లతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ వ్యాజ్యాన్ని అరగంట సేపు చదివినా విషయం అర్థం కాలేదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. "ఇదేమి వ్యాజ్యం? ఇదే అంశంపై వచ్చిన మరో 5వ్యాజ్యాల్లోనూ లోపాలు ఉన్నాయి. రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని మీరు కోరలేదు. ఏమి కోరుతున్నారో స్పష్టత లేదు. సాంకేతిక కారణాలతో దీన్ని తిరస్కరించవచ్చు. ఇంత ప్రాధాన్యం ఉన్న అంశంపై లోపాలతో వ్యాజ్యాలు వేస్తున్నారు" అని పేర్కొన్నారు. ఈ ఆరు వ్యాజ్యాల్లో ఉన్న లోపాలను సరిదిద్దాలని న్యాయవాదులకు ధర్మాసనం స్పష్టం చేసింది.

# కశ్మీరీలను బోనుల్లో జంతువుల్లా బంధించారు

- అమిత్‌షాకు మెహబూబా కుమార్తె లేఖ

**శ్రీనగర్:** జమ్మూ-కశ్మీర్‌లో ఆంక్షలు, నిర్బంధాలను మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తీజా జావేద్ నిరసించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఉద్దేశిస్తూ బహిరంగ లేఖను, ఆడియో సందేశాన్నీ విడుదల చేశారు. కశ్మీరీలను బోనుల్లో జంతువుల్లా బంధించారని, కనీస మానవ హక్కుల్నీ పరిహరించారని ఆరోపించారు. దేశమంతా స్వాతంత్ర్య సంబరాల్ని జరుపుకొంటున్న వేళ.. కశ్మీరీలు కనీస మానవ హక్కులూ కోల్పోయారని పేర్కొన్నారు. తమ ఇంటి గేటు వద్ద నుంచే సందర్శకులను తిప్పిపంపుతున్నారని, ఆ సమాచారాన్ని కూడా తమకు తెలియనివ్వడం లేదని, ఇంటి నుంచి అడుగు బయటికి వేసేందుకూ అనుమతించడం లేదన్నారు. తన



నిర్బంధంపై వివరణ ఇవ్వాలని హోంమంత్రిని ప్రశ్నించారు. మీడియాకు ఇంటర్వ్యూలు ఇచ్చినందుకే నిర్బంధించినట్లు భద్రతా సిబ్బంది తెలిపారని వివరించారు. మరోసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరించారన్నారు. తనను యుద్ధ నేరస్థురాలిలా చూడటం శోచనీయమన్నారు. తపాలా కార్యకలాపాలు పనిచేయకపోవడం వల్ల లేఖను పోస్ట్ చేయడం లేదన్నారు. కశ్మీరీలతోపాటు తన జీవితం గురించి భయపడుతున్నానని తాజా ఆడియో సందేశంలో పేర్కొన్నారు.

### నిర్బంధంలో ఉంచారు: సందీప్ పాండే

పోలీసులు తనను శుక్రవారం గృహనిర్బంధంలో ఉంచినట్లు మెగసెసె అవార్డు గ్రహీత సందీప్ పాండే తెలిపారు. జమ్మూ-కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దుకు వ్యతిరేకంగా కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొనకుండా నిరోధించేందుకే తనను గృహనిర్బంధంలో ఉంచారని ఆయన పేర్కొన్నారు. అయితే, తాము పాండేను గృహనిర్బంధంలో ఏమీ ఉంచలేదనీ ...వాతావరణ పరిస్థితి అనుకూలంగా ఉండటంతో ఆయనే వెనుదిరిగి ఇంటికి వచ్చేశారనీ పోలీసులు స్పష్టం చేశారు. జమ్మూ-కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని కేంద్రం రద్దుచేయడాన్ని 'గాంధీ పీస్ ఫౌండేషన్' తీవ్రంగా ఖండించింది. కేంద్రం చేపట్టిన ఈ అప్రజాస్వామిక చర్య వల్ల ఆ రాష్ట్రమే అదృశ్యమైపోయినట్లయిందని ఫౌండేషన్ దిల్లీలో ఒక ప్రకటనలో తెలిపింది.

# లండన్‌లో పాక్ మూకల విధ్వంసం

## నిరసన పేరుతో ప్రవాస భారతీయులపై దాడి

**లండన్:** బ్రిటన్‌లోని భారత హైకమిషన్ కార్యాలయం వద్ద శాంతియుతంగా స్వాతంత్ర్య వేడుకలు జరుపుకొంటున్న ప్రవాస భారతీయులను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ అనుకూల బృందాలు దాడులకు తెగబడ్డాయి. రాళ్లు, బాటిళ్లు, కోడిగుడ్లు, పండ్లు, బంగాళ దుంపలు, బూట్లు విసరడం ద్వారా విధ్వంసాన్ని సృష్టించాయి. భారత స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఖలిస్థాన్, కశ్మీర్ జెండాలతో భారీగా నిరసనకారులు గురువారం లండన్‌లోని హైకమిషన్ కార్యాలయం వద్దకు వచ్చారు. వీరిలో వందల మంది రౌడీలు, నేరగాళ్లు ఉన్నారు. ఎక్కువ మంది పాకిస్థానీయులు, పాక్ కశ్మీరీలు, ఖలిస్థాన్ అనుకూల సిక్కులు ఉన్నారు. అదే సమయంలో సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించేందుకు భారత సంతతివారు కుటుంబాలతో సహా అక్కడి వచ్చారు. అక్కడ మోహరించిన అశ్విక పోలీసు దళం తలల మీద నుంచి నిరసనకారులు రాళ్లు, కూరగాయలు, గుడ్లు విసిరారు. పోలీసుల గుర్రాలను గందరగోళపరచేందుకు పొగ బాంబులను ప్రయోగించారు. ఈ దాడుల్లో ప్రవాస భారతీయులు అనేక మంది గాయపడ్డారు.


**ANDHRA PRADESH AIRPORTS DEVELOPMENT CORPORATION LIMITED (APADCL)**

(A State Governorment of Andhra Pradesh Undertaking)

#7-104, A- Block, 1st Floor, Anjaneya Towers, Ibrahimpatnam - 521 456

Krishna District, AP. E-Mail Id: mdapadcl@gmail.com

**NIT No.1/APADCL/2019-20 Dated 16.08.2019**

Bids are Invited on the e-procurement platform for the work **" Construction of Greenfield no frills Airport at Orvakal in Kurnool District (AP) (Package-II) Balance work"** from the Contractors/ Contracting firms Registered with Govenorment of Andhra Pradesh. The Details of Tender Conditions and terms can be downloaded from the electronic procurement platform of Governorment of Andhra Pradesh i.e., www.eprocurement.gov.in from 16.08.2019 from 15.00 Hrs. Last date of receipt of Bids : 30.08.2019 upto 3.00PM at O/o the Managing Director, APADCL, Vijayawada.

**For any clarifications please send email to edapadcl@gmail.com/ gmenggapadcl@gmail.com or Contact on Telephone 040-29700263.**

DIPR No. 91PP/CL/Advt/1/1/2019-20 Sd/- Managing Director & CEO




## వరదల్లో పశుపతినాథుడు

**మధ్యప్రదేశ్:** పరమశివుని జటాజూటంలోనుంచి ఒక్కసారిగా ఉప్పొంగిందా అన్నట్లు ఎడతెరిపి లేని వర్షాలకు గంగమ్మ వరదలా వచ్చింది. శివాలయ గర్భగుడిలోని అష్టముఖ లింగాన్ని అభిషేకించింది. మధ్యప్రదేశ్‌లో మందసౌర్‌లోని ప్రఖ్యాత పశుపతినాథుని ఆలయం భారీ వర్షాలకు జలమయం అయింది. గర్భగుడిలో కొన్ని అడుగుల లోతున నీళ్లు నిలిచాయి. భక్తులు ఈ దృశ్యాన్ని దూరం నుంచే భక్తి పారవశ్యంతో తిలకిస్తున్నారు.


ఈటీవీ భారత్

యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి


## మానవత్వమే మతమని..



**కేరళ:** సాటి మనిషి కష్టాల్లో ఉంటే ఆదుకోవడమే మానవత్వం. ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది ఈ మసీదు. కేరళను ముంచెత్తిన వరదలకు కనీసం మృతదేహాలకు శవపరీక్షలు చేసేందుకు కూడా వీల్లేని పరిస్థితుల్లో మేమున్నామంటూ మసీదు పెద్దలు ముందుకొచ్చారు. మలప్పురం ప్రాంతంలోని పోతుక్కల్‌లోని 'మసీదుల్ ముజాహిదీన్' ముస్లింల ప్రార్థన మందిరం. వరదలకు ఈ ప్రాంతంలో 31 మంది చనిపోయారు. మృతదేహాలను చాలా దూరంలోని నీలంబూర్ ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి. రవాణా వ్యవస్థ స్తంభించడంతో అది వీలు కాలేదు. దగ్గర్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమూ లేదు. దీంతో ముస్లిం మత పెద్దలు మంచి మనసుతో అంగీకరించి మసీదులోనే తగిన ఏర్పాట్లు చేశారు. మహిళల ప్రార్థనా గదిని ఇచ్చేందుకూ సమ్మతించారు. ఓవైపు శవ పంచనామా ప్రక్రియ జరుగుతుండగానే.. మరోవైపు మసీదులో ప్రార్థనలు నిర్వహించారు.

## మహాత్ముడి మందిరాన..!



**కర్ణాటక:** శాంతి, సహనం, అహింస జీవన మార్గాలు కావాలన్న బాపూజీని ఇక్కడి ప్రజలు భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. 1948లోనే మంగుళూరులోని గరోడీ ప్రాంతంలో జాతిపితకు గుడి కట్టిన ప్రజలు ఆయన విగ్రహం వద్ద రోజుకు 3 సార్లు ప్రార్థనలు చేస్తుంటారు. శ్రీబ్రహ్మ బొదర్ కళాక్షేత్రలో వెలసిన ఈ మందిరంలో రోజూ టీ, కాఫీ, అరటిపళ్లతో నైవేద్యం కూడా సమర్పిస్తారు. స్వచ్ఛతపై ప్రజలను చైతన్యం చేసేలా ప్రతి పక్షం రోజులకోసారి ఈ మందిరాన్ని శుభ్రపరుస్తుంటారు.

## అవయవాలు అమ్ముకునైనా అప్పులు తీర్చాలని..

**కర్ణాటక:** అప్పుల కష్టాలు, పంట నష్టాలు అన్నదాతలను ఎంతలా కుంగదీస్తున్నాయో ఈ రైతు దయనీయ జీవితమే ప్రబల ఉదాహరణ. ఆరుగాలం శ్రమకు తగిన ప్రతిఫలం దక్కక.. ఆర్థిక కష్టాలు గట్టెక్కే మార్గం లేక.. చివరకు తన అవయవాలనే అమ్మకానికి పెట్టాడు. తుమకూరు జిల్లా మాగోడు గ్రామరైతు చంద్రశేఖర్ దుస్థితి గుండెలను బరువెక్కిస్తోంది. మూడెకరాల పొలంలో మూడు బోర్లు కొట్టించాడు. నీళ్లు పడక పొలం బీడువారింది. అప్పులిచ్చిన వడ్డీ వ్యాపారుల ఒత్తిడి పెరిగిపోవడంతో ఓసారి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. చివరకు తన శరీర భాగాలను అమ్ముకుని అప్పులు తీరుస్తానని ఓ బోర్డు పట్టుకుని ఆవేదనతో చెబుతున్నారు.



# ఛాంపియన్



## బజ్‌రంగ్‌కు ఖేల్‌రత్న!

దిల్లీ: ఆసియా, కామన్వెల్త్ క్రీడల స్వర్ణ విజేత రెజ్లర్ బజ్‌రంగ్ పునియా రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డుకు నామినేట్ అయ్యాడు. జస్టిస్ (రిటైర్డ్) ముకుందకమ్ శర్మ నేతృత్వంలోని కమిటీ శుక్రవారం అతడి పేరును ఖరారు చేసింది. "ఖేల్‌రత్న పురస్కారానికి బజ్‌రంగ్ పేరును ఎంపిక కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేసింది" అని ఈ పరిణామాల గురించి తెలిసిన ఓ వ్యక్తి చెప్పాడు. మరో అథ్లెట్‌ను కూడా ఖేల్‌రత్నకు ఎంపిక చేసే అవకాశముందని తెలిపాడు. బైచుంగ్ భుటియా, మేరీకోమ్ కూడా సభ్యులుగా గల ఈ కమిటీనే అర్జున, ద్రోణాచార్య అవార్డీలను కూడా ఎంపిక చేయనుంది. బజ్‌రంగ్ (65 కేజీ) నిరుడు ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించాడు.

కోచ్ ఎంపిక విషయమై మేం కోహ్లి అభిప్రాయాన్ని ఎప్పుడూ తీసుకోలేదు. అతడి అభిప్రాయం కోరితే జట్టులోని మిగతా వాళ్లందరివీ కూడా తీసుకోవాల్సి ఉంటుంది

– కపిల్‌దేవ్





# కోహ్లి కోరుకున్నోడే

## కోచ్‌గా రవిశాస్త్రి కొనసాగింపు

- ఇంటర్వ్యూల అనంతరం కపిల్ కమిటీ ప్రకటన
- 2021 టీ20 ప్రపంచకప్ వరకు పదవీకాలం

అది 2017వ సంవత్సరం. కెప్టెన్ కోహ్లితో విభేదాల కారణంగా అనిల్ కుంబ్లే ఏడాది తిరక్కుండానే టీమ్ఇండియా కోచ్ పదవి నుంచి దిగిపోయిన సమయంలో.. కొత్త కోచ్ ఎంపిక కోసం ఇంటర్వ్యూల ప్రక్రియ మొదలైంది. అప్పటికే కొన్ని నెలలు టీమ్ఇండియా డైరెక్టర్‌గా పని చేసి, కోహ్లికి సన్నిహితుడిగా మారిన రవిశాస్త్రి కోచ్ కావచ్చని ముందే అందరూ ఒక నిర్ణయానికి వచ్చేశారు. అనుకున్నదే జరిగింది. సచిన్, గంగూలీ, లక్ష్మణ్‌లతో కూడిన క్రికెట్ సలహా కమిటీ రవిశాస్త్రినే కోచ్‌గా ప్రకటించింది.

రెండేళ్లు గడిచాయి. రవిశాస్త్రి పదవీకాలం ముగిసింది. కొత్త కోచ్ పదవికి మళ్లీ ఇంటర్వ్యూలన్నారు. ప్రపంచ స్థాయి కోచ్‌లు రేసులోకి వచ్చారు. కానీ రవిశాస్త్రిపై తన ఇష్టాన్ని బహిరంగంగానే చెప్పేశాడు కోహ్లి. కమిటీ సభ్యుడొకరూ రవి గురించి సానుకూలంగా మాట్లాడటంతో మళ్లీ అతనే కోచ్ అన్న అంచనా వచ్చేసింది. శుక్రవారం 'ఇంటర్వ్యూ' పేరుతో ఓ లాంఛనం ముగిసింది. సాయంత్రానికి కోచ్‌గా రవిశాస్త్రి పేరే బయటికి వచ్చింది. అప్పటికి ఇప్పటికి మారింది.. కోచ్ ఎంపిక కమిటీ మాత్రమే.

ముంబయి

టీమ్ఇండియా కోచ్‌గా రవిశాస్త్రి పనితీరుపై సందేహాలున్నప్పటికీ.. కెప్టెన్ కోహ్లికి అతడిపై ఉన్న అమితమైన అభిమానం మరోసారి అతడిని అదే పదవిలో కూర్చోబెట్టింది. కపిల్‌దేవ్, అన్షుమన్ గైక్వాడ్, శాంత రంగస్వామిలతో కూడిన బీసీసీఐ క్రికెట్ సలహా కమిటీ.. శుక్రవారం ఇంటర్వ్యూలు పూర్తి చేసి రవిశాస్త్రినే మళ్లీ కోచ్‌గా ప్రకటించింది. ఈసారి కోచ్‌గా రవిశాస్త్రి రెండేళ్లు.. అంటే 2021లో భారత్ వేదికగా జరిగే టీ20 ప్రపంచకప్ వరకు కొనసాగుతాడు. రవిశాస్త్రితో పాటు టామ్ మూడీ, మైక్ హెసన్, ఫిల్ సిమన్స్, రాబిన్ సింగ్ లాల్‌చంద్ రాజ్‌పుత్‌లను ఇంటర్వ్యూల కోసం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. సిమన్స్ ఇంటర్వ్యూకు హాజరు కాకపోవడంతో మిగతా ఐదుగురే రేసులో నిలిచారు. హెసన్, మూడీలకు కోచ్‌లుగా మంచి పేరు, అనుభవం ఉండటంతో వారి నుంచి శాస్త్రికి పోటీ ఎదురుకావచ్చనుకున్నారు. కానీ కమిటీ మాత్రం శాస్త్రి వైపే మొగ్గింది. రవిశాస్త్రి కోచ్‌గా ఉన్న గత మూడేళ్లలో టీమ్ఇండియా ప్రదర్శన మెరుగ్గానే ఉండటం.. కెప్టెన్, మిగతా ఆటగాళ్లతో ఉన్న సమన్వయం అతడికి సానుకూలతలు మారినట్లు తెలుస్తోంది. ప్రపంచకప్‌లో టీమ్ఇండియా వైఫల్యాన్ని చూపించి శాస్త్రిని తప్పించలేమని కమిటీ అధ్యక్షుడు కపిల్ దేవ్ అన్నాడు. అభ్యర్థులందరూ మెరుగ్గానే కనిపించారని, కానీ రవిశాస్త్రికి అదనపు అర్హతలున్నాయని భావించి ముగ్గురం ఏకగ్రీవంగా అతడినే కోచ్‌ను చేయాలని నిర్ణయించామని చెప్పాడు కపిల్. "ప్రపంచకప్ గెలిపించలేని ప్రతి కోచ్‌నూ తప్పించేయాలా? మొత్తంగా రవిశాస్త్రి పనితీరును చూడండి. జట్టు కోసం రవి ప్రణాళికలు ఎలా ఉన్నాయో చూశాం. ఒక కోచ్ ప్రెజెంటేషన్ ఇచ్చే క్రమంలో ఎంత కష్టపడతాడో చూసి కమిటీ సభ్యులైన మేం చాలా నేర్చుకున్నాం" అని కపిల్ అన్నాడు. ప్రస్తుతం కోచ్‌గా కొనసాగుతుండటం.. దేశంలో క్రికెట్ వ్యవస్థ, జట్టులోని ఆటగాళ్లు, సమస్యలపై అవగాహన ఉండటం రవిశాస్త్రికి కలిసొచ్చిందని మరో సభ్యుడు గైక్వాడ్ చెప్పాడు. కమిటీ చివరగా ఇంటర్వ్యూ చేసింది రవినే అని సమాచారం. ప్రస్తుతం అతను భారత జట్టుతో పాటు వెస్టిండీస్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. అంటిగా నుంచి వీడియో కాల్ ద్వారా అతను కమిటీకి ప్రెజెంటేషన్ ఇచ్చాడు.

"మీరందరూ అంచనా వేస్తున్నట్లే కోచ్‌గా మళ్లీ రవిశాస్త్రినే నియమించాలని మేం ఏకగ్రీవంగా నిర్ణయించాం. కోచ్ పదవి కోసం పోటీ పడ్డ అభ్యర్థులకు మేం నిజాయితీగా మార్కులిచ్చాం. ఎవరెన్ని మార్కులిస్తున్నారో మేం చర్చించలేదు. చివరికి మార్కులు కూడితే అంతరం చాలా తక్కువగా కనిపించింది. అభ్యర్థులందరూ చాలా మెరుగ్గా కనిపించారు. టామ్ మూడీ మూడో స్థానంలో నిలవగా.. స్వల్ప తేడాతో హెసన్ రెండో స్థానం దక్కించుకున్నాడు. అయితే రవికి ఎక్కువ నైపుణ్యాలున్నాయని, ఆటగాళ్లతో సమన్వయం బాగుందని అనిపించి అతడినే కోచ్‌గా ఎంపిక చేశాం."

- కపిల్ దేవ్

### ఎందుకు ఎంపిక చేశారంటే..

భారత జట్టుతో పాటు వెస్టిండీస్‌లో ఉన్న కోచ్ రవిశాస్త్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. మైక్ హెసన్ అతడితో గట్టిగా పోటీ పడ్డాడు. కానీ చివరికి సీఏసీ శాస్త్రి వైపే మొగ్గు చూపింది. ఇంతకీ శాస్త్రికి కలిసొచ్చేందేంటి, పోటీదారులను వెనక్కి నెట్టి సీఏసీని ఎలా ఆకట్టుకున్నాడు? ఇంటర్వ్యూ ఎలా సాగింది ?

అంతర్జాతీయ అనుభవం, రికార్డు, భవిష్యత్తు కోసం అతడు రూపొందించిన ప్రణాళిక కమిటీని బాగా ఆకట్టుకున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం. . ఇంటర్వ్యూ ఆరంభంలో శాస్త్రి 20 నిమిషాలు మాట్లాడాడు. 2017లో తాను బాధ్యతలు స్వీకరించేటప్పటికీ భారత జట్టు ఎలా ఉందో, తన ఆధ్వర్యంలో ఎలా మారిందో, ఎలా విజయాలు సాధించిందో చెప్పాడు. జట్టును మరింత బలోపేతం చేసేందుకు తాను ఏం చేయబోతున్నాడో వివరించాడు. తాను చెప్పదలుచుకున్న విషయాన్ని అతడు క్లుప్తంగా, సూటిగా, స్పష్టంగా చెప్పాడు. తన ఆధ్వర్యంలో భారత జట్టు కఠినమైన సిరీస్‌లు పెద్దగా గెలవకపోవడం, ఎలాంటి ప్రపంచ టోర్నీలు నెగ్గకపోవడంపై సీఏసీ అడిగిన ప్రశ్నకు శాస్త్రి వివరంగా జవాబిచ్చాడు. వివిధ టోర్నీలో ఫలితాలను విడివిడిగా విశ్లేషించాడు. ఏ అంశాల్లో జట్టు మెరుగుపడాల్సివుందో, తన వద్ద ఉన్న పరిష్కారాలేంటో చెప్పాడు. ప్రపంచకప్ సెమీ ఫైనల్లో ఓటమిపై మాట్లాడుతూ.. ఒక్క పేలవ ప్రదర్శనతో జట్టు చెడ్డదైపోదని అన్నాడు. డ్రెస్సింగ్‌రూమ్‌లో కోచ్ పాత్రపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అక్కడ వాతావరణం ఎలా ఉంటుందో స్వయంగా సీఏసీనే వచ్చి చూడొచ్చని అన్నాడు. అవసరమైనప్పుడు కెప్టెన్ ఒక్కడితోనే కాకుండా ఆటగాళ్లందరితోనూ మాట్లాడతానని చెప్పాడు. రవిశాస్త్రి తన ప్రణాళికలను వివరించిన తీరు, అతడిలో ఆత్మవిశ్వాసం సీఏసీ అతడివైపు మొగ్గుచూపేలా చేశాయట.

**సహాయ సిబ్బంది ఎంపికలో శాస్త్రికి పాత్ర ఉంటుందా?:** సహాయ సిబ్బందిని ఎంపిక చేసే బాధ్యతను పరిపాలకుల కమిటీ (సీఓఏ) ఎమ్మెస్కే ప్రసాద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి అప్పగించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌లను ఎంపిక చేసేటప్పుడు కమిటీ.. రవిశాస్త్రిని సంప్రదిస్తుంది. అతడి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటుంది. మరోవైపు సహాయ కోచ్ ఎంపికలో క్రికెట్ సలహా సంఘాన్నీ భాగస్వామిని చేయాలని కపిల్‌దేవ్ అన్నాడు. ఈ మేరకు బోర్డుకు తమ అభిప్రాయాన్ని చెప్పినట్లు తెలిపాడు.

## చంద్రశేఖర్‌ది ఆత్మహత్య

### వెల్లడించిన పోలీసులు



చెన్నై, న్యూస్‌టుడే: భారత మాజీ క్రికెటర్ వీబీ చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. స్టార్ స్పోర్ట్స్ తమిళంలో వ్యాఖ్యాతగా ఉన్న చంద్రశేఖర్ తమిళనాడు ప్రీమియర్ లీగ్ సిరీస్‌లో 'వీబీ కాంచి వీరన్స్' జట్టుకు యజమాని. గురువారం చెన్నైలో టీఎన్‌పీఎల్ నాలుగో సీజన్ ఫైనల్ ఆరంభానికి కొన్ని గంటల ముందు చంద్రశేఖర్ ఆస్పత్రిలో మరణించారు. సాయంత్రం 5 గంటలకు చనిపోయినా అధికారికంగా మాత్రం వెల్లడించలేదు. గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కానీ ఆయనది ఆత్మహత్యగా పోలీసులు తెలిపారు. జట్టు నిర్వహణలో రూ.3 కోట్ల వరకు నష్టం రావడంతో చంద్రశేఖర్ తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయ్యారని సన్నిహితులు చెబుతున్నారు. అయితే తమిళనాడు క్రికెట్ సంఘం దీన్ని ఖండించింది. ఒకవేళ అంత అప్పు ఉన్నా జట్టును విక్రయించడం ద్వారా రూ.5 కోట్ల వరకు ఆయనకు లభించే అవకాశం ఉందని పేర్కొంది.



## బరిలో పుజారా

### నేటి నుంచే విండీస్ ఎలెవన్‌తో భారత్ వార్మప్ మ్యాచ్

కూలిడ్జ్ (ఆంటిగ్వా): వెస్టిండీస్ పర్యటనలో ఇప్పటికే టీ20, వన్డే సిరీస్‌లను కైవసం చేసుకున్న భారత్ జట్టు టెస్టు సమరానికి సిద్ధమవుతోంది. అయితే ఈ సిరీస్ ఆరంభానికి ముందు టీమ్ఇండియా వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఎలెవన్‌తో వార్మప్ మ్యాచ్ ఆడనుంది. ఈ మూడు రోజుల మ్యాచ్ శనివారం ప్రారంభం కానుంది. మూడో వన్డేలో కెప్టెన్ కోహ్లి బొటన వేలికి గాయం కావడంతో అతనికి ఈ వార్మప్ మ్యాచ్ నుంచి విశ్రాంతినిచ్చే అవకాశాలున్నాయి. అదే జరిగితే వైస్ కెప్టెన్ రహానె జట్టును నడిపిస్తాడు. రహానెతో పాటు టెస్టు స్పెషలిస్టు చెతేశ్వర్ పుజారా చాలా రోజుల విరామం తర్వాత బరిలో దిగుతున్నాడు. టీ20, వన్డే సిరీస్‌లకు విశ్రాంతినిచ్చిన స్టార్ బౌలర్ బుమ్రా కూడా తిరిగి జట్టులో చేరాడు. ఈ నేపథ్యంలో రహానె, పుజారా, బుమ్రా ఎలా ఆడతారనేది ఆసక్తికరం. పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల్లో ఆకట్టుకోలేకపోయిన రోహిత్ శర్మ, రిషబ్ పంత్‌లకు కూడా ఈ మ్యాచ్ పరీక్ష కానుంది. చాలా రోజుల తర్వాత జట్టులోకి వచ్చిన వృద్ధిమాన్ సాహాపై కూడా అందరి దృష్టి ఉంది.

### విండీస్‌కు లారా, శర్వాణ్ సాయం

నార్త్ సౌండ్ (ఆంటిగ్వా): భారత్‌తో టీ20, వన్డే సిరీస్‌లను చేజార్చుకున్న వెస్టిండీస్‌కు టెస్టు మ్యాచ్‌లకు ముందు సాయం అందించడానికి ఆ జట్టు దిగ్గజ ఆటగాడు బ్రయాన్ లారా ముందుకొచ్చాడు. ఈనెల 22న ఆంటిగ్వాలో ప్రారంభమయ్యే తొలి టెస్టుకు ముందు జరిగే శిబిరంలో అతను, మరో మాజీ ఆటగాడు రామ్ నరేశ్ శర్వాణ్‌తో కలిసి సేవలందించనున్నాడు.

## ఆస్ట్రేలియా 80/4

- ఇంగ్లాండ్‌తో యాషెస్ రెండో టెస్టు
- మూడో రోజు ఆటకు వర్షం దెబ్బ



ఆర్చర్

లండన్: యాషెస్ రెండో టెస్టును వర్షం వెంటాడుతూనే ఉంది. వాన కారణంగా మూడో రోజు, శుక్రవారం కేవలం 24.1 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఆ కొద్ది ఆటలో ఇంగ్లాండ్‌దే పైచేయి. ఓవర్‌నైట్ స్కోరు 30/1తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా.. వర్షంతో మూడో రోజు ఆట ముగిసే సరికి 80 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. ఓ దశలో 60/1తో ఉన్న ఆసీస్.. 11 పరుగుల వ్యవధిలో మూడు వికెట్లు చేజార్చుకుంది. స్మిత్ (13), వేడ్ (0) క్రీజులో ఉన్నారు. ఖవాజా 36 పరుగులు చేశాడు. బ్రాడ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బాన్‌క్రాఫ్ట్‌ను ఔట్ చేయడం ద్వారా ఆర్చర్ తన తొలి టెస్టు వికెట్‌ను సాధించాడు. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 258 పరుగులు చేసింది. వర్షం కారణంగా తొలి రోజు ఆట పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిన సంగతి తెలిసిందే.

## ఆదుకున్న వాట్లింగ్

### కివీస్ 195/7 ● లంకతో తొలి టెస్టు



వాట్లింగ్

గాలె: శ్రీలంకతో తొలి టెస్టుపై న్యూజిలాండ్ మెరుగైన స్థితిలో నిలిచింది. స్పిన్నర్లకు స్వర్గధామంగా ఉన్న గాలె పిచ్‌పై 177 పరుగుల ఆధిక్యంలో ఉంది. శుక్రవారం మూడోరోజు ఆట ఆఖరికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్లకు 195 పరుగులు చేసింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లసిత్ (4/71) ధాటికి ఒక దశలో 98 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన కివీస్‌ను వికెట్‌కీపర్ వాట్లింగ్ (63 బ్యాటింగ్) ఆదుకున్నాడు. అతనికి సౌథీ (23) సాయంతో అందించడంతో ఆ జట్టు కోలుకుంది. ఆట చివరికి వాట్లింగ్‌తో పాటు సోమర్‌విలె (5) క్రీజులో ఉన్నాడు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 227/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన లంక.. 267 పరుగులకు ఆలౌటైంది. లంక తొలి ఇన్నింగ్స్‌లో 18 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 249 పరుగులు చేసింది.

## శ్రేయస్ ఆకట్టుకున్నాడు

సౌరభ్ గంగూలీ

వెస్టిండీస్‌పై భారత్ ఆధిపత్యం కొనసాగింది. అందులో ఆశ్చర్యమేమీ లేదు. టెస్టు సిరీస్‌లోనూ ఈ ఆధిపత్యం కొనసాగుతుంది. వెస్టిండీస్‌లో యువ ప్రతిభావంతుల గురించి ఎంతో చర్చ జరిగింది. ప్రతిభ ఉన్న మాట నిజం కూడా. లూయిస్, పూరన్, హెట్‌మయర్, హోప్ వంటి ఆటగాళ్లు ఆ జట్టులో ఉన్నారు. వాళ్లు సరిగా ఆడలేరని ఎవరూ చెప్పలేరు. అయితే ఆడగలిగే సామర్థ్యం ఉండడం, ప్రభావం చూపేలా ఆడడం అన్నది రెండు భిన్నమైన అంశాలు. రెండింటి మధ్య చాలా తేడా ఉంది. కొందరు భారత కుర్రాళ్లు

SEAGRAM'S
ROYAL STAG
MEGA MUSIC CDs

నన్నెంతో ఆకట్టుకున్నారు. అందులో ముఖ్యుడు శ్రేయస్ అయ్యర్. దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నప్పుడు అతణ్ని నేను దగ్గరగా గమనించా. కానీ విండీస్‌పై రెండు మ్యాచ్‌ల్లో చాలా చాలా మెరుగ్గా ఆడాడు. అతడెంతో నాణ్యమైన ఆటగాడు. మంచి ఇన్నింగ్స్‌లను శ్రేయస్ శతకాలుగా మారుస్తాడని ఆశిస్తున్నా. నంబర్-4లో అతడు సరిపోయేలా ఉన్నాడు.

## రోహిత్ 'సూపర్'

### పట్నాపై ముంబా గెలుపు

అహ్మదాబాద్: రోహిత్ బలియన్ అదరగొట్టాడు. అతను ఆఖర్లో నిమిషంలో సూపర్ రైడ్ సాధించడంతో యు ముంబా.. పట్నా పైరేట్స్‌ను ఓడించింది. ప్రొ కబడ్డీ లీగ్‌లో భాగంగా శుక్రవారం జరిగిన పోరులో ముంబా 34-30తో పట్నాపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచి ముంబానే ఆధిపత్యం ప్రదర్శించింది. సందీప్ నర్వాల్ వరుస పాయింట్లు తీసుకు రావడంతో ముంబా ఒక దశలో 22-11తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో అర్ధభాగంలో పట్నా పుంజుకుంది. పర్‌దీప్ నర్వాల్ కూతకు వెళ్లిన ప్రతిసారీ పాయింట్లు సాధించడంతో నెమ్మదిగా ఒక్కో పాయింట్ కూడగట్టుకుంది. ఈ క్రమంలో పర్‌దీప్... పీకేఎల్‌లో 1600 రైడ్ పాయింట్ల మైలురాయిని దాటాడు. అతని జోరుతో పట్నా 27-29తో ప్రత్యర్థికి బాగా సమీపంగా వచ్చింది. ఒక దశలో మ్యాచ్ టైగా ముగిసేలా కూడా కనిపించింది. ఈ స్థితిలో రైడ్‌కు వెళ్లిన రోహిత్.. సూపర్ రైడ్ చేసి మూడు పాయింట్లు సాధించడంతో ముంబాకు విజయం ఖాయమైంది. సందీప్ మూడు ట్యాకిల్స్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. మరో మ్యాచ్‌లో జైపుర్ పింక్ పాంథర్స్ 22-19తో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్‌ను ఓడించింది. జైపుర్ ఆటగాడు పంకజ్ 6 ట్యాకిల్ పాయింట్లు సాధించి జట్టును గెలిపించాడు.



ప్రొ కబడ్డీలో ఈనాడు

తమిళ్ తలైవాస్ × బెంగళూరు బుల్స్ (7.30 నుంచి)

బెంగాల్ వారియర్స్ × దబంగ్ దిల్లీ (8.30 నుంచి)

# ఐఐసీటీ కొత్త చరిత్ర!

- దేశంలో తొలిసారి కొత్త మూలకం ఆవిష్కరణ
- రక్తనాళాల్లో పూడిక సమస్యలను నియంత్రించే ఔషధ తయారీ సామర్థ్యం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఐసీటీ డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) పరిశోధకుల బృందం కొత్త రసాయన మూలకాన్ని కనుగొంది. మన దేశంలో కొత్త మూలకాన్ని ఆవిష్కరించడం ఇదే మొదటిసారి. రక్తనాళాల్లో పూడికతో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను నివారించగలిగే ఔషధాలను తయారుచేసే సామర్థ్యం ఈ మూలకానికి ఉన్నట్లు ప్రాథమిక పరిశోధనలో తేలింది. ఔషధ రంగంలో ఇదో మైలురాయి అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. పరిశోధనను తదుపరి దశకు తీసుకెళ్లేందుకు ప్రముఖ ఔషధ తయారీ సంస్థ సన్ ఫార్మా ముందుకొచ్చింది. ఈ మేరకు సన్‌ఫార్మాతో ఒప్పందం చేసుకున్నామని ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ''పేటెంట్ అవుట్ లైసెన్స్. ఇచ్చినందుకు ఐఐసీటీకి సన్‌ఫార్మా రూ.240 కోట్లు చెల్లించనుంది. మా సంస్థలో అతిపెద్ద ఒప్పందాల్లో ఇదొకటి. దీంతో ఔషధ తయారీ నియంత్రణ వ్యవహారాలు, ఉత్పత్తి, విపణిలోకి తీసుకొచ్చే బాధ్యత సదరు కంపెనీది. మా పేటెంట్స్ ఉపయోగించుకుని మార్కెట్లోకి తీసుకొచ్చే ఔషధాల విక్రయంలోనూ ఐఐసీటీకి రాయల్టీ అందుతుంది. గత పదేళ్ల నుంచి దీనిపై శాస్త్రవేత్తలు పనిచేస్తున్నా.. నాలుగైదు ఏళ్లుగా ముమ్మరంగా శ్రమించారు. ఔషధ కంపెనీలకు అవుట్ లైసెన్సింగ్ ఇవ్వడం ఇది ప్రారంభం మాత్రమే. క్యాన్సర్, మరికొన్ని జబ్బుల చికిత్సకు ఉపయోగపడే ఔషధాల తయారీ సామర్థ్యం కలిగిన మరో మూడు మూలకాల పేటెంట్స్ అవుట్ లైసెన్సింగ్ ఇచ్చేందుకు ఐఐసీటీ సిద్ధంగా ఉంది. వచ్చే 6 నెలల్లో కంపెనీలు ముందుకొచ్చే అవకాశం ఉంది'' అని చంద్రశేఖర్ వివరించారు. సంస్థ వద్ద 60 వేలకు పైగా రసాయన మూలకాల జాతీయ మాలిక్యూల్ బ్యాంకు ఉందని చెప్పారు.

## వాహన నష్టం చెల్లించాల్సిందే

- రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశం



ఈనాడు, హైదరాబాద్: బీమా ఉన్న వాహనం ప్రమాదానికి గురైనందున మరమ్మతులతో పాటు పరిహారం చెల్లించాలంటూ రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీని రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. రెహోబోత్ ప్రేయర్ హౌస్ అనే సంస్థ 2007లో మతపరమైన కార్యకలాపాల నిమిత్తం స్వరాజ్ మజ్దా వాహనాన్ని కొనుగోలు చేసి రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో బీమా చేయించింది. 2010లో భువనగిరి వద్ద రాంగ్‌రూట్‌లో వస్తున్న కారు ఢీకొనడంతో వాహనం దెబ్బతింది. మరమ్మతులకు రూ.1.91 లక్షలవుతుందని, క్లెయిము కోరగా బీమా కంపెనీ నిరాకరించడంతో రెహోబోత్ ప్రేయర్ హౌస్ జిల్లా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించింది. వాదనలను విన్న జిల్లా ఫోరం వాహనానికి జరిగిన నష్టంకింద రూ.1.91 లక్షలు, పరిహారంకింద రూ.10 వేలు, ఖర్చుల కింద రూ.2వేలు చెల్లించాలని తీర్పు ఇచ్చింది. దీనిపై రిలయన్స్ బీమా కంపెనీ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో అప్పీలు దాఖలు చేసింది. డ్రైవర్‌కు లైసెన్సు లేదని, మరమ్మతులకు రూ.1.91 లక్షలు అవుతుందనడానికి ఆధారాల్లేవంది. వాదనలను విన్న కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ ఎం.ఎస్.కె.జైశ్వాల్ తీర్పు వెలువరిస్తూ వాహన నష్టానికి సంబంధించి వాహన యజమాని అంచనా తప్పని చెప్పడానికి రిలయన్స్ కంపెనీ కూడా ఆధారాలు సమర్పించలేదంది. జిల్లా ఫోరం తీర్పులో జోక్యం చేసుకోవడానికి కారణాలు లేవంటూ అప్పీలును కొట్టివేసింది.

## జాక్టో ఛైర్మన్‌గా సదానందం ఎన్నిక



ఈనాడు, హైదరాబాద్: ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) నూతన ఛైర్మన్‌గా జి.సదానందంగౌడ్(ఎస్‌టీయూ), సెక్రటరీ జనరల్‌గా ఇ.రఘునందన్(టీటీఎఫ్) ఎన్నికయ్యారు. ఎస్‌టీయూ భవన్‌లో శుక్రవారం జరిగిన జాక్టో కార్యవర్గ సమావేశం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంది. కోశాధికారిగా ఎం.రాధాకృష్ణతోపాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం జాక్టో ఛైర్మన్ సదానందంగౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఐఆర్, పీఆర్సీ, పదవీ విరమణ వయసు పెంపు మాటే లేకుండా ముఖ్యమంత్రి ప్రసంగించి అందరి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, పింఛనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పిస్తామని, సెప్టెంబరు 1న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఉపాధ్యాయ గర్జన నిర్వహిస్తామని ప్రకటించారు. జాక్టోలో మొత్తం 19 సంఘాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు.

## న్యాయస్థానం జోక్యంతో దృష్టి లోపమున్న వ్యక్తికి కొలువు

ఈనాడు, హైదరాబాద్: వికలాంగుల కోటాలో ఉద్యోగానికి అంగ వైకల్యాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్న ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో వైకల్యమున్న వ్యక్తికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించింది. కంటి చూపులో 40శాతం వైకల్యమున్న మహబూబ్‌నగర్‌కు చెందిన జి.మురళీధర్ మహిళా సంక్షేమ శాఖలో వికలాంగుల కోటా కింద టైపిస్ట్ పోస్టుకు దరఖాస్తు చేశారు. వైకల్యం గురించి ధ్రువపత్రం ఇవ్వాలంటూ హైదరాబాద్ సరోజినీ కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు కలెక్టర్ లేఖ రాశారు. వైద్యులు నివేదిక ఇవ్వకపోవడంతో పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలను విన్న హైకోర్టు 2నెలల్లో పిటిషనర్‌ను పరీక్షించి వైకల్యం గురించి నివేదిక ఇవ్వాలని, 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో మురళీధర్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ అభినంద్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్‌కు మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చినట్లు అధికారులు చెప్పడంతో విచారణను న్యాయమూర్తి మూసివేశారు.

## 18న బ్రాహ్మణ విద్యార్థులకు విదేశీ విద్యానిధి సాయం: రమణాచారి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో వివేకానంద విదేశీ విద్యానిధికి ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 18న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ బొగ్గుల కుంట ధార్మికభవనంలోని ధ్యానమందిరంలో ఆర్థికసాయం ఉత్తర్వులను అందించనున్నట్లు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ కేవీ రమణాచారి శుక్రవారం తెలిపారు. శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని వెల్లడించారు.

## ఎక్కువ కరెంటు బిల్లు వసూలు చేయం

ఈనాడు, హైదరాబాద్: కరెంటు మీటరు రీడింగు సరిగ్గా నెలరోజులకు కాకుండా కొద్దిరోజులు ఆలస్యంగా తీయడంవల్ల బిల్లు అధికంగా వేస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని 'దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ'(ఎస్పీడీసీఎల్) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. కరెంటు బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారని కొందరు వాట్సప్‌తో పాటు ఇతర సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని సంస్థ తెలిపింది. ఒకవేళ ఎవరైనా ఎక్కువ సొమ్ము చెల్లించినా అది మరుసటి నెల బిల్లులో సర్దుబాటు చేస్తామని, ఎక్కువ తీసుకోవడం ఉండదని సంస్థ వివరించింది. పండగ సెలవులు వంటివి వచ్చినప్పుడు నెలకన్నా ఎక్కువ రోజులకు రీడింగు తీసుకున్నా బిల్లు మాత్రం నెలకే వసూలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.

## 19 నుంచి సీటెట్ దరఖాస్తులు

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా డిసెంబరు 8వ తేదీన సీబీఎస్ఈ నిర్వహించే కేంద్రీయ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(సీటెట్)కు ఈ నెల 19నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. దరఖాస్తుల సమర్పణకు సెప్టెంబరు 18వ తేదీ తుది గడువు. రుసుమును మాత్రం ఆ నెల 23న మధ్యాహ్నం 3.30 గంటల వరకు చెల్లించవచ్చని సీబీఎస్ఈ తెలిపింది.







Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00

# ఇస్మార్ట్ బాల్




క్రికెట్లో ఎన్నో ఆవిష్కరణలు చూశాం.. స్టంప్స్‌లో కెమెరాలు, హ్యాక్ ఐలు, అల్ట్రా ఎడ్జ్‌లు, హాట్ స్పాట్‌లు ఇలా సాంతికేతిక పుంతలు తొక్కుతోంది ఈ ఆటలో! ఎంత సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా ఇంకా ఏదో లోటు.. తప్పని పొరపాట్లు! ఈ నేపథ్యంలో క్రికెట్లో మరింత కచ్చితత్వం కోసం వచ్చింది స్మార్ట్ బంతి.. రాబోయే బిగ్‌బాష్ లీగ్‌లో ఈ కొత్త బంతిని ప్రయోగాత్మకంగా వాడనున్నారు. ఈ బంతి ప్రత్యేకతేంటి? దీని వల్ల కలిగే ప్రయోజనాలేంటి?

### ఎలా తయారు చేశారు?

ఆస్ట్రేలియా మాజీ పేసర్ మైకేల్ కాస్ప్రోవిజ్‌కు చెందిన సంస్థ ఈ కొత్త బంతిని తయారు చేసింది. ఇది చూడటానికి మామూలు కూకాబుర్రా బంతి మాదిరిగానే ఉంటుంది. అయితే దీని పొరల లోపల ఒక మైక్రో చిప్ పెట్టి తయారు చేస్తారు. గుండ్రంగా ఉండే సాకెట్‌లో ఈ చిప్‌ను ఉంచి ఆ సాకెట్‌ను బంతి పొరల మధ్య ఉంచుతారు. ఈ సాకెట్ చిన్న కోడుగుడ్డు ఆకారంలో ఉండి సులభంగా బంతిలో ఇమిడిపోతుంది. దానిపై తోలు లేదా రబ్బరు వలయాలను చుడతారు. ఇది చూడటానికి సాధారణ బంతిలాగే అనిపిస్తుంది. మామూలు బంతిలానే స్వింగ్ అవుతుంది.

### ఎలా పని చేస్తుంది?

ఈ బంతిలో అమర్చిన చిప్.. యాప్ ద్వారా ఫోన్, ట్యాబ్లెట్, స్మార్ట్‌వాచ్‌కు సమాచారం అందిస్తుంది. బౌలర్ చేతి నుంచి బంతి వెలువడిన తక్షణం ఈ చిప్ పని చేసి సమాచారాన్ని చేరవేస్తుంది. బౌలర్ ఎంత వేగంతో బంతి విసిరాడు, ఏ కోణంలో విసిరాడు, స్పిన్నర్ అయితే ఎంత టర్న్ చేశాడు.. విసిరినప్పుడు వేగం ఎంత? బంతి పిచ్ అయినప్పుడు వేగం ఎంత? బంతి బ్యాట్స్‌మెన్‌కు ఎంత వేగంతో చేరింది? బ్యాట్‌ను ఏ ప్రాంతంలో తాకింది ఇలాంటి వివరాలన్నీ సెకన్లలో తెలిసిపోతాయి. ఇప్పటిదాకా స్పీడ్ గన్లు మాత్రమే బంతి వేగాన్ని లెక్కిస్తున్నాయి. ఈ స్మార్ట్ బంతి ద్వారా బంతి ఏ కోణంలో తిరిగింది, బౌన్స్ అయింది లాంటి వివరాలు కచ్చితంగా తెలియనున్నాయి. దీని వల్ల కోచ్‌ల కూడా పని సులభం కానుంది.

### ఎవరికి లాభం?

ఎంత సాంకేతిక పరిజ్ఞానం వచ్చినా అంపైరింగ్ తప్పిదాలు దొర్లుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు బంతి బ్యాట్ అంచుకు తాకిందో లేదో స్నికో మీటర్, హాట్ స్పాట్‌లు కూడా తేల్చలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో స్మార్ట్ బంతి చాలా కచ్చితమైన ఫలితాలను ఇస్తుందని అంచనా. బంతి బ్యాట్ అంచుకు తాకినట్లు కనిపించినా.. ఒక్కసారి అది వెళ్లే కోణాన్ని బట్టి ఎలాంటి ఎడ్జ్ నమోదు కాకపోవడం, బాగా తక్కువ ఎత్తులో వచ్చిన క్యాచ్‌లను ఫీల్డర్ నేలపాలు చేయకుండా సరిగా పట్టాడో లేదో చెప్పలేకపోవడం లాంటి సమస్యలను స్మార్ట్ బంతి పరిష్కరించే అవకాశముంది. బంతి నేరుగా ఫీల్డర్ చేతిలో పడిందో నేలకు తాకిందో తెలుస్తుంది.. వెంట్రుకవాసిలో బంతి బ్యాట్‌కు తాకినా స్పష్టత ఉంటుంది. స్మార్ట్ బంతి ఇంకా ప్రయోగ దశలోనే ఉంది. పూర్తి స్థాయిలో అమలు చేయాలంటే ఏడాది పడుతుంది. ఇది ఎంత కాలం మన్నుతుందనేది ప్రధాన సమస్య. ఈ చిప్‌ను ఉంచే కూకాబుర్రా బాల్ అన్ని ఫార్మాట్లలో ఎంతసేపు నిలుస్తుందో చూడాలి.

---




# ఒకప్పటి బిచ్చగాడు.. ఈ ఛాంపియన్

కాంగో దేశ రాజధాని బ్రెజవిల్లెలోని ఓ రెస్టారెంట్.. దాని బయట ఓ పద్నాలుగేళ్ల బాలుడు.. తినగా మిగిలిపోయిన ఆహారాన్ని తనకు ఇవ్వమంటూ అక్కడి వచ్చిన వాళ్లను అడుక్కుంటున్నాడు.. ఆ రెస్టారెంట్ యజమానులతో మాటలు పడుతూ.. తన్నులు తింటూ అక్కడే పడిగాపులు కాస్తున్నాడు. దొరికిన కాస్త ఆహారంతోనే కడుపు నింపుకుంటున్నాడు. పదిహేనేళ్లు కాలచక్రంలో గడిచిపోయాయి. ఆ బాలుడు దిగ్గజంగా మారాడు.. అదే రెస్టారెంట్‌కు ఎన్‌బీఏ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌గా వచ్చాడు. చేతిలో ట్రోఫీ ఉన్న అతణ్ని కలవడానికి, ఫొటోలు దిగడానికి అభిమానులు చుట్టుముట్టారు. ఆకలి కేకలతో అడుక్కొని మరీ కడుపు నింపుకున్న ఆ బిచ్చగాడు.. ఇప్పుడు ప్రపంచం మెచ్చిన బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు అంటే నమ్మగలరా? అవును.. మీరు చదివింది నిజమే. ఇదీ సెర్జ్ ఇబాక ప్రస్థానం. సినిమా కథకు ఏ మాత్రం తీసిపోనిది అతని జీవిత ప్రయాణం.

ఇబాక... ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న 29 ఏళ్ల బాస్కెట్‌బాల్ దిగ్గజం. ప్రతిష్ఠాత్మక ఎన్‌బీఏ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తన జట్టు టొరంటో రాప్టర్స్ తొలిసారి విజేతగా నిలిపి అందనంత ఎత్తుకు ఎదిగాడు. ఇప్పుడతనికి డబ్బుకు కొదవలేదు. అతడి వార్షిక వేతనం దాదాపు రూ.85 కోట్లు కావడం విశేషం. ఇబాకకు కోట్లల్లో అభిమానులున్నారు. కానీ ఒకప్పటి ఇబాక అంటే.. అమ్మానాన్న దూరమై.. ఉండడానికి ఇల్లు లేక.. వీధుల్లో అల్లరిచిల్లరగా తిరిగుతూ.. దొరికింది తింటూ.. రోడ్ల పక్కన, కార్లలో పడుకొన్న కుర్రాడు గుర్తుకు వస్తాడు. ప్రతి అడుగులోనూ అతనికి ఆటంకాలు ఏర్పరుస్తూ.. జీవితం అతణ్ని దూరంగా విసిరేయాలని చూసింది. అతను మాత్రం బుల్లెట్‌లా దూసుకొచ్చాడు.

**ఆ యుద్ధం:** ఇబాక తల్లిదండ్రులు ఇద్దరూ బాస్కెట్‌బాల్ ప్లేయర్లే. దాంతో చిన్నతనం నుంచి అతనికి కూడా ఆటపై మక్కువ ఏర్పడింది. సొంతంగా తండ్రి శిక్షణలోనే అతను ఆటలో ఓనమాలు నేర్చాడు. ఏడేళ్ల వయసులోనే అతని తల్లి అకాల మరణం చెందింది. ఆ తర్వాత 1998లో కాంగోలో జరిగిన రెండో అంతర్యుద్ధం అతని భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేసింది. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తున్నాడని అతని తండ్రిని పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఉన్న ఇల్లును కూల్చేశారు. దాంతో తొమ్మిదేళ్ల వయసులోనే ఇబాక రోడ్డు మీద పడ్డాడు. ఆకలి బాధ భరించలేక బిచ్చగాడి అవతారమెత్తాడు. అడుక్కుని మరీ కడుపు నింపుకున్నాడు. లోపలి పేగులు మాడుతుంటే.. నీరసంతో కళ్లు తిరుగుతున్నా కూడా మిగిలిపోయిన ఆహారం ఇస్తారేమోననే ఆశతో రెస్టారెంట్ బయట జీవన పోరాటం కొనసాగించాడు. బతకడానికే పోరాడాల్సిన పరిస్థితుల్లోనూ అతను ఆటను వదల్లేదు. స్థానిక క్లబ్బుల్లో తన సాధన కొనసాగించాడు. బాస్కెట్‌బాల్ ఒక్కటే తన జీవితాన్ని మారుస్తుందనే ఆశతో ఎలాగోలా కష్టపడి ఫ్రాన్స్ చేరాడు. అక్కడ సెకండ్ డివిజన్ బాస్కెట్‌బాల్ క్లబ్బుల్లో ఆడి మెరుగైన ప్రదర్శన చేశాడు. ఆపై తన మకాంను స్పెయిన్‌కు మార్చాడు. దాంతో అతని దశ తిరిగింది. ఒక్లహోమా సిటీ థండర్స్ తరఫున ఎన్‌బీఏ లీగ్‌ల్లో అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఓర్లాండో మ్యాజిక్ జట్టు తరఫున మాయ చేశాడు. ప్రస్తుతం టొరంటో రాప్టర్స్‌కు ఆడుతూ ఆ జట్టుకు తొలి ఎన్‌బీఏ ఛాంపియన్‌షిప్ టైటిల్ అందించాడు. 2011లో స్పెయిన్ పౌరసత్వం పొందిన ఇబాక.. 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజతం నెగ్గిన ఆ దేశ జట్టులో సభ్యుడు.

# అలిగొచ్చాడు.. అదరగొడుతున్నాడు!

అతడి రూపం చూడగానే కరీబియన్ దీవికి చెందినోడని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. అతను పుట్టింది.. పెరిగింది.. క్రికెట్ ఆడింది కూడా అక్కడే. మూడేళ్ల ముందు అతను వెస్టిండీస్ ఆటగాడే. కానీ ఇప్పుడు ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ తరఫున ఆడేస్తున్నాడు. ఇంగ్లిష్ జట్టు తరఫున విదేశీయులు ఆడటం కొత్తేమీ కాదు కదా అనిపించొచ్చు! అయితే మిగతా వాళ్లు ఇంగ్లాండ్‌కు ఆడటం వేరు.. ఆర్చర్ ఆడటం వేరు! దీని వెనుక చాలా మలుపులే ఉన్నాయి. ఆ మలుపులేంటో చూద్దాం పదండి.



జోఫ్రా ఆర్చర్ తల్లి వెస్టిండీయనే. అతడి తండ్రి మాత్రం బ్రిటన్‌కు చెందినవాడు. దీంతో ఆర్చర్‌కు బ్రిటిష్ పాస్‌పోర్ట్ కూడా ఉంది. అయితే అదున్నంతమాత్రాన అతను నేరుగా ఇంగ్లాండ్‌కు ఆడేయలేదు. అసలు ఆర్చర్‌కు ఇంగ్లాండ్‌కు వచ్చే, ఆ దేశానికి ఆడే ఉద్దేశం కొన్నేళ్ల కిందటి వరకు లేనే లేవు. అతను పుట్టింది పెరిగింది బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో. అతడి తండ్రి ఎన్నో ఏళ్ల కిందటే వచ్చి ఇక్కడ స్థిరపడ్డాడు. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్నాక వెస్టిండీస్‌కు ఆడటం లక్ష్యంగా పెట్టుకున్నాడు ఆర్చర్. వయసు విభాగాల్లో సత్తా చాటిన అతను.. వెస్టిండీస్ తరఫున అండర్-19 ప్రపంచకప్ ఆడాలని ఆశపడ్డాడు. అయితే ఆల్‌రౌండర్‌గా సత్తా చాటుకున్నప్పటికీ అతడికి సెలక్టర్లు అవకాశమివ్వలేదు. ఇది అతడిని చాలా బాధపెట్టింది. అదే సమయంలో వెన్ను గాయం ఆర్చర్‌ను ప్రమాదంలో పడేసింది.

### అతడి పుణ్యమా అని..

ఈ రోజు ఆర్చర్ ఇంగ్లాండ్‌కు ఆడుతున్నాడంటే అందుకు ముఖ్య కారణం క్రిస్ జోర్డాన్. అతను కూడా కరీబియన్ క్రికెటరే. అయితే చాలా ఏళ్ల కిందట వచ్చి ఇంగ్లాండ్‌లో స్థిరపడ్డాడు. దేశవాళీల్లో సత్తా చాటి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ఐపీఎల్‌లోనూ అతడి ఆట చూశాం. అనుకోకుండా ఒకసారి జోర్డాన్‌ను కలవడం ఆర్చర్ జీవితాన్ని మలుపు తిప్పింది. వెస్టిండీస్ క్రికెట్లో తనకు అన్యాయం జరిగిందని బాధ పడుతున్న అతను.. అలిగి ఇంగ్లాండ్ వెళ్లిపోవాలనుకున్నాడు. జోర్డాన్‌ను 'నేను కూడా నీలా ఇంగ్లాండ్‌కు ఆడొచ్చా' అని అడిగాడు. తనకు బ్రిటిష్ పాస్‌పోర్ట్ ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించాడు. గాయం నుంచి కోలుకుంటున్న ఆర్చర్‌ను ఒకసారి నెట్స్‌లో బౌలింగ్ చేసి చూపమన్నాడు జోర్డాన్. అతడి నైపుణ్యం ఆకట్టుకుంది. దీంతో ఇంగ్లిష్ కౌంటీల్లో తాను ప్రాతినిధ్యం వహించే ససెక్స్ క్లబ్ యాజమాన్యానికి ఆర్చర్ గురించి చెప్పాడు. సానబడితే క్లబ్‌లో కీలక ఆటగాడవుతాడని చెప్పాడు. తర్వాత అక్కడి కోచ్ మార్క్ రాబిన్సన్ ఆర్చర్‌ను రప్పించి.. బౌలింగ్, బ్యాటింగ్ పరీక్షించాడు. అతడినీ ఈ కుర్రాడి ప్రతిభ ఆకట్టుకుంది. ఈ క్లబ్ సాయంతోనే ఆర్చర్ వెన్ను గాయం నుంచి కూడా కోలుకున్నాడు.

### ఐపీఎల్ రేటు అదరహో..

అవకాశం దక్కడం కాదు.. దాన్ని సద్వినియోగం చేసుకోవడం కీలకం. ఆర్చర్ ఈ విషయంలో ఎప్పుడూ ముందే ఉంటాడు. 2016లో కౌంటీ క్రికెట్ ఆరంభించిన అతను.. ఆ సీజన్ అయ్యేసరికి హీరో అయిపోయాడు. బంతితో, బ్యాటుతో మెరుపులు మెరిపించిన తన పేరు కౌంటీల్లో మార్మోగేలా చేశాడు. దాదాపు 150 కిలోమీటర్ల వేగం, కచ్చితత్వంతో కూడిన అతడి బంతులకు బ్యాట్స్‌మెన్ బాగా ఇబ్బంది పడ్డారు. ఓ మ్యాచ్‌లో 8వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి 72 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో అప్పటిదాకా ఆర్చర్‌కు కాంట్రాక్టు ఇవ్వని ససెక్స్.. వెంటనే ఒప్పందం చేసుకుంది. వరుసగా రెండో సీజన్లోనూ రాణించడంతో అతడిపై ఐపీఎల్ ఫ్రాంఛైజీల కన్ను పడింది. గత ఏడాది రాజస్థాన్ రాయల్స్ విపరీతమైన పోటీ మధ్య ఆర్చర్‌ను దాదాపు రూ.7 కోట్ల రేటు పెట్టి సొంతం చేసుకోవడం విశేషం.

### ధనాధన్ ఫటాఫట్

కౌంటీల్లో, ఐపీఎల్‌లో ఆర్చర్ మెరుపులు చూశాక అతను ఏదో ఒక రోజు ఇంగ్లాండ్‌కు ఆడటం ఖాయం అనుకున్నారంతా! కానీ ఆ రోజులు ఇంత త్వరగా వస్తాయని ఆర్చర్ సైతం ఊహించి ఉండడు. విదేశీయుడెవరైనా వచ్చి నేరుగా ఇంగ్లాండ్‌కు ఆడేస్తానంటే కుదరదు. ఏడేళ్ల పాటు బ్రిటన్ పౌరుడిగా కొనసాగాలి. ఆ లెక్కన ఆర్చర్ ఇంగ్లాండ్‌కు ఆడేందుకు ఇంకో నాలుగేళ్లు ఎదురు చూడాల్సింది. కానీ అతడి కోసమే అన్నట్లుగా ఇంగ్లాండ్ బోర్డు నిబంధనను మార్చింది. ఏడేళ్ల వ్యవధిని మూడేళ్లకు కుదించింది. దీంతో ఈ ఏడాది మార్చిలోనే ఆర్చర్ ఇంగ్లాండ్‌కు ఆడేందుకు అర్హత సాధించాడు. అతడి ప్రతిభ ఇంగ్లిష్ సెలక్టర్లను ఎంతో కాలం ఆపలేదు. ఐపీఎల్‌లో అదరగొడుతున్న ఆర్చర్‌ను తర్వాతి నెలలోనే పాకిస్థాన్, ఐర్లాండ్ సిరీస్‌లకు ఎంపిక చేశారు. మేలో అతను అంతర్జాతీయ అరంగేట్రం చేసేశాడు. ఆడిన కొన్ని మ్యాచ్‌ల్లోనే సత్తా చాటుకున్న అతడిని ప్రపంచకప్‌కూ ఎంపిక చేయక తప్పలేదు. ముందు ప్రకటించిన ఇంగ్లాండ్ ప్రపంచకప్ జట్టులో ఆర్చర్ లేడు. కానీ రెండో దశలో అతడికి అవకాశం దక్కింది. ఆర్చర్‌కు చోటివ్వడం కోసం జట్టులో ఏ ఆటగాడినైనా తప్పించవచ్చని మాజీ ఆటగాడు ఫ్లింటాఫ్ చెప్పడం అతడిపై ఉన్న అంచనాలకు అద్దం పట్టేదే. ఈ అంచనాల్ని నిలబెడుతూ ప్రపంచకప్‌లో నిలకడగా రాణించాడు. టోర్నీ అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. ఇక ప్రపంచకప్ ఫైనల్ సూపర్ ఓవర్లో ఆర్చర్ ఒత్తిడి మధ్య ఎంత గొప్పగా బౌలింగ్ చేశాడో తెలిసిందే. ప్రపంచకప్ గెలవాలన్న దశాబ్దాల కలను నెరవేర్చి కష్టకాలంలో తనను ఆదుకున్న ఇంగ్లాండ్‌కు గొప్ప బహుమతే ఇచ్చాడు ఆర్చర్. ఈ ప్రదర్శన చూశాక ఇప్పుడు యాషెస్‌లోనూ అతడికి అవకాశమిచ్చింది ఇంగ్లిష్ బోర్డు.




### గురు @ విజేత

### క్రికెట్లో ఒక దేశానికి చెందిన ఆటగాడు.. ఇంకో దేశానికి ఆడొచ్చా?

ఒక దేశ జాతీయ జట్టుకు ఓ ఆటగాడు ప్రాతినిధ్యం వహించేందుకు ఐసీసీ కొన్ని నిబంధనలు పెట్టింది. ఆ వ్యక్తి ఆ దేశంలో జన్మించి ఉండాలి. లేదా ఆ దేశ పౌరసత్వం కలిగి ఉండాలి. లేదా చివరి నాలుగేళ్లలో ఏడాదికి కనీసం 183 రోజుల చొప్పున ఆ దేశంలో నివసించి ఉండాలి. ఈ మూడు షరతుల్లో దేనికి లోబడి ఉన్నా ఆ ఆటగాడిని ఐసీసీ ఆ దేశం తరఫున పోటీ పడేందుకు అనుమతిస్తుంది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో నిబంధనల్ని ఐసీసీ సడలిస్తుంది కూడా. 2011 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్ ఆటగాడైన ఎడ్ జాయ్స్‌ను ఐర్లాండ్ తరఫున పోటీ పడేందుకు ఇలాగే అనుమతించింది. అతడికి ఐరిష్ మూలాలుండటంతో పై మూడు షరతుల్లో వేటికీ లోబడి లేకున్నా ఐర్లాండ్‌కు ఆడేందుకు జాయ్స్‌ను అనుమతించింది ఐసీసీ. అయితే ఐసీసీ షరతులతో సంబంధం లేకుండా ఒక విదేశీయుడిని తమ దేశం తరఫున ఆడించే విషయంలో ఏ దేశానికా దేశంలో క్రికెట్ బోర్డులు ప్రత్యేకంగా నిబంధనలు పెట్టుకున్నాయి. భారత్ విషయానికొస్తే.. మన దేశ పౌరసత్వం ఉన్న వాళ్లనే ఏ క్రీడలో అయినా జాతీయ జట్టుకు ఆడేందుకు అనుమతిస్తారు. భారత క్రీడా మంత్రిత్వ శాఖ 2008లో ఈ మేరకు నిబంధన తెచ్చింది. దాన్ని అన్ని క్రీడా సంఘాలూ అనుసరిస్తున్నాయి. బీసీసీఐ కూడా మినహాయింపేమీ కాదు. విదేశీ మూలాలున్నప్పటికీ భారత్‌లో స్థిరపడి ఇక్కడి పౌరసత్వం పొందిన రోజర్ బిన్నీ, రాబిన్ సింగ్ లాంటి వాళ్లు భారత్‌కు ఆడారు. అయితే ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాల మాదిరి కొన్నేళ్లు దేశంలో నివసిస్తే.. జాతీయ జట్టుకు ఆడే అర్హత పొందే అవకాశం భారత్‌లో లేదు. ఇంగ్లాండ్ ఇంతకుముందు తమ దేశంలో ఏడేళ్లు నివసించిన ఆటగాడిని జాతీయ జట్టులో ఆడేందుకు అనుమతించేది. ఈ మధ్యే ఆ వ్యవధిని మూడేళ్లకు కుదించింది. దీంతో అండర్-19 స్థాయి వరకు వెస్టిండీస్‌కు ఆడిన జోఫ్రా ఆర్చర్.. ఇప్పుడు ఇంగ్లాండ్‌కు ప్రాతినిధ్యం వహించగలుగుతున్నాడు. ప్రస్తుత ఇంగ్లాండ్ జట్టులోని ఇయాన్ మోర్గాన్, మొయిన్ అలీ, అదిల్ రషీద్.. మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ సహా చాలామందే విదేశీయులు ఇంగ్లాండ్‌కు వచ్చి కొన్నేళ్లు దేశవాళీల్లో ఆడి.. ఆపై జాతీయ జట్టుకు ఎంపికైన వాళ్లే. ఆస్ట్రేలియా జట్టులో ఖవాజా, న్యూజిలాండ్ టీంలో ల్యూక్ రాంకీ కూడా ఈ కోవలోని వాళ్లే. ఒక ఆటగాడు రెండు దేశాలకు ప్రాతినిధ్యం వహించిన ఉదంతాలు ప్రపంచ క్రికెట్లో చాలానే ఉన్నాయి. ఈ కోవలో 26 మంది ఆటగాళ్లుండటం విశేషం.

ఈనాడు సినిమా


శ్రియ


చిరంజీవి


రాధిక, కీర్తి సురేష్


చిరంజీవి ముందు మోకాళ్లపై కూర్చొని అభినందనలు అందుకుంటున్న కీర్తి

# 'రంగస్థలం'కి పురస్కారాల పంట

● ఉత్తమ నటుడు రామ్‌చరణ్ ● ఉత్తమ నటి కీర్తిసురేష్

● అట్టహాసంగా దోహాలో సైమా వేడుక

ప్రేక్షకుల మనసుల్ని గెలిచి... బాక్సాఫీసు దగ్గర వసూళ్ల వర్షం కురిపించిన 'రంగస్థలం' చిత్రానికి పురస్కారాల పంట పండింది. సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా)- 2019లో 'రంగస్థలం' 9 పురస్కారాల్ని సొంతం చేసుకోవడం విశేషం. అందులో కథానాయకుడిగా నటించిన రామ్‌చరణ్ ఉత్తమ నటుడుగా నిలిచారు. చిత్రాన్ని తెరకెక్కించిన సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా, కథానాయిక సమంత విమర్శకుల విభాగంలో ఉత్తమ నటిగా, అనసూయ ఉత్తమ సహాయ నటిగా, దేవిశ్రీప్రసాద్ ఉత్తమ సంగీత దర్శకుడిగా, రత్నవేలు ఉత్తమ ఛాయాగ్రాహకుడిగా, చంద్రబోస్ ఉత్తమ గీత రచయితగా (ఎంతసక్కగున్నావే... పాటకిగానూ), ఎం.ఎం.మానసి (రంగమ్మా... మంగమ్మా పాటకి) ఉత్తమ గాయనిగా, మౌనిక రామకృష్ణ ఉత్తమ కళా దర్శకుడిగా పురస్కారాల్ని సొంతం చేసుకొన్నారు. ఖతార్ రాజధాని దోహాలో 'సైమా - 2019' వేడుక అట్టహాసంగా జరిగింది. ఇందులో 'రంగస్థలం' తర్వాత 'మహానటి', 'ఆర్ఎక్స్ 100' చిత్రాలు ఎక్కువ పురస్కారాల్ని సొంతం చేసుకొన్నాయి. ఉత్తమ చిత్రంగా 'మహానటి' నిలవగా, అందులో సావిత్రిగా నటించిన కీర్తి సురేష్ ఉత్తమ నటిగా, రాజేంద్రప్రసాద్ ఉత్తమ సహాయ నటుడిగా పురస్కారాలు గెలుచుకొన్నారు. 'ఆర్ఎక్స్ 100' చిత్రానికిగానూ ఉత్తమ పరిచయ దర్శకుడిగా అజయ్ భూపతి, ఉత్తమ పరిచయ నటిగా పాయల్ రాజ్‌పుత్, ఉత్తమ గాయకుడిగా అనురాగ్ కులకర్ణి (పిల్లా రా... పాటకి)కి పురస్కారాలు లభించాయి. 'గీత గోవిందం'లో నటనకిగానూ విజయ్ దేవరకొండ విమర్శకుల విభాగంలో ఉత్తమ నటుడిగానూ, పాపులర్ సెలబ్రిటీ ఆన్ సోషల్ మీడియా పురస్కారాల్నీ స్వీకరించారు. ఉత్తమ హాస్యనటుడిగా సత్య (ఛలో), ఉత్తమ ప్రతినాయకుడిగా శరత్‌కుమార్ (నాపేరు సూర్య నా ఇల్లు ఇండియా), ఉత్తమ పరిచయ నటుడుగా కల్యాణ్‌దేవ్ (విజేత), జ్యూరీ స్పెషల్ అప్రిసియేషన్ పురస్కారాన్ని సుధీర్‌బాబు సొంతం చేసుకొన్నారు. ప్రముఖ కథానాయకుడు చిరంజీవి ఈ వేడుకలకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతులమీదుగా పలువురు నటులు పురస్కారాల్ని స్వీకరించారు. ఉత్తమ నటుడి అవార్డుని రామ్‌చరణ్ తరపున చిరంజీవి స్వీకరించారు. ఉత్తమనటి పురస్కారాన్ని కీర్తి సురేష్‌కు అందించారు రాధిక. సావిత్రిని గుర్తు చేసే చీరకట్టుతో వేడుకకి హాజరైన కీర్తి సురేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమెని చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాయల్ రాజ్‌పుత్, శ్రియ, రాయ్ లక్ష్మి, నిధిఅగర్వాల్ ఆటపాటలతో అలరించారు.



కన్నుగీటి సందడి చేస్తున్న విజయ్ దేవర కొండ, అనసూయ


పాయల్ రాజ్‌పుత్

రాయ్ లక్ష్మి


నిధి అగర్వాల్

## 'సైరా..'లో పవన్ గళం

చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'సైరా నరసింహారెడ్డి' చిత్రంలో పవన్ కల్యాణ్ గళం వినిపించనుంది. బ్రిటిష్ పాలనకి ఎదురొడ్డి పోరాడిన యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఘనతని పవన్‌కల్యాణ్ తన గళం ద్వారా పరిచయం చేయనున్నారు. ఈ చిత్రం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం ఆధారంగానే తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. చిత్రం కోసం పవన్ చెప్పిన మాటలు భావోద్వేగంతో కూడుకొని ఉంటాయని, అన్న చిరంజీవి సమక్షంలోనే ఆయన గళాన్ని అందించారని చిత్ర వర్గాలు స్పష్టం చేశాయి. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో, రామ్ చరణ్ నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఈ నెల 20న విడుదల కాబోతోంది. టీజర్‌లోనూ పవన్ గొంతు వినిపించనుంది. చిత్రాన్ని అక్టోబరు 2న విడుదల చేయనున్నారు.


పవన్‌కల్యాణ్

### గీతోపదేశం

మాతో ఏమవుతుందనీ
మేమేం సాధిస్తామనీ
ముసుగేసుకు పడుకుంటారా
మసకల్లో బతికేస్తారా
చేద్దాం ఇక ఏదో పనీ
శ్రమ చిందితే సుఖముందనే
చక్కని మాటని చుక్కలు వినవీ

గీతం: నా పాటే హాయ్‌నా...,
చిత్రం: ఉగాది,
రచన: చంద్రబోస్,
– పంపినవారు: బి.సువర్ణ, పలాస

## ప్రతి మలుపుకీ చప్పట్లు కొడుతున్నారు


అడివి శేష్


రెజీనా

"మేం అనుకొన్నట్టుగానే మా సినిమాలోని ప్రతి జోక్‌కీ ప్రేక్షకులు నవ్వుతున్నారు, ప్రతి మలుపుకీ చప్పట్లు కొడుతున్నార"న్నారు అడివి శేష్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఎవరు'. రెజీనా కథానాయిక. రామ్‌జీ దర్శకత్వం వహించారు. పెరల్ వి.పొట్లూరి, పరమ్ వి.పొట్లూరి, కెవిన్ అన్నె నిర్మాతలు. గురువారం విడుదలైన ఈ చిత్రానికి లభిస్తున్న స్పందన పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. నైజాంలో చిత్రాన్ని పంపిణీ చేసిన నిర్మాత దిల్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ "దిల్ రాజు నిర్మించిన 'ఎవడు' సినిమాకీ, ఈ 'ఎవరు'కి ఒక లింక్ ఉంది. 'ఎవడు'లో నేను ప్రతినాయకుడిగా నటించాలని ప్రయత్నించా. కానీ కుదరలేదు. అప్పుడు నేనా స్థాయికి ఎదగలేదు కూడా. 'ఎవరు' చూశాక దిల్‌రాజు ఫోన్ చేసి 'నా సంస్థలో సినిమా ఎప్పుడు చేద్దాం' అని అడిగారు. అది నాకు బాగా సంతోషాన్నిచ్చిన విషయం. 'గూఢచారి' కంటే మూడు రెట్లు ఎక్కువ వసూళ్లతో ఈ సినిమా ప్రారంభమైంది" అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ "మన దగ్గర ప్రతిభ ఉంటే ఏదైనా చేసి అనుకొన్నది సాధించొచ్చని ఈ తరానికి చెప్పిన నటుడు శేష్. నటుడిగా తనని తాను నిరూపించుకొన్నాడు. తను చేసిన 'ఎవరు' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇన్ని మలుపులతో ప్రేక్షకుల్ని థ్రిల్ చేసిన ఇలాంటి సినిమా ఈమధ్య కాలంలో రాలేదు. మేం నైజాంలో విడుదల చేసినందుకు ఆనందంగా ఉంది. మా సంస్థలో సినిమా చేయమని శేష్‌ని ఆహ్వానిస్తున్నా. ఇలాంటి కాన్సెప్టులతో సినిమా చేయడానికి సిద్ధంగా ఉన్నాం" అన్నారు. రెజీనా మాట్లాడుతూ "సీటు అంచున కూర్చుని చూసే సినిమా అంటుంటారు కదా, అలాంటి అనుభవాన్ని వందశాతం ఇస్తున్న చిత్రమిది. థియేటర్లలో సినిమాని ఆస్వాదిస్తున్న ప్రేక్షకుల్ని చూసినప్పుడు చక్కటి అనుభూతి కలిగింది" అన్నారు.

### పంచ్ డైలాగ్

మనం డబ్బు వెంట పరిగెడితే అది మనకన్నా వేగంగా పరిగెడుతుంది. అదే మనం డబ్బుని వదిలేసి పరిగెడితే అదే మన వెంట పరిగెడుతూ వస్తుంది.

చిత్రం: మహర్షి, – పంపినవారు: విష్ణువర్ధన్, ఈమెయిల్

## ఇలాంటి మాస్ పాత్రని ఎప్పుడూ చేయలేదు

– శర్వానంద్


సుధీర్‌వర్మ, శర్వానంద్, పి.డి.వి.ప్రసాద్

"ప్రేక్షకులకు మంచి కథనంతో పాటు యాక్షన్‌కి ప్రాధాన్యమున్న ఓ సినిమాని ఇవ్వాలనుకొనే 'రణరంగం' చేశాం. ఇందులో చేసిన మాస్ పాత్రని ఇదివరకెప్పుడూ చేయలేదు. చూస్తున్నప్పుడు నాకు నేనే నచ్చా" అన్నారు శర్వానంద్. ఆయన కథానాయకుడిగా, సుధీర్‌వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రణరంగం'. కాజల్, కల్యాణి ప్రియదర్శన్ కథానాయికలు. సూర్యదేవర నాగవంశీ నిర్మాత. గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం మంచి వసూళ్లు సాధిస్తున్న సందర్భంగా శుక్రవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. చిత్ర సమర్పకుడు పి.డి.వి.ప్రసాద్ మాట్లాడుతూ "1985లో గిరిబాబు దర్శకత్వంలో వచ్చిన 'రణరంగం' చిత్రాన్ని మేమే నిర్మించాం. అప్పట్లో ఆ చిత్రం చక్కటి విజయాన్ని సొంతం చేసుకొంది. ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా శర్వానంద్ బాగా నటించాడని, మనుషుల మధ్య అనుబంధాన్ని బాగా చూపించారని అంతా ప్రశంసిస్తున్నారు. తొలి రోజే రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.7.50 కోట్ల గ్రాస్ వసూళ్లు లభించాయి" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "నేను దర్శకత్వం చేసిన ఏ సినిమాకీ రానన్ని ఫోన్ కాల్స్ ఈ సినిమా విడుదల తర్వాత వచ్చాయి. ప్రారంభ వసూళ్లు ఈస్థాయిలో రావడానికి కారణం శర్వానే" అన్నారు. శర్వానంద్ మాట్లాడుతూ "నిర్మాతలు నాపై పెట్టిన నమ్మకానికి రుణపడి ఉంటా. ఇంత మంచి వసూళ్లు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. కల్యాణికీ, నాకూ మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింద"న్నారు. ఈ కార్యక్రమంలో నటుడు రాజా, ఛాయాగ్రాహకుడు దివాకర్ మణితో పాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

## గరమ్ గరమ్


అతిథి, యోగేశ్వర్

యోగేశ్వర్ కథానాయకుడిగా సాయి శివాజీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పరారి'. రన్ ఫర్ ఫన్... అనేది ఉపశీర్షిక. అతిథి కథానాయిక. జీవీవీ గిరి నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో చిత్రీకరణ సాగుతోంది. గరమ్ గరమ్... అంటూ సాగే ఓ ప్రత్యేక గీతాన్ని కథానాయకుడు, మినాల్‌పై తెరకెక్కిస్తున్నారు. భాను నృత్య దర్శకుడు. రవి అంబట్ల రాసిన ఈ గీతానికి మహిత్ నారాయణ్ స్వరకర్త. సెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ "వినోదాత్మకంగా సాగే కుటుంబ కథా చిత్రమిది. హైదరాబాద్, బ్యాంకాక్‌లో చిత్రీకరణ జరిపాం" అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "ఉత్కంఠ రేకెత్తించడంతో పాటు థ్రిల్‌కి గురిచేసే అంశాలున్న చిత్రమిది. సుమన్ పోలీసు అధికారి పాత్రలో, అలీ మరో కీలక పాత్రలో నటించార"న్నారు. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయన్నారు సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్.

## ఆ కోరిక 'జోడి'తో నెరవేరింది


ఆది సాయికుమార్, శ్రద్ధాశ్రీనాథ్

"వాస్తవికతతో కూడిన కథతో సినిమా చేయాలని ఎప్పట్నుంచో ఉండేది. ఆ కోరిక 'జోడి'తో నెరవేరింది" అన్నారు ఆది సాయికుమార్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమిది. శ్రద్ధాశ్రీనాథ్ కథానాయిక. విశ్వనాథ్ అరిగెల దర్శకత్వం వహించారు. పద్మజ, సాయి వెంకటేష్ గుర్రం నిర్మాతలు. సెప్టెంబరు 6న చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించింది. ఆది సాయికుమార్ మాట్లాడుతూ "ఈ సమయంలో నాకు కావాలనిపించిన కథ ఇది. శ్రద్ధా, నరేష్, వెన్నెల కిషోర్ లాంటి మంచి నటులతో కలిసి నటించడం సంతోషాన్నిచ్చింది. కచ్చితంగా ఈ చిత్రంతో ప్రేక్షకులకు వినోదం పంచుతాం" అన్నారు. శ్రద్ధాశ్రీనాథ్ మాట్లాడుతూ "తెలుగు ప్రేక్షకులు 'జెర్సీ'తో నాపై చూపించిన ప్రేమని ఎప్పటికీ మరిచిపోలేను. దర్శకుడు విశ్వనాథ్ కథని, పాత్రల్ని బాగా డిజైన్ చేశారు. ఈ సినిమాతో నాకు మంచి జ్ఞాపకాలు ఉన్నాయి" అన్నారు. "ఇందులోని చాలా సన్నివేశాల్ని నేను నిజ జీవితంలో చూశా. ఒక మంచి సినిమాలో నేను నటించానన్న తృప్తి ఉంది" అన్నారు నటుడు నరేష్. దర్శకుడు మాట్లాడుతూ "కథ చెప్పగానే నిర్మాత 'ఇది ఇప్పుడు చెప్పాల్సిన కథ' అన్నారు. ఆది, శ్రద్ధాశ్రీనాథ్ కూడా అదే అన్నారు. ఈ ముగ్గురి నమ్మకంతోనే ఈ చిత్రం తెరకెక్కింది. ఫణి సంగీతం ఆకట్టుకుంటుంది" అన్నారు. "సహజత్వంతో కూడిన సినిమా చేయాలనే ఈ కథని ఎంచుకొన్నాం. ప్రతి ఒక్కరూ తపనతో పనిచేశార"న్నారు నిర్మాత.

## ప్రేమలో పడితే


సోనాక్షి వర్మ, మణీందర్

మణీందర్ కథానాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'అమ్మాయి ప్రేమలో పడితే'. సోనాక్షి వర్మ నాయిక. హర్షవర్ధన్ నిర్మాత. చిత్రీకరణ పూర్తయింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "స్వచ్ఛమైన ప్రేమ కథలు ఎప్పుడు వచ్చినా ప్రేక్షకులు ఆదరిస్తారు. ఆ నమ్మకంతోనే తెరకెక్కిస్తున్న ప్రేమ కథ ఇది. ప్రేమలో పడిన అమ్మాయి మనోభావాలు ఎలా ఉంటాయో తెరపై అందంగా చూపించబోతున్నాం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే పాటల్ని విడుదల చేస్తామ"న్నారు. సంగీతం: చిన్నికృష్ణ.

పంచుకుందాం

## అందుకే ప్రేమించా!

నువ్వు... ఆమె కోసమే పుట్టావు
ఆమె కోసమే జీవిస్తున్నావు
ఆమె నీ ప్రాణం... నీ సర్వస్వం కూడా
నీ ఊపిరి ఆగిపోయేంతవరకూ
ఆమె నీ ఊపిరని నాకు తెలుసు



నీ మనసంతా ఆమే ఉన్నా
నేను మాత్రం నిన్నే ప్రేమిస్తుంటా
ఎందుకంటే...
నువ్వు ప్రేమించేది...దేశమాతను
నేను ప్రేమించేది... సైనికుడిని

– ఎన్.లక్ష్మి, హైదరాబాద్

ఫ్యాషన్

## అమ్మాయిలతో పోటీ

అమ్మాయిల దుస్తులకు ఎన్ని రంగులో... ఎన్నెన్ని హంగులో. మరి మా సంగతేంటి? అయితే లేత రంగులు లేదా గళ్ల షర్టులు ఇంతేగా! అని చాలామంది అబ్బాయిలు తెగ మదనపడిపోతుంటారు. అలాంటివాళ్లను దృష్టిలో పెట్టుకుని రూపొందించినవే ఈ షర్టులు. వీటి మీద సాదాసీదా గీతలు, గళ్లేకాదు చెట్లు, ఆకులు, పువ్వులు, సుందర దృశ్యాలూ ఉంటాయి. బుద్ధుడి ముఖం డిజైన్‌తో ఉన్న టాప్స్ వేసుకోవడం ఇప్పుడు అమ్మాయిలకు ఫ్యాషనైంది. చీరలు, బ్లౌజుల మీదా బుద్ధుడి ముఖం దర్శనమిస్తుంది. అదే డిజైన్‌తో షర్టులూ వస్తున్నాయి. అమ్మాయిలకు పోటీగా పెద్దపెద్ద డిజైన్లు, బోర్డర్లు ఉన్న షర్టులను అబ్బాయిలూ వేసుకుని హడావిడి చేసేస్తున్నారు.








**యోగా, ధ్యానం అంటే.. ఏవో కొన్ని ఆసనాలు వేయడం.. కళ్లు మూసుకుని కూర్చోవడం.. అంతేగా! అనుకుంటారు కొందరు యువత. కానీ, యోగా ఒక పరిపూర్ణమైన ఫిట్‌నెస్ మంత్రా అని.. శ్రద్ధగా సాధన చేస్తే సిక్స్‌ప్యాక్ చేయొచ్చని చెబుతున్నాడీ యువ యోగా గురు. చెప్పడమే కాదు.. తనే చేసి చూపాడు. ఫిట్‌నెస్ అంటే కేవలం శారీరకంగా ఫిట్‌గా ఉండడం మాత్రమే కాదు. మానసికంగానూ ఉల్లాసంగా ఉన్నప్పుడే పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్టు అని యువతకి ప్రేరణ కలిగిస్తున్నాడు. శ్రీశ్రీ రవిశంకర్ స్థాపించిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'లో యోగా ట్రైనర్‌గా పని చేస్తున్న కార్తీక్‌ని 'ఈతరం' పలకరిస్తే తన ఆధ్యాత్మిక ప్రయాణంతో పాటు.. యోగాతో ఫిట్‌నెస్ ఫార్ములాల్ని వివరించాడిలా...**

# యోగాతో సిక్స్‌ప్యాక్

యువ యోగా గురు మయూర్ కార్తీక్

'మాది తమిళనాడు. మధ్య తరగతి కుటుంబం. చిన్నప్పటి నుంచి అన్నింటిలో ఫస్టే.. స్కూల్‌లో మొదటి ర్యాంకు, కాలేజీ చదువులోనూ అంతే. ఉన్నత చదువులో మంచి కాలేజీలో సీటు. అక్కడికెళ్లాక తెలిసింది ఇక్కడున్న వారంతా టాపర్లే అని. అప్పుడు అసలైన పోటీ మొదలయ్యింది. గెలుపోటములంటే ఎలా ఉంటాయో తెలిసింది. బీటెక్ తర్వాత అందరి కుర్రాళ్ల మాదిరే ఏం చేయాలా? అని ఆలోచిస్తూ... ఫిల్మ్ మేకింగ్ వైపు వెళ్లా. కొన్ని షార్ట్‌ఫిల్మ్‌లు తీశా. ఆ జర్నీ సాగుతున్నప్పుడు ఎన్నో ఎత్తుపల్లాలు చూశా. ఓడినప్పుడు నాతో నాకు పోరాటం. ఏం చేయాలో తోచేది కాదు. బాధ, కోపం ఇలా ఒకదానిపై ఒకటి. ఆ సమయంలో నాకు దొరికిన ఆయుధం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా. సాధనతో నాలో మరో కొత్త వ్యక్తి పుట్టినట్టు అనిపించింది. అప్పటివరకూ చదివిన చదువు.. నేర్చుకున్న కళలు.. అన్నీ యోగాతో పరిపూర్ణమయ్యాయి. నేనేంటి? నాకు కావాల్సిందేంటి?.. ఇలా అన్ని ప్రశ్నలకూ సమాధానం ఆధ్యాత్మిక చింతనలోనే దొరికాయి. అందుకే.. చదువు తర్వాత వచ్చిన ఉన్నతమైన ఉద్యోగాలు నాకు గొప్పగా అనిపించలేదు. యోగానే నా జర్నీగా స్వీకరించా. నేను వెతుక్కున్న కిక్ ప్రపంచానికి పంచాలని నిర్ణయించుకున్నా. అప్పటినుంచి గురూజీ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో భాగమయ్యా. శ్రీశ్రీ స్కూల్ ఆఫ్ యోగాలో యోగా తరగతులు నిర్వహిస్తున్నా. ఇప్పటివరకూ సుమారుగా 1500మందికి పైగా యోగా టీచర్స్‌ని తయారుచేశా. దేశవిదేశాలు పర్యటిస్తూ యోగాలో శిక్షణనిస్తున్నా. ఇప్పుడూ అదే బాధ్యత నిమిత్తం హైదరాబాద్ వచ్చా.

### చూస్తుండగానే..

యువతకి యోగాపై ఉన్న దృక్కోణం ఇప్పుడిప్పుడే మారుతోంది. శారీరకంగా ఒనగూడే ప్రయోజనాల్ని ప్రాక్టికల్‌గా తెలుసుకుంటున్నారు. ఒకప్పుడు నేనూ ఇలా తెలుసుకున్నా. బరువు చాలా ఎక్కువ ఉండేవాడిని. తగ్గాలని చాలా రోజులు జిమ్‌కెళ్లాను. జిమ్‌లో చాలా కసరత్తులు చేశా. సిక్స్‌ప్యాక్ చేయాలనుకున్నా. ప్రయత్నించా కానీ, ఏదో తెలియని ఒత్తిడి వెంటాడేది. కాస్తో కూస్తో బరువు తగ్గినా కిక్ దొరికేది కాదు. యోగాలోకి వచ్చాక ఫిట్‌నెస్‌పై నాకున్న అభిప్రాయం పూర్తి భిన్నంగా మారింది. నా శరీరాన్ని అర్థం చేసుకోగలిగా. రోజూ సూర్యనమస్కారాలు, యోగాసనాలు (నౌకాసనం, ఉత్థాన పాదాసనం) చేశా. శరీరం, మనసుని ఒకే తాటిపైకి తెచ్చి చేసే సాధన అది. మునుపెన్నడూ లేని విధంగా శరీరాన్ని అర్థం చేసుకోవడం మొదలెట్టా. అనవసర కొవ్వు రోజురోజుకీ కరగడం నాకు తెలిసేది. మజిల్ ఫిట్‌నెస్ పెరిగింది. చూస్తుండగానే సిక్స్‌ప్యాక్ వచ్చేసింది. రోజుకి 108 సూర్యనమస్కారాలు చేశాను. అలా రెండున్నర నెలల్లో జిమ్‌కి వెళ్లి ఎలా అవ్వాలనుకున్నానో అలానే మారా.

– నిఖిల్ గెంటిల

### వచ్చినవి ఎప్పటికీ పోవు..

జిమ్‌కి వెళ్లి బరువులు ఎత్తడం ద్వారా మనకి కావాల్సిన ఫిట్‌నెస్‌ని సాధించొచ్చు. అయితే, నిత్యం క్రమం తప్పకుండా జిమ్ చేస్తూనే ఉండాలి. మానేస్తే.. శరీరం అసాధారణంగా గతి తప్పుతుంది. మీరు ఊహించని రీతిలో బరువు పెరుగుతారు. సూర్యనమస్కారాలు, ఆసనాలు చేయటం ద్వారా ఒకసారి సిక్స్‌ప్యాక్ వచ్చిందంటే తిరిగిపోదు. ఎందుకంటే.. సాధారణ పద్ధతిలో శరీరం దృఢత్వాన్ని పొందుతుంది. ఆధ్యాత్మిక చింతనతో చేసే సాధన ఏదైనా.. శరీరం వేగంగా స్పందిస్తుంది. మంచి ఫిట్‌నెస్‌నూ సంపాదించొచ్చు. కేవలం ఫిట్‌నెస్ మాత్రమే కాకుండా మన శరీరంపై పట్టు సంపాదించగలుగుతాం. ఒక్కొక్కరి శారీరక స్వభావాన్ని బట్టి వారి శరీర ఎదుగుదల ఉంటుంది. ఒకరికి సిక్స్‌ప్యాక్ రావటానికి సంవత్సరం పట్టొచ్చు లేదా రెండేళ్లు పట్టొచ్చు. నిజానికి బరువు తగ్గడం కూడా మన శ్వాసపైనే ఆధారపడి ఉంటుంది. అలాగే మంచి ఆహారం తీసుకోవడమూ అవసరమే. ఎక్కువ పోషకవిలువలున్న శాకాహారం తీసుకొని కూడా మంచి ఫిట్‌నెస్ సాధించొచ్చు. ఆకలేసినపుడు తప్పక ఆహారం తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారం తగ్గించి పోషకవిలువలు సమృద్ధిగా ఉన్న కాయగూరలు ఎక్కువగా తీసుకోవటం ఉత్తమం. మైదా, షుగర్ తదితర ఆహారపదార్థాలకు దూరంగా ఉండటం మంచిది.



### భావోద్వేగాల నియంత్రణలో...

నేటి తరానికి బాధ్యతలు పెరిగిపోయాయి. మల్టీ టాస్కింగ్ చేయాలి. నెగ్గుకురావాలి. దీంతో అధిక ఒత్తిడి, కోపం, చిరాకు వంటివి ఒక్కోసారి వారిని డిప్రెషన్‌లోకి నెట్టేస్తున్నాయి. దాని పర్యవసానాలు మనం చూస్తూనే ఉన్నాం. వాటన్నింటినీ జయించాలంటే? యోగా ఓ మంచి ఔషధం. శారీరకంగానే కాకుండా మానసికంగానూ అనేక లాభాలున్నాయి. మీకో విషయం తెలుసా? మన ఒత్తిడిని నియంత్రించేది మన శ్వాసే. మనం ఆనందంగా ఉన్నపుడు, బాధలో ఉన్నప్పుడు మన శ్వాసలో మార్పు ఉంటుంది. మన ఎమోషన్స్‌కి, మన శ్వాసకి అనులోమ సంబంధం ఉంటుంది. కోపం, బాధ వంటివి కంట్రోల్ చేయాలంటే శ్వాసని అదుపులో ఉంచుకోగలగాలి. దానికి ధ్యానం, యోగా ప్రధాన మార్గం.



# నో అన్న నువ్వే..!




**2018** అక్టోబర్ 3. రోజులాగే నా ల్యాప్‌టాప్‌లో ఆఫీసు పనిలో నిమగ్నమయ్యా. ఇంతలో 'హాయ్' అనే ఫేస్‌బుక్ సందేశం. ఆ క్షణం నా కళ్లను నేనే నమ్మలేకపోయా. కళ్లు తడుముకొని మరోసారి చూశా. నిజమే.. ఆ మెసేజ్ వచ్చింది తన నుంచే. ఎగిరి గంతేసి రిప్లై ఇచ్చా. కానీ ఎలా మాట్లాడాలో తెలీని భయం. తనే చొరవ తీసుకొని నా జంకు పోగొట్టింది. ఆ ఆనందం నన్ను రెండు దశాబ్దాలు వెనక్కి తీసుకెళ్లింది.

అప్పుడు నేను పదోతరగతి పరీక్షలు రాసి పాలిటెక్నిక్ సీటు కోసం కోచింగ్‌లో జాయినయ్యా. అదే సెంటర్‌లో తానూ చేరింది. నిండు జాబిల్లిలాంటి గుండ్రని ముఖం, పెదాలపై చెరగని దరహాసం, వాలు జడతో నిదానంగా నడుస్తూ వచ్చేది. మళ్లీమళ్లీ చూడాలని మనసు పోరు పెడుతుంటే చాటుగా నిల్చొని తన రాక కోసం ఎదురు చూస్తుండేవాడిని.

క్లాస్‌లో ఎప్పుడూ తనే ఫస్ట్. ఆ స్థానం నేను దక్కించుకోవాలని తెగ ప్రయత్నించేవాడ్ని. కానీ ఎప్పుడూ నిరాశే మిగిలేది. ఆ అందం, అణకువ, చదువుల్లో చురుకు.. అన్నీ కలిసి నన్ను తనకి అభిమానిగా మార్చేశాయి. విపరీతమైన ఇష్టం పెంచేశాయి. తనూ ఒక్కోసారి నావంక చూస్తూ నవ్వేది. తనకూ నాలానే అనిపిస్తుందేమో.. ఎంతైనా అమ్మాయి కదా మొహమాట పడుతుంటుందని ఒకరోజు ధైర్యం చేసి చిన్న చీటీ మీద 'ఐ లవ్ యూ' అని రాసిచ్చా. మర్నాడు ఏం చెబుతుందోనని ఆ రాత్రి నాకు నిద్ర పడితే ఒట్టు. నా ప్రేమను అంగీకరిస్తుందా? తిడుతుందా? పెద్దవాళ్లకి చెబుతుందా? రకరకాల ఆలోచనలతో తెల్లారిపోయింది.

ఎప్పటిలాగే నిదానంగా నడుచుకుంటూ వచ్చి క్లాస్‌లో కూర్చుంది. ఊపిరి బిగబట్టి చూస్తున్నా. తనూ నావైపు చూసింది. కానీ ఆ ముఖంలో నన్ను చూసిన ప్రతిసారీ కనిపించే నవ్వు లేదు. మెల్లగా నాదగ్గరకొచ్చి నేనిచ్చిన చీటీనే నా చేతిలో పెట్టింది. వెనకవైపు 'అయామ్ సారీ' అని ఉంది. నా గుండె పగిలింది. కాళ్ల కింద భూమి కంపించినట్టు అనిపించింది. కాసేపటికే అర్థమైంది నేను తనని తప్పుగా అర్థం చేసుకున్నానని. తప్పు చేశాననే గిల్టీ ఫీలింగ్ మొదలైంది నాలో. తను మాత్రం మామూలుగానే ఉంది. గొడవ చేయలేదు. నా ప్రపోజల్ సంగతి ఎవరికీ చెప్పలేదు. తన ప్రవర్తన నాకో గుణపాఠం నేర్పింది. అప్పట్నుంచి జీవితంలో నేనెవరికీ ప్రపోజ్ చేయలేదు. నేను తన ముందు తల ఎత్తడానికి జంకేవాణ్ని. తను ఎప్పటిలానే ఫస్ట్ ర్యాంకుతో మంచి కాలేజీలో సీటు సంపాదించుకుంది. నేను అరకొర మార్కులతో ఓ కాలేజీలో సీటు సాధించి ఇంగ్లిషుపై ఉన్న భయంతో మధ్యలోనే చదువు ఆపేసి పొలం పనులకు అంకితమయ్యా.

తను దూరమైనా తన తలపులు నన్ను వదిలేవి కావు. ఎప్పటికప్పుడు తన గురించి ఆరా తీస్తుండేవాణ్ని. తను మంచి ర్యాంక్‌తో ఇంజినీరింగ్ పూర్తి చేసిందనీ, అంతా కలలు కనే మేటి ఎమ్మెన్సీ కంపెనీలో ఉద్యోగం సంపాదించిందని తెలిసింది. తనంటే నాకు చెప్పలేనంత ఇష్టం. అలాంటప్పుడు తనలా నేనూ ఎందుకు మంచి పొజిషన్‌లో ఉండకూడదనే కాంక్ష మొదలైంది. ఆమె ఎదుగుదలే నాకు స్ఫూర్తిపాఠమైంది. మళ్లీ పుస్తకం అందుకొని దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేశా. అనుక్షణం ఆమెనే గుర్తు చేసుకుంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేశా. ఆ కష్టం ఊరికే పోలేదు. మంచి కంపెనీలో ఉద్యోగం దక్కింది. పాలిటెక్నిక్ కోచింగ్ తర్వాత తనని నేరుగా కలిసింది లేదు. మాట్లాడిందీ లేదు. కానీ జీవితంలో పైకి రావాలని ఆశ కలిగింది మాత్రం తన వల్లే.

అలా దూరమైన నా స్ఫూర్తి ప్రదాత ఫేస్‌బుక్ ద్వారా మళ్లీ చేరువైంది. ఓరోజు ఇంటికి పిలిచింది. కంటికి రెప్పలా చూసుకునే భర్త, ముత్యాల్లాంటి పిల్లలతో ఉన్న ఆమె అందమైన కుటుంబాన్ని చూస్తే ముచ్చటేసింది. స్పష్టమైన ఆలోచనలు, మాటల్లో సున్నితత్వం, సెన్స్ ఆఫ్ హ్యూమర్, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం తనది. ఆ రోజు నేను తప్పు చేయకుండా ఉండుంటే ఇన్ని సంవత్సరాల స్నేహం కోల్పోయేవాడినే కాదు. మనకి స్ఫూర్తినిచ్చేవారు ఎక్కడో కాదు మన పక్కనే ఉంటారని తన ద్వారా తెలిసింది. నేస్తమా.. నేను మరింత ఎత్తుకు ఎదిగి నా విజయాన్ని నీకు కానుకగా ఇవ్వాలనుకుంటున్నాను. నువ్వూ జీవితంలో ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలని, మన స్నేహం కలకాలం కొనసాగాలని మనసారా కోరుకుంటున్నాను.

- క్రాంతి

టెక్‌టాక్

## వాట్సాప్‌లో కొత్తగా..



నిద్ర లేచింది మొదలు టీన్స్ ఊసులు, విషెస్, ఫొటోలు, వీడియోలు.. అన్నీ వాట్సాప్‌లోనే. అలాంటి వాట్సాప్‌లో కొత్తగా ఫీచర్లు రానున్నాయి. ఇతరులు యాక్సెస్ చేయకుండా వేలి ముద్రతో తాళం వేయొచ్చు. అంతేకాదు.. రానున్న రోజుల్లో కళ్లకు ఎక్కువ ఒత్తిడి కలగకుండా 'డార్క్‌మోడ్'లో పెట్టుకోవచ్చు. దీంతో బ్యాటరీ ఛార్జింగ్ ఆదా చేయొచ్చు. ఇంకా చెప్పాలంటే.. వాయిస్ మెసేజ్‌లను నోటిఫికేషన్ స్క్రీన్‌లోనే ప్లే చేసుకుని వినొచ్చు. ఐఫోన్‌ల్లో ఇప్పటికే ఈ ఆప్షన్‌ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. 'క్రాస్ ప్లాట్‌ఫామ్' సపోర్టుతో మీ వాట్సాప్ ఎకౌంట్‌ని ఒకేసారి రెండు డివైజ్‌లలో యాక్సెస్ చేయొచ్చు. ఆండ్రాయిడ్ ఫోన్‌లో వాడే వాట్సాప్ ఎకౌంట్‌ని ఐప్యాడ్‌లోనూ ఓపెన్ చేయొచ్చు.

## సమ్‌థింగ్.. సమ్‌థింగ్..




అంకురార్పణ

## ఒక్క క్లిక్‌తో సేంద్రియ కూరగాయలు

**ఆన్‌లైన్‌లో కూరగాయలు, పండ్లు ఆర్డర్ చేస్తున్నాం. గుమ్మం దగ్గరికి వచ్చేస్తున్నాయ్. కానీ, అవి సేంద్రియ సాగుతో పండించినవేనా? ఆలోచిస్తున్నారు కదూ! సరిగ్గా ఇక్కడే ఆగాడో మిలీనియల్.. పేరు రామరాజు. రైతే రాజని నమ్మే ఈ రాజు పండించేది పోషక రహితం కాకూడదనుకున్నాడు. వెంటనే సేంద్రియ సాగుకి దిగాడు.. అంతేనా? పండించిన వాటిని ఇంటి గడపకే చేరవేస్తున్నాడు. 'గో ఫార్మ్' అంకుర సంస్థతో.. తన స్టార్టప్ జర్నీని పంచుకున్నాడిలా..**



మాది నల్లగొండ జిల్లా మిర్యాలగూడ దగ్గర్లో ఉండే బాలెంపల్లి గ్రామం. యూకేలో ఎమ్.ఎస్ చదివా. హైదరాబాద్‌కొచ్చి వెబ్‌సైట్స్ రూపొందించే 'ఇన్నోసాఫ్ట్' సంస్థ నెలకొల్పా. కస్టమర్లు లేక కష్టాలు పడ్డా. ఆ తర్వాత 'వెబ్‌సైట్ చేశాక నచ్చితేనే డబ్బులు ఇవ్వండి.. లేకుంటే డబ్బు వాపసు ఇస్తాను'అని ప్రకటించా. ఛాలెంజింగ్‌గా ఓ ఐదు వెబ్‌సైట్స్ రూపొందించా (ఇప్పటివరకూ వంద వెబ్‌సైట్స్‌కి పైగా). ఇక ఫార్మింగ్‌లోకి రావడానికి నా మూలాలే కారణం. నేను రైతు బిడ్డని. నాన్నగారు రసాయన ఎరువులతోనే వ్యవసాయం చేసేవారు. మా ఊరిలోని రైతులూ అంతే. ఆ ఎరువులే ఎందుకు వాడుతున్నారని అడిగా. 'మేం సేంద్రియ వ్యవసాయం చేస్తే దిగుబడి తక్కువ. మార్కెట్లో పంటకి అదే విలువ'ంటూ బాధపడ్డారు. అది చూశాక సేంద్రియ వ్యవసాయంపై మనసు మళ్లింది. రిసెర్చ్ చేశా. బెంగళూరులో 400 ఆర్గానిక్ స్టోర్లుంటే హైదరాబాద్‌లో 40 కంటే ఎక్కువ లేవు. అందుకే డైరెక్ట్‌గా తోటనుంచి వినియోగదారులకి నేరుగా కూరగాయల్ని అందించాలనుకున్నా. హైదరాబాద్, కర్నూలు, కోస్తా.. ఇలా వివిధ ప్రాంతాల్లో ఆర్గానిక్‌ఫుడ్ పండించే రైతుల్ని కలిసి ఓ నిర్ణయానికొచ్చా. కష్టమైనా సరే.. సేంద్రియ కూరగాయల్ని హోమ్‌డెలివరీ చేయాలనుకున్నా. ఇంట్లోవాళ్లు ఇబ్బందులొస్తాయన్నా.. వెనకడుగు వేయలేదు.. ఎందుకంటే నాకు వ్యవసాయమంటే ఇష్టం. 2018 అక్టోబర్‌లో గోఫార్మ్ పేరుతో మార్కెట్లోకి వచ్చా.

### అదే నా కల..

హైదరాబాద్ శివారులో 25 ఎకరాలు కౌలుకు తీసుకున్న భూమిలో సేంద్రియ కూరగాయలు పండించా. యాప్‌తో పాటు బంధువుల ఇళ్ల దగ్గర ఆఫ్‌లైన్‌లోనూ అమ్మించా. మా వెబ్‌సైట్, యాప్స్‌లోకి వచ్చి కూరగాయలు కొంటున్నారు. వెబ్‌సైట్‌లో ఆప్షన్ చూసి వాళ్లకు తెలిసిన సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకూ వివరాలిచ్చారు. ప్రస్తుతం మాకు పన్నెండుమంది రైతులతో ఒప్పందముంది. హైదరాబాద్‌లో దాదాపు 3200 మంది యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సేంద్రియ కూరగాయల్ని ఇంటికి చేర్చే సంస్థలు హైదరాబాద్‌లో ఎన్ని వచ్చినా తక్కువే. అంత మార్కెట్ ఉంది. కొందరు సేంద్రియ కూరగాయలు, పండ్లను కొనేముందు చూడాలంటున్నారు. దీంతో హైదరాబాద్‌లోని ఆదిత్యనగర్‌లో ఓ మోడల్ ఆర్గానిక్ ఆఫ్‌లైన్ స్టోర్‌ను ఇటీవలే ప్రారంభించాం. నచ్చితే కొనవచ్చు లేదా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయొచ్చు. కూరగాయలు అర్ధరాత్రి కోశాక పాలప్యాకెట్ల మాదిరే ఆరులోపలే కస్టమరు ఇంటికి చేర్చాలనేదే మా కల. ఈ కామర్స్ వ్యాపారం కర్నూల్, వైజాగ్, బెంగళూరులకూ విస్తరిస్తాం. పండించేవాడికీ, తినేవాడికీ మధ్య దళారి ఉండకూడదనేది మా ఆలోచన. మీ ఊరిలో 'గోఫార్మ్' లాంటి యాప్‌ని మీరే తయారు చేసుకోవచ్చు. దీంతో డబ్బుతో పాటు సంతృప్తి కూడా పొందవచ్చు.